RNI.No. APTEL/2014/57702 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 10 || సంచిక : 182 || గుంటూరు || శనివారం, డిసెంబర్ 14, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12

## ఇది సంవిధాన్...సంఘ్ బుక్ కాదు

- గత పదేళ్లలో దేశ ప్రగతి కోసం ఏం చేశారో.. ఇప్పుడేం చేస్తున్నారో వాళ్లు మాట్లాడాలి
- అదానీ అంశంపై ప్రభుత్వం చర్చించేందుకు భయపడటం వల్లే వ్యూహాత్మకంగా లోక్‌సభను సజావుగా నడవనీయడం లేదు
- కులగణన ఇప్పటి అవసరమని, విధానాల రూపకల్పనకు ఎంతో దోహదపడుతుంది
- భారత రాజ్యాంగం మహిళలకు అధికారం ఇచ్చింది.. కానీ ఎలాంటి ప్రయోజనం లేదు : లోక్‌సభ తొలి ప్రసంగంలో ప్రియాంక



## అర్ధ సంవత్సర పాలన పూర్తిగా

# "అర్ధ రహితం'

- అప్పుడు అరచేతిలో వైకుంఠం చూపిస్తే..
- ఇప్పుడు కైలాసం చూపిస్తున్నారు..
- చంద్రబాబు పాలనపై వైఎస్ షర్మిల సెటైర్లు
- ఆరు నెలల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కులేదు
- మ్యానిఫెస్టోలో పెట్టిన 60 హామీలు పత్తాకు లేవు
- మూడు సిలిండర్లలో ఈ ఏడాది సింగిల్ సిలిండర్ తో మమ అనిపించారు



**అమరావతి**

కూటమి ప్రభుత్వ సారథ్యంలో చంద్రబాబు నాయుడు అర్ధ సంవత్సర పాలన పూర్తిగా "అర్ధ రహితం"గా ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఆరు నెలల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కులేదని.. మ్యానిఫెస్టోలో పెట్టిన 60 హామీలు పత్తాకు లేవని అన్నారు. మూడు సిలిండర్లలో ఈ ఏడాది సింగిల్ సిలిండర్ తో మమ అనిపించారని పేర్కొన్నారు. 3 వేల నిరుద్యోగ భృతి ఊసే లేకుండా చేశారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు అవిగో , ఇవిగో అంటున్నారు.. స్కూల్ కి వెళ్ళే ప్రతి బిడ్డకు 15 వేలు ఇస్తామని తల్లులకు పంగనామాలు పెట్టారని అన్నారు. రైతుకి 20 వేల సాయం చేసే పథకం అన్నదాత సుఖీభవను దుఃఖిభవ చేశారని విమర్శించారు. ప్రతి నెల 1500 రూపాయలు ప్రతి ఆడబిడ్డకు ఇస్తామన్నారని.. ఆడబిడ్డ నిధి ఎక్కడో అడ్రెస్ లేదని అన్నారు. ఆర్టీసీ .



## దేశ ఐక్యతకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్

- రాజ్యాంగం ఏక పార్టీ కృషి కాదు
- ఒక పార్టీ రాజ్యాంగాన్ని హైజాక్ చేసేందుకు ప్రత్నించింది
- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- భారతదేశ సమున్నత విలువలకు అనుగుణంగా దేశ ప్రజలు రాజ్యాంగ నిర్మాణం చేశారు
- ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయి
- బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాల అభివృద్ధి

# సరికొత్త చరిత్రకు నాంది

- అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం ఇవ్వటే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యం
- ప్రజల తలరాతలను, భావితరాల భవిష్యత్తును మార్చే డాక్యుమెంట్
- విజన్ డాక్యుమెంట్‌తో పాటు 20 కొత్త పాలసీలు
- రాష్ట్రం దిశ దశ మార్చేందుకే.. 'స్వర్ణాంధ్ర-2047'
- ముందుచూపు వల్లే హైదరాబాద్ ముందుంది
- విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణలో సీఎం చంద్రాబాబు



**అమరావతి**

స్వర్ణాంధ్ర విజన్ 2047 రాష్ట్ర దశ దిశను మారుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం నాడు విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్ - 2047ను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజల తలరాతలను, భావితరాల భవిష్యత్తును మార్చే డాక్యుమెంట్ ఆవిష్కరణ సరికొత్త చరిత్రకు నాంది అని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసం నాడు ఊహించిన దానికంటే ఎక్కువ జరిగిందని.. నేడు పనిచేస్తుంటే తెలుస్తోందన్నారు. పరిపాలన ప్రారంభించిన 6 నెలల్లోనే విజన్ డాక్యుమెంట్ రూపొందించి దేశానికి అంకితం చేశామంటే.. అది ప్రజల పట్ల తమకున్న బాధ్యతకు నిదర్శనమన్నారు. తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ 1గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. నేడు 3 వేల డాలర్లకంటే తక్కువగా ఉన్న తలసరి ఆదాయం



## చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు

# నేటి కార్యక్రమం అద్దంపట్టింది

రైతన్నల తొలి పోరాటం విజయవంతమైందన్న జగన్

చంద్రబాబు మోసాలను నిలదీస్తూ రైతులు రోడ్డెక్కారని వెల్లడి

రైతులకు తోడుగా నిలిచిన వైసీపీ శ్రేణులను అభినందిస్తున్నానంటూ ట్వీట్

**అమరావతి**

కూటమి ప్రభుత్వ దగా పాలనపై రైతన్నల తొలి పోరాటం విజయవంతమైంది అంటూ వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియాలో స్పందించారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను నిలదీస్తూ, అన్యాయాలను ప్రశ్నిస్తూ రైతులు ఇవాళ రోడ్డెక్కారని వెల్లడించారు. రైతులకు తోడుగా నిలిచిన వైసీపీ కార్యకర్తలు, నేతలకు అభినందనలు తెలుపుతున్నానని జగన్ ట్వీట్ చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో పార్టీ నేతల అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. కేవలం ఆరు నెలల పాలనకే చంద్రబాబుపై



## 'ఒకే భారతదేశం, సమున్నత భారతదేశం' స్ఫూర్తితో మహా కుంభమేళా

- ప్రజలందర్నీ ఏకం చేసే మహా యజ్ఞమే కుంభమేళా
- ఎంతరెందరో సాధువులు, సన్యాసులు, రుషులు, పండితులు, సాధారణ ప్రజానీకం కలిసికట్టుగా మూడు నదుల సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరిస్తారు
- కులాల మధ్య అంతరాయాలు, మత ఘర్షణలు ఇక్కడ మటుమాయమవుతాయి
- వచ్చే ఏడాది జరిగే మహాకుంభ మేళా దేశ సంస్కృతి, ఆధ్యాత్మికతను సమున్నత శిఖరాలకు చేరుస్తుంది

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్



- ఇద్దరు మావోయిస్టులు మృతి
- బాసగూడ పరిధి నేంద్ర, పన్నూరు అడవుల్లో పోలీసుల కూంబింగ్
- ఘటనా స్థలంలో రెండు బోర్ గన్లు, నక్సల్ యూనిఫామ్, ఆయుధాలు, ఇతర సామాగ్రి స్వాధీనం
- దండకారణ్యంలో మావోయిస్టులు సమావేశమవుతున్నట్లు పోలీస్ ఉన్నతాధికారులకు విశ్వసనీయ సమాచారం

# చంద్రబాబు వెన్నంటే ఉంటా

- కుల, మత, ప్రాంతాల పరంగా కొట్టుకునే రోజులు ఇక పోయాయి
- రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసే పరిస్థితులు ఇక ఉండవన్నారు
- చంద్రబాబుకు భగవంతుడు నిండు నూరేళ్లు ఆయుషుతో పాటు మంచి ఆరోగ్యం ఇవ్వాలని
- "చంద్రబాబు నా గౌరవ మర్యాదలు ఎక్కడా తగ్గకుండా చూస్తూ నన్ను నమ్మిన ప్రజలకూ గౌరవం ఇస్తున్నారు
- అలాంటి చంద్రబాబు గౌరవం నేను ఏ రోజూ తగ్గించను"



**అమరావతి**

రాష్ట్రానికి తక్కువలో తక్కువగా దాదాపు రెండున్నర దశాబ్దాల పాటు రాజకీయ సుస్థిరత ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుల, మత, ప్రాంతాల పరంగా కొట్టుకునే రోజులు ఇక పోయాయన్నారు. రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసే పరిస్థితులు ఇక ఉండవన్నారు. చంద్రబాబుకు భగవంతుడు నిండు నూరేళ్లు ఆయుషుతో పాటు మంచి ఆరోగ్యం ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. "చంద్రబాబు నా గౌరవ మర్యాదలు ఎక్కడా తగ్గకుండా చూస్తూ నన్ను నమ్మిన ప్రజలకూ గౌరవం ఇస్తున్నారు. అలాంటి చంద్రబాబు గౌరవం నేను ఏ రోజూ తగ్గించను"

# సంపాదకీయం

## సంస్కరణలు చేయూత ఎవరికి?

తమ 80వ వార్షికోత్సవం సందర్భంగా ప్రపంచ బ్యాంకు, ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) వలస వారసత్వాలు సంస్కరణలు, రాడికల్ పునర్నిర్మాణం కోసం మరోసారి ఇటీవల పిలుపునిచ్చాయి. గ్లోబల్ సౌత్ / ప్రపంచంలోని అత్యధిక దేశాలలోని పౌరసమాజ సంస్థల నుండి వాటికి వ్యతిరేకంగా నిరసనల నేపథ్యంలో ఈ పిలుపునిచ్చాయి. వీటి కారణంగానే గ్లోబల్ సౌత్‌లో ఎక్కువ భాగం నేడు అప్పులలో కూరుకుపోయామనే భావన బలపడుతుంది. ఈ సంస్థలలో 'స్పష్టంగా' సమస్యాత్మక నాయకత్వం ఉంది. అవి ఎల్లప్పుడూ అమెరికా, ఐరోపా దేశాల ప్రయోజనాల పట్లనే దృష్టి సారిస్తున్నాయి. 1949లో, అమెరికా అధ్యక్షుడు హ్యారీ ట్రూమాన్ తన 'పాయింట్ ఫోర్' ప్రసంగంలో, అమెరికా కేంద్రీకృత ప్రపంచం వైపు చరిత్ర గమనాన్ని రూపొందించిన 'అభివృద్ధి' గురించిన ప్రభావవంతమైన దృష్టిని ప్రవేశపెట్టారు. ట్రూమాన్ ప్రసంగం గ్లోబల్ సౌత్‌ను 'అభివృద్ధి చెందని'దిగా రూపొందించింది. ఈ దేశాలకు పారిశ్రామికీకరణ, ఆర్థిక విస్తరణ ద్వారా పాశ్చాత్య శైలి ఆధునికీకరణ అవసరమని సూచిస్తుంది. పెట్టుబడులు, సాంకేతిక మద్దతు ద్వారా ఈ దేశాలకు 'అభివృద్ధి చెందడానికి' అమెరికా సహాయం చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. ఈ వాక్చాతుర్యం అభివృద్ధి నమూనా కోసం సైద్ధాంతిక పునాదిని స్థాపించింది. ఇది పారిశ్రామికంగా లేని, వనరులు సమృద్ధిగా ఉన్న, చారిత్రాత్మకంగా వలస రాజ్యాల దేశాలను 'వెనుకబడినవి'గా పరిగణించింది. పాశ్చాత్య జోక్యం వారి పురోగతికి అవసరమైనదిగా చిత్రీకరించింది. 2020 లో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్అండ్ టెక్నాలజీకి చెందిన ప్రొఫెసర్ జాసన్ హికెల్ ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ గ్లోబల్ గవర్నెన్స్‌లో 'ఆర్థిక వర్ణవివక్ష' ని కొనసాగించే వలసవాద శకం సూత్రాలలో పాతుకుపోయిన సంస్థలుగా అభివర్ణించారు. ఈ రెండు సంస్థలు అసమానత, పేదరికం, ఆర్థికంగా ఆధారపడటానికి ఆజ్యంపోసే నయా –ఉదారవాద నిర్మాణ సర్దుబాటు కార్యక్రమాలతో బాధపడుతున్న గ్లోబల్ సౌత్‌ను అట్టడుగుకు నెట్టివేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రధానంగా అమెరికా, ఐరోపా దేశాలను అసమానంగా బలపరుస్తాయని ఆయన వాదించారు. ప్రొఫెసర్ హికెల్ ఈ సంస్థలలో ఓటింగ్ శక్తిలో అసమతుల్యత గురించి అంతర్ దృష్టిని ఇచ్చారు (ఉదా. బంగ్లాదేశ్ ఓటు కంటే 41 రెట్లు అధికంగా ఉన్న బ్రిటిష్ ఓటు). బ్రెట్టన్ వుడ్ కాన్ఫరెన్స్‌లో 1944లో జన్మించిన ఈ సంస్థలను ప్రధానంగా రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో పునర్నిర్మాణానికి సహాయం చేయడానికి రూపొందించారు. ఆర్థిక వ్యవస్థలను స్థిరీకరించేందుకు, అభివృద్ధిని వేగవంతం చేస్తామని సంస్థలు ప్రతిజ్ఞ చేశాయి. పశ్చిమ ఐరోపాకు విదేశీ నిధులను అందించడానికి అమెరికా స్థాపించిన మార్షల్ ప్లాన్ నుండి పోటీ కారణంగా నెమ్మదిగా అభివృద్ధి చెందుతున్న దేశాల వైపు దృష్టి మళ్ళింది. ఆ తర్వాత భారత దేశం, గ్లోబల్ సౌత్‌లో చాలా వరకు, ఈ ఆర్థిక సంస్థలు నయా ఉదారవాద విధానాలను అమలు చేసే సాధనాలుగా పరిగణనపొందాయి. అయితే ఈ రెండు ప్రపంచ ఆర్థిక సంస్థల నుండి మద్దతు పొందిన దేశాలు, సమాజాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడం, ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించలేకపోవడం సర్వత్రా కనిపిస్తున్నది. భారతదేశ గ్రామీణ ప్రాంతాల నుండి ఆఫ్రికాలోని సంఘర్షణ ప్రాంతాల వరకు ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ ప్రభావం గల ఖండాలు, ఆర్థిక వ్యవస్థలు, సిద్ధాంతాలు విస్తరించి ఉన్నాయి. 1990వ దశకం ప్రారంభంలో భారత ప్రభుత్వం ఐఎంఎఫ్ రుణ పరిస్థితుల ద్వారా ఒత్తిడికి గురైంది. నిర్మాణాత్మక సర్దుబాటు కార్యక్రమాలను స్వీకరించింది. మనం నేడు ఉదార ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన ఘనులుగా భావిస్తున్న పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ వంటి వారు స్వతహాగా ఉదారవాద విధానాలపట్ల నమ్మకం, అవగాహన ఉన్నవారు కాదని, ఈ రెండు సంస్థల షరతులకు తలవంచి, తమ ద్రవ్య సర్దుబాటుకోసం విచ్చలవిడిగా రుణాలు తీసుకోవడం ప్రారంభించిన వారేనని ఈ సందర్భంగా గమనించాలి. సబ్సిడీలను తగ్గించడం, మార్కెట్లను నియంత్రించడం, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరించడంలను ఆధునీకరణకు మార్గాలుగా వీరు చిత్రీకరించారు. కానీ మహారాష్ట్రలోని రైతులకు, 'ఆధునీకరణ' అంటే వారు అకస్మాత్తుగా కార్పొరేట్ అగ్రి బిజినెస్‌లతో పోటీపడవలసి వచ్చింది. తరచుగా అదానీ, అంబానీ వంటి శక్తివంతమైన భారతీయ కార్పొరేట్‌ల ముందు తలవంచాల్సి వచ్చింది. భారతదేశంలో, అనేక ప్రపంచ బ్యాంకు ఆర్థిక ప్రాజెక్టులు నీరు, ఇంధనం కార్యక్రమాలను సులభతరం చేయడానికి ప్రజలను స్థానభ్రంశం చేశాయి. తరచుగా ప్రభావిత జనాభా జీవనోపాధిని విస్మరిస్తారు. పర్యావరణ సమస్యలపట్ల ప్రపంచ బ్యాంకు విధానంలో కూడా ఈ వలస వారసత్వం కనిపిస్తుంది. అటవీ నిర్మూలన, భూమి క్షీణత, జీవవైవిధ్య నష్టానికి దోహదపడే శిలాజ ఇంధన ప్రాజెక్టులు, అగ్రిబిజినెస్ వెంచర్‌లకు నిధులు సమకూర్చినందుకు విమర్శలను ఎదుర్కొంది. కొన్ని ఒత్తిడుల కారణంగా ఇటీవల కాలంలో క్లైమేట్ ఫైనాన్సింగ్ పునరుత్పాదక ఇంధనం, విపత్తు తట్టుకునే ఇంధనంపై దృష్టి కేంద్రీకరించినప్పటికీ, అంతర్లీన ఆర్థిక నమూనా కార్బన్ వాణిజ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి మార్కెట్ ఆధారిత పరిష్కారాలకు ప్రాధాన్యతనిస్తూనే ఉంది. ప్రపంచ బ్యాంకు షరతులపై రుణాలు ఇవ్వడం ద్వారా ప్రపంచ పర్యావరణ సంక్షోభాలను పరిష్కరిస్తున్నట్లు పేర్కొంది. ఇది తరచుగా మార్కెట్‌కు ప్రయోజనం చేకూర్చే నమూనాలను విధించడం ద్వారా పర్యావరణ హానిని పునరావృతం చేయడం, సామాజిక అసమానతలను తీవ్రతరం చేయడం ద్వారా కూడా దోహదపడుతుంది. నేడు సంపన్న దేశాలైన అమెరికా, ఐరోపా ఆర్థికంగా అనేక సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. వారు అనుసరిస్తున్న ఆర్థిక, అభివృద్ధి నమూనాలు ప్రశ్నార్థకం అవుతున్నాయి. కానీ, అటువంటి నమూనాలను రుణాలకు షరతుల పేరుతో తమ ప్రయోజనాలకు అనువుగా ఉండే విధంగా గ్లోబల్ సౌత్ దేశాలపై రుద్దే ప్రయత్నం ఈరెండు సంస్థలు చేస్తున్నాయి. ఈ రెండు సంస్థల నుండి రుణాలు తీసుకోవడం ప్రారంభమైన తర్వాతనే భారత దేశంలో ఆర్థిక అసమానతలు గణనీయంగా పెరుగుతూ ఉండటం, ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం, గ్రామీణ– పట్టణ అంతరాలు పెరగడం, వ్యవసాయ– గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు సంక్షోభాలలో చిక్కుకోవడాన్ని మనం చూస్తున్నాము. 80వ వార్షికోత్సవంలో ప్రవేశిస్తున్న ఈ రెండు సంస్థలు ప్రతిపాదించే నమూనాలు పర్యావరణానికి హానికరమైనవి. పైగా, దోపిడీ, హింసాత్మక ప్రవృత్తికి దోహదకారి అయినవని గమనించాలి. ఈ సంస్థలు స్థానికంగా కలిగించే వృద్ధి కంటే పాశ్చాత్య ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తాయి. గ్లోబల్ నార్త్‌కు ప్రత్యేక హక్కులు కల్పించే ప్రపంచ సోపానక్రమాన్ని బలోపేతం చేస్తాయి. బహుళజాతి సంస్థలకు, సంపన్న దేశాలకు సేవలందించే ఒక ఎజెండాను ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ బ్యాంకు అనేక దేశాలను శాశ్వతమైన పరాధీనత, రుణ ఉచ్చులలో ఉంచే ఆర్థిక వ్యవస్థను శాశ్వతం చేసింది. ప్రజలు, సమాజాలు, ఆర్థిక వ్యవస్థలు, ప్రకృతిపై వారు విధ్వంసం చేసినప్పటికీ, ప్రపంచ బ్యాంక్, ఐఎఫ్ఎఫ్ ఎటువంటి జవాబుదారీతనం వహించడం లేదు. వారి సంబంధిత వ్యవస్థాపక చార్టర్‌లు వారికి చట్టపరమైన, వస్తుపరమైన జవాబుదారీతనం నుండి పూర్తి నిరోధక శక్తిని అందిస్తాయి. ఆచరణలో అవి అక్షరాలా చట్టానికి అతీతమైనవి. సామాజిక రక్షణ విధానాలు వాటి విధానాలు, కార్యకలాపాలను ఏ అర్థవంతమైన పద్ధతిలో మార్చలేవు. ప్రజాస్వామిక, వికేంద్రీకృత ఆర్థిక పాలన సూత్రాలపై స్థాపించిన కొత్త సంస్థల ద్వారా, సమానత్వం, సుస్థిరత, అన్ని దేశాల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, ఎంపిక చేసిన కొన్నింటికి మాత్రమే కాకుండా, మనకు ప్రాథమిక నమూనా మార్పు అవసరం.

ఈ కొత్త సంస్థలు నిజంగా సమ్మిళిత అభివృద్ధికి కట్టుబడి ఉండాలి. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక అభద్రత భారాన్ని భరించే వారి అన్ని స్వరాలు వినిపించేలా ఉండాలి. ప్రపంచంలోని అత్యంత పేద, అత్యంత బలహీనమైన జనాభా అవసరాలను తీర్చడానికి విధానాలు రూపొందించాలి. వారు మానవ హక్కులలో పొందుపరిచిన అభివృద్ధి విధానాలను ప్రోత్సహించాలి, పర్యావరణాన్ని పరిరక్షించాలి. భవిష్యత్ తరాలవారు గౌరవంగా, సామరస్యంగా, శాంతితో జీవించే సామర్థ్యాలను నిర్ధారించాలి. కొత్త సంస్థలు నిజమైన రుణ ఉపశమన కార్యక్రమాలకు అత్యవసరంగా మద్దతు ఇవ్వాలి. రుణాలపై ఆధారపడే విషచక్రాల నుండి దేశాలు విడిపోవడానికి సహాయపడే అనుకూలమైన ఫైనాన్సింగ్‌ను అందించాలి.

# ఇంధన పొదుపుపై అవగాహన అవసరం




మండించినపుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగ పడుతున్నది. ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ప్రతి సంవత్సరం డిసెంబరు 14న జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం జరుపు కుంటారు. 1991లో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం ప్రారంభించ బడింది. 2001వ సంవత్సరంలో భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంధన పొదుపు చట్టాన్ని తీసుకు రావడమే కాకుండా, ప్రతి సంవత్సరం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం నిర్వహిస్తున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. అను నిత్యం గృహోపకరణాలు అయిన లైటు, ఫ్యాను, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ, గ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, విమానం, రాకెట్ ఇలా ప్రతీది ఇంధనంపై ఆధారపడే నడుస్తోంది. ఇంధనం లేకుండా ఒక్క క్షణం కూడా జీవన యానం సాగదంటే అతిశయోక్తి కాదు. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయి. నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగ పడుతున్నాయి. సాంప్రదాయ ఇంధన వృథాను అరికట్టడంపై అవగాహన పెంపొందించడం ప్రపంచ ఇంధన రక్షణ దినోత్సవం లక్ష్యం. ఇష్టారాజ్యంగా, ఇబ్బడి ముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. అవసరాలకు మించి వినియోగం చేస్తూ, పొదుపుపై అదుపు లేకుంటే భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్న మైంది. శక్తి రహితంగా ఏ పనీ సాధ్యం కాదు. అందుకు తగిన సాధనం ఇంధనమే. మనకు తెలియ కుండానే మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. మనం ఇంట్లో వాడుకునే లైటు, ఫ్యాను, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ, గ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, బైక్, విమానం, రాకెట్ ఇలా ప్రతీది ఇంధనంపై ఆధారపడే నడుస్తుంది. ఇంధనం లేకుండా ఒక్క క్షణం కూడా గడవదంటే అతిశయోక్తి కాదు. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు మనకు నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగ పడుతున్నాయి. అలాంటి ఇంధనాలే లేకపోతే ముందు ముందు ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటాయి. ఇబ్బడి ముబ్బడి ఇంధన వనరుల వినియోగం భవిష్య అవసరాలను ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. జనాభా రోజురోజుకూ భారీగా అడ్డూ అదుపూ లేకుండా పెరు గుతున్నది. జనాభా పెరుగుదలతో పాటే పెట్రోలు, డీజిల్, గ్యాసు, విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. రానురాను ఇంధనాలు సరిపోని క్లిష్టతర పరిస్థితులు రాబోతున్నాయి. ఒక రకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించేదేవే ఇంధన వనరులు. అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మన దేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది. ఫలితంగా సంప్రదాయ ఇంధన వనరులు హరించుకు పోతున్నాయి. ఇలాంటి ఇంధన వనరులను రక్షించడమే నేడు ప్రధాన కర్తవ్యంగా మారింది. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. ప్రస్తుతం మనం చేస్తున్న వృథా, భవిష్యత్తు తరాలకు అంధకారాన్ని మిగులుస్తుంది. దీనికి మనమే బాధ్యత వహించాలి. అందుకోసం సాంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర, పవన, టైడల్ (సముద్ర కెరటాలు) విద్యుత్ వనరులపై ఆధార పడాలి. పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయో గ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారం అవుతామని ఇకనైనా గ్రహించాలి. పునరుత్పాదక ఇంధన పథకాలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విశేష కృషి చేస్తున్నది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందుబాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇస్తున్నది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వ శాఖల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతం చేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గ నిర్దేశం చేస్తున్నది. స్వచ్ఛందంగా శిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం, తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతమై ఉంది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# మహా మహోపాధ్యాయ వెంకటరత్నం పంతులు

కొక్కొండ వెంకటరత్నం పంతులు (మార్చి 14, 1842 – డిసెంబరు 14, 1915) కవి, నాటక రచయిత, పత్రికా సంపాదకులు, ఉపాధ్యాయులు, సంగీతజ్ఞులు. గ్రాంధికమే మాట్లాడేవారు. "మహా మహోపాధ్యాయ" బిరుదు పొందిన ఆధునికాంధ్రులలో రెండవ వ్యక్తిగా ఘనత వహించారు. "ఆంధ్రభాషా జాన్‌సన్" అనే గౌరవం కూడా పొందారు. ఆంధ్ర వాఙ్మయంలో నవ యుగ ప్రవర్తక త్రయం (చిన్నయ సూరి, వెంకట రత్నము, వీరేశ లింగము) లో కొక్కొండ మధ్యమ స్థానాన్ని ఆక్రమించారు. ఇరవై రెండు సంవత్సరాలు మద్రా సు రాజధాని కళాశాలలో, ఎనిమిది సంవత్సరాలు రాజమండ్రి కళా శాలలో తెలుగు పండితులుగా పనిచేసారు. అయన 1871 లో 'ఆంధ్రభాషా సంజీవిని'అనే పత్రికను స్థాపించి 20 సంవత్సరాలు నడి పారు. చెన్నైలో ఆంధ్రులచే నడుప బడిన పత్రికలో అదే మొదటిది పత్రిక. ఆ తర్వాత 'హాస్యవర్ధని' అనే పత్రికను నడిపారు. హిందూ శ్రేయోభివర్ధనీ సభను స్థాపించి, ఆంధ్ర భాషలో వక్తృత్వం, ఉప న్యాస పద్ధతి నెలకొల్పి వాటిద్వారా ఆర్యమత ప్రచారం చేశారు. శ్రవ్యకావ్యాలను, 5 రూపకాలను, అజామీళోపాఖ్యానం అనే యక్ష గానమును రచించారు. ఆయన అనువదించిన ఐదు రూపకాలలో నరకాసుర విజయ వ్యాయోగం (1872), ధనుంజయ విజయ వ్యాయోగం (1894), ఆంధ్ర పసన్న రాఘవం (1897) కేవలం మూడు మాత్రమే ముద్రించ బడ్డాయి. 'పౌండరీకం' అనే భాణము, శ్రీమతి బాధవం అనే నాటకం ముద్రితం కాలేదు. సంస్కృత నాటకాలను అనువదించడంలో పద్యానికి పద్యం, గద్యానికి గద్యం వరుసగా వ్రాసే పద్ధతిని ఆయనే ఏర్పరచారు. ఈ పద్ధతి నేటికీ అవలంభించ బడుతోంది. నరకాసుర విజయ వ్యాయోగం రెండవ సంస్కృతాం ధ్రనువాదమైనా, లభ్యమైన వాటిలో నరకాసుర విజయ వ్యాయోగమే మొదటి సంస్కృతాంధ్రానువాదంగా పేర్కొన బడుతుంది. ఆయన 1843 మార్చి 24న నర సింగరావు పంతులు, రామాంబ దంపతులకు వినుకొండలో జన్మిం చారు. తండ్రి 1845లో మరణిం చగా, వెంకటరత్నం సంస్కృతాంధ్ర గ్రంథములు ఇంటి వద్దనే చదువుతూ ఇంగ్లీషు పాఠశాలలో చదివారు. 1855లో మేనరిక వివాహం జరిగింది. 15వ ఏటనే గుంటూరు కలెక్టరు కచ్చేరీలో గుమాస్తాగా ఉద్యోగంలో చేరారు. 1856లో మొదటిసారి చెన్న పట్టణం వెళ్ళారు. 1856 కంపెనీ సర్కారు సర్వే పార్టీలో ఉద్యోగానికి దరఖాస్తు చేయగా సేలంలోని సర్వే పార్టీలో ఉద్యోగం వచ్చింది. తరువాత కోయం బత్తూరు దగ్గరలోని పాల్ఘాట్ వెళ్లి అక్కడ తెలుగు పాఠశాల పెట్టారు. అందులో కన్నడం, తమిళం కూడా బోధించేవారు. కోయంబత్తూరులో నారాయణ అయ్యర్ వారి వద్ద సంగీతం నేర్చుకున్నారు. 1864లో ఉడుపి యాత్రలో తల్లి మరణిం చింది. 1863లో సర్వే పార్టీ మూసి వేసిన తరువాత 1866లో చెన్న పట్టణం రెవెన్యూ బోర్డులో ఉద్యోగం చేశారు. 1870లో చెన్న పట్టణంలో హిందూ ప్రొప్రయటరీ స్కూలులో తెలుగు పండితులుగా చేరారు. 1870 సంవత్సరములో "హిందూ శ్రేయోభి వర్ధనీ సమాజం"ను స్థాపించి దానిలో విద్యార్థులను, ఉపాధ్యాయులను, ఉద్యోగస్తులను సమావేశ పరచి ఒకొక్కసారి ఒకొక్క విషయంపై ఉపన్యాసం చేసేవారు. 1871లో "ఆంధ్ర భాషాసంజీవని" పత్రిక స్థాపించారు. అందులో పత్రికా లక్షణాల గురించి, పత్రికా సంపాదకుల లక్షణాల గురించి పద్యాలు వ్రాసేవారు. ఆ పత్రికలో ఇంగ్లీషు పత్రికల లాగా సంపాద కీయాలు ప్రారంభించారు. 1871 నుండి 1883 వరకూ, తరువాత మళ్ళీ 1892 నుడీ 1900 వరకూ ఆ పత్రిక నడిచింది. బందరు నుండి ప్రచురించ బడే "పురుషార్ధ ప్రదా యిని" పత్రిక 1872 జూలై సంకలనంలో కొక్కొండ స్థాపించిన ఆంధ్ర భాషా సంజీవని గూర్చి ప్రశంసిస్తూ ఇంగ్లీషులోను తెలుగు లోనూ సమీక్షలు రాశారు. పత్రికలో ప్రచురించ బడిన ముఖ్య విషయాలను ఇంగ్లీషు ప్రభుత్వ ట్రాన్సలేటర్ లెఫ్టనెన్టు కర్నల్ లేన్ దొర ఇంగ్లీషులోకి తర్జుమా చేసి ప్రతినెలా మద్రాసు ప్రభుత్వానికి నివేదికలు పంపించే వారు. 1874 నవంబరులో ఆంధ్రభాషా సంజీవని పత్రికలో "సంజీవిని సమా చారమ"నే పేరుతో దేశ పరిపాలన వ్యవహారాల గురించి 16 ప్రశ్నలు రాశారు. ఈ ప్రశ్నలు తమ పాఠకులు చదివి తమ అభిప్రా యాలను కారణాలు ఉదాహరణలు వ్రాసి పంపమని పత్రికాధిపతి కోరారు. ఆ 16 ప్రశ్నలనూ గూడా ప్రభుత్వ ట్రాన్సలేటర్ కర్నల్ లేన్ దొర ఇంగ్లీషులోకి తర్జుమా చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ 16 ప్రశ్నలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య చరిత్ర 1874 నవంబర్ మొదటి సంకలనములో 58వ చారిత్రక పతముగా ఉంది. ఆంధ్రభాషా సంజీవిని గూర్చి తిరుమల రామచంద్ర వ్యాసం 1986లో వ్యాసం రాశారు. 1874 అక్టోబరులో స్థాపించిన కందుకూరి వీరేశలింగం వివేకవర్ధని పత్రిక ఆంధ్ర భాషా సంజీవనికి పోటీ పత్రికగా ఉండేది. 1871లో కందుకూరి వీరేశలింగం,



కొక్కొండ వెంకటరత్నంను ప్రశంసిస్తూ వ్రాసిన లేఖ 1951, జూలై నెల భారతి ప్రచురణలో నిడదవోలు వెంకటరావు ప్రచురించారు. కానీ 1874 నుంచీ వివేక వర్ధనిలో కందుకూరి వీరేశలింగం కొక్కొండ సంజీవని పత్రికపై విమర్శలు ప్రచురించటం ప్రారంభించారు. 1875లో వెంకటరత్నం "హాస్య వర్ధని" స్థాపించారు. 1876లో కందుకూరి వీరేశలింగం "హాస్య సంజీవని" ప్రచురణ ప్రారంభిం చారు. ఆవిధంగా కొక్కొండ, కందు కూరిల మధ్య వ్యంగ్య వాదోప వాదాలు కొనసాగుతూ వుండేవి. 1877లో కొక్కొటండ వెంకటరత్నం మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో తెలుగు పండితుడిగా నియమింప బడ్డారు. 1890లో ప్రెసిడెన్సీ కాలేజీలో కొక్కొండ ఆంధ్రభాషా వర్ధని స్థాపించారు. బ్రిటిష్ ప్రభుత్వం కేవలం సంస్కృత పండితులకే ఇచ్చే "మహా మహోపాధ్యాయ" బిరుదును 1907లో కొక్కొండ వెంకటరత్నం అందుకున్నారు.

ఆ బిరుదు అందుకున్న "ప్రప్రథమ ఆంధ్ర పండితుడు" ఆయనే. రాజ మండ్రిలో జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సమావేశాలలో 1912 ఏప్రిల్ 23వ తేదీన, 1913 ఏప్రిల్ 22 తేదీన జరిగిన సమావేశాలకు కొక్కొండ వెంకట రత్నం అధ్యక్షత వహించారు. ఆయన రచించిన మహాశ్వేత (1867) తెలుగులో తొలి నవలగా కొంతమంది భావి స్తున్నారు. కొక్కొండ 1915, డిసెంబర్ 14వ తేదీన మరణించారు.

# జమిలీ ఎన్నికలు సాధ్యాసాధ్యాలు



భారతదేశంలో "ఒకే దేశం, ఒకే ఎన్నిక" అనే నినాదంతో జమిలీ ఎన్నికల చర్చ మళ్లీ ఉత్కంఠ భరితంగా సాగుతోంది. కేంద్రంలో లోక్‌సభకు, రాష్ట్రాల్లో అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఎన్నో విధాలా ప్రయోజనాలు ఉంటాయని పేర్కొంటున్నారు. అయితే, ఈ ఆలోచన అమలులోకి రావడం సాధ్యమా? దీని వల్ల కలిగే ప్రయోజనాలు, ఎదురయ్యే సవాళ్లు ఏమిటి? ఈ అంశాలను లోతుగా అధ్యయనం చేయడం అవసరం. జమిలీ ఎన్నికలు అంటే ఏమిటి? జమిలీ ఎన్నికలు అంటే లోక్‌సభ (పార్లమెంట్) మరియు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహించడం. ప్రస్తుత వ్యవస్థలో, లోక్‌సభ మరియు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరు సమయాల్లో జరుగుతాయి. దీంతో తరచూ ఎన్నికల చక్రం ప్రభుత్వ పనులను, దేశవ్యాప్తంగా అభివృద్ధి పనులను ప్రభావితం చేస్తుంది. జమిలీ ఎన్నికల ప్రయోజనాలు ఎన్నికల ఖర్చు తగ్గింపు: ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల కేంద్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు చేపట్టే వ్యయం భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. పరిపాలనలో నిరంతరత: తరచూ ఎన్నికల విధుల్లో పాలనా యంత్రాంగం పాల్గొనడం వల్ల ప్రభుత్వ పనులు కుంటు పడతాయి. జమిలీ ఎన్నికల ద్వారా పరిపాలనలో నిరంతరత కలిగించడం సాధ్యమవుతుంది. వికాసపర ప్రాధాన్యత: ఇప్పటి విధానంలో ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజాకర్షణకు అధిక ప్రాముఖ్యత ఇస్తాయి. జమిలీ ఎన్నికల ద్వారా పొలిటికల్ బడ్జెట్ మరియు అభివృద్ధి ప్రాధాన్యతకు సమతుల్యత అందించవచ్చు. రాజకీయ స్థిత్వం: తరచూ జరిగే ఎన్నికల వల్ల ప్రజల్లో అస్థిరత ఏర్పడుతుంది. ఒకే సమయంలో ఎన్నికల ద్వారా దేశవ్యాప్తంగా రాజకీయ స్థిరత్వం సాధ్యమవుతుంది. ప్రజా ఆసక్తి పెంపు: ఒకే సారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఓటర్లలో ఉత్సాహం, అవగాహన పెరుగుతుందని భావిస్తున్నారు. జమిలీ ఎన్నికల సాధ్యాసాధ్యాలు సాధ్యాలు: రాజ్యాంగ సవరణలు: జమిలీ ఎన్నికలు నిర్వహించడానికి భారత రాజ్యాంగంలోని కొన్ని ఆర్టికల్స్‌ను సవరించాల్సి ఉంటుంది. ప్రధానంగా ఆర్టికల్స్ 83, 85, 172, 174, 356 మార్పు అవసరం. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల పదవీ కాలంలో మార్పులు తీసుకు రావడం అనివార్యం. రాజ్యాంగ సవరణలకు పార్లమెంటు ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజార్టీతో ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే.. 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉన్నది. పౌర సంఘీభావం: ప్రజలు, రాజకీయ పార్టీల నుండి అనుకూలత రావడం అత్యంత కీలకం. నూతన యంత్ర జ్ఞాన అభివృద్ధి: ఓటింగ్ యంత్రాల సామర్థ్యం పెంచడం, డిజిటల్ మౌలిక వసతులను మెరుగు పరచడం ద్వారా ఈ విధానం సాధ్యం కావచ్చు

సవాళ్లు:

విధానపర మార్పులు:

ఒకే ఎన్నికలకు మారేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కాల పరిమితులను సమన్వయ పరచడం తక్షణం సాధ్యం కాదు.

రాజకీయ ఒప్పందాలు:

అన్ని రాజకీయ పార్టీలు ఈ ప్రతిపాదనను అంగీకరించడం కష్టసాధ్యమైన అంశం. ప్రస్తుత రాజకీయ దృక్పథాలు, స్థానిక పార్టీలు తమ ప్రాధాన్యత కోల్పోయే ప్రమాదం ఉందని భావించవచ్చు.

అనుకోని పరిస్థితులు:

రాష్ట్రాల్లో రాజకీయ సంక్షోభాలు లేదా అసమర్థత వంటి సమస్యలు ఉంటే, కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీలను రద్దు చేసి కొత్తగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇది జమిలీ ఎన్నికల సమీకరణాన్ని కుదిపేస్తుంది.

ప్రజల్లో అవగాహన లోపం:

జాతీయ, ప్రాంతీయ సమస్యలను వేరు చేయకుండా ఓటర్లు ఓటింగ్ చేయడం వల్ల స్థానిక సమస్యలు దృష్టిలో పడక పోవచ్చు.

పాలనా యంత్రాంగంపై ఒత్తిడి:

ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి భారీ మానవ వనరులు, భద్రతా ఏర్పాట్లు చేయడం పక్కాగా ఉండాలి. ఇది కార్య రూపంలో పెట్టడం కష్టసాధ్యమైన విషయం.

మార్గాలు:

క్రమశిక్షణాత్మక అమలు:

అన్ని రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలు అమలు చేయడం కష్టమైన పని. క్రమంగా కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలతో లోక్‌సభ ఎన్నికలను అనుసంధానం చేయడం ప్రారంభించవచ్చు.

ప్రత్యామ్నాయ విధానం:

ఒకే సమయంలో అన్ని ఎన్నికలు జరపడం సాధ్యం కాకపోతే, సమీపంలో ఉండే ప్రాంతాల్లో ఎన్నికలను సమన్వయం చేయడం వంటి ప్రత్యామ్నాయాలు అన్వేషించవచ్చు.

సమావేశాలు మరియు చర్చలు:

పౌర సంఘాలు, న్యాయ నిపుణులు, రాజకీయ పార్టీలు కలిసి సవాళ్లను పరిష్కరించే చర్చలు జరపడం ద్వారా ఉత్తమ మార్గాన్ని నిర్ణయించవచ్చు.

జమిలీ ఎన్నికలు భారత ప్రజాస్వామ్య వ్యవస్థను సమర్థవంతంగా మార్చే సమర్థమైన ప్రతిపాదన. కానీ దీని అమలులో అనేక విధానపర, రాజకీయ, మరియు పరిపాలనా సవాళ్లు ఉన్నాయి. ఎన్నికల ఖర్చు తగ్గించడంతో పాటు ప్రజాస్వామ్య స్థిరత్వానికి దోహదపడే ఈ పద్ధతి, ప్రజల, రాజకీయ వ్యవస్థల అంగీకారం తోనే విజయవంత మవుతుంది. సమగ్ర చర్చ, విశ్లేషణ, సమన్వయం ద్వారా ఈ ప్రతిపాదనకు ఉత్తమ పరిష్కారం లభించవచ్చు.

# విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



నడికూడ, డిసెంబరు 13 (వుదయం ప్రతినిధి) సీ ఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. నడికూడ మండల కేంద్రంలో 108 సర్వీసును ఆయన గురువారం ప్రారంభించారు. మండలంలోని రాయవర్తి గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఆరు గ్యారెంటీలను నెరవేర్చడానికి ప్రభుత్వం యత్నిస్తోందని అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత కరెంట్, రూ.500లకే వంట గ్యాస్, రుణ మాఫీ, ఉద్యోగులకు 1వ తేదీన వేతనాలు వంటివి అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే, ప్రతీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ను ఏర్పాటు చేయనున్న ట్లు తెలిపారు. గతంలో 108 సర్వీసును మొద ట ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్య మంత్రి దివంగత వై.ఎస్ రాజశేఖర్ రెడ్డిదేఅని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకంలో పరిమి తిని రూ. 10లక్షలకు పెంచామని తెలి పారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తుంటే బిఆర్ఎస్ నాయకులు కావాలనే అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా లు, అభి వృద్ధి పనులను ఫ్లెక్సీల రూపంలో గ్రామాల్లో ఏర్పాటు చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నారా యణ, డీహెచ్ఎంవో అప్పయ్య, ప్రోగ్రాం ఆఫీ సర్ లలితాదేవి, తహసీల్దార్ నాగరాజు, ఎంపీ డివో శ్రీనివాస్, 108 ప్రాజెక్ట్ మేనేజర్ శివకు మార్, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఎంపీవో చేతన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్, ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహాల రావు, పంచాయతీ కార్యదర్శి సందీప్, నాయకులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకు ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ



చెన్నూరు డిసెంబర్13(వుదయం ప్రతినిధి): పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం వివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ మరియు ఆన్లైన్ ఆప్ కూడా అందజేస్తున్నట్లు ఆల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి తెలిపారు. చెన్నూర్ గ్రంథాలయంలో ఉన్నటువంటి సమస్య లు విద్యార్థులు తెలుపగా దానికి స్పందిస్తూ ఆల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి నూతన ఇన్వర్టర్ ని బిగిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది.. భవిష్యత్తులో తాను ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిచిన తర్వాత నిరుద్యోగ యువత కోసం తాను ముందుండి వారి యొక్క సమస్యను తీరుస్తానని ఖాళీగా ఉన్నటువంటి ఉద్యోగ నియామక ప్రకటనలు కూడా త్వరగా వచ్చేలాగా కృషి చేస్తానని తెలపడం జరిగింది అలాగే ఉద్యోగాల కోసం గ్రంథాలయంలో సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రంథాలయాలలో మధ్యాహ్న భోజనం కూడా వచ్చే విధంగా కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ పాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ జారీ చేయడం కోసం కృషి చేస్తానని తెలిపారు. బార్ అసోసియేషన్ న్యాయవాదులను కలిసి తనకి మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రఫానీ, జిల్లా ట్రస్మా గౌరవ అధ్యక్షులు బత్తిని దేవన్న, జిల్లా టఅసోసియేట్ అధ్యక్షుడు రేగళ్ల ఉపేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాళ్ళ శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఖాజా ఖంరోద్దీన్ అల్ఫోర్స్ సంస్థల జోనల్ ఇంచార్జి శ్రీనివాస్ చెన్నూర్ ట్రస్మా గౌరవ అధ్యక్షుడు బొమ్మ జగన్మోహన్ రెడ్డి, కోశాధికారి సుధాకర్ రెడ్డి, పాఠశాలల కరస్పాండెంట్ లు శ్రవణ్ రెడ్డి, ఇఫ్తేఖర్ అలీ, నూర్ఉద్దీన్, టిష్య, అశోక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి సీతక్కకు విలేకరుల సమస్యలను విన్నవించిన సీనియర్ పాత్రికేయుడు రామేశ్వర్



బాసర డిసెంబర్ 13 ( వుదయం ప్రతినిధి) శుక్రవారం బాసరలో పర్యటించిన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు మండల విలేకరుల సమస్యలను మంత్రికి విన్నవించారు కనీసం ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరారు ప్రతినిత్యం వార్తల కోసం శ్రమిస్తూ ప్రజాప్రతినిదులతో పాటు అధికారుల చుట్టూ తిరుగుతూ నిజాలు నిర్భయంగా వ్రాస్తూ విలేకరుల పై దాడులు జరుగుతున్నాయని మంత్రికి వివరించారు అలాగే మండల కేంద్రంలో పనిచేస్తున్న విలేకరులు గత కొన్ని సంవత్సరాల నుంచి ఇంటి స్థలాలు కూడా గత ప్రభుత్వం ఇవ్వలేక పోయిందని తమరు ఇంచార్జ్ మంత్రిగా మా మండల విలేకరులకు ఇళ్లస్థలాలు ఇప్పించి ఆదుకోవాలని కోరారు అలాగే సామాన్య విలేకరులు ప్రతినిత్యం జబ్బులతో పోరాడుతుంటే డబ్బులు పెట్టలేని నిరుపేద జీవితాల్లో కొట్టుమిట్టాడుతున్న విలేకరులకు తమరే ఆదుకొని కార్పొరేట్ హాస్పిటల్ వైద్య వైద్య సదుపాయం కల్పించాలని వెన్ వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు రామేశ్వర్ సమస్యలను విన్న మంత్రి త్వరలోనే సమస్యలను తీర్చేస్తానని హామీ ఇచ్చారు

# పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి



ఎమ్మెల్యే విజయుడుఅలంపూర్ డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు సిఎంఆర్ఎఫ్ చెటక్కులను శుక్రవారం రాజోలి మండల కేంద్రానికి చెందిన రామచంద్ర రెడ్డి కి 55,500 రూపాయల చెక్కును, సుందర్ రాజు కి 16,500 రూపాయల చెక్కును, శాంతమ్మ కి 27,000 రూపాయల చెక్కును, మౌలాబి కి 36,000 రూపాయల చెక్కును, తిమ్మారెడ్డి కి 39,000 రూపాయల చెక్కులను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సినీ నటుడు మోహన్ బాబు పై కేసు నమోదు చేసి జర్నలిస్టులకు న్యాయం చేయాలి...



(డిసెంబర్13వుదయం ప్రతి నిది న్యూస్ ) ఎల్కతుర్తి మండల కేంద్రంలోని. సూరారం గ్రామశాఖ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు భాష బోయిన రమా సూరారం గ్రామ శాఖ సిపిఐ కార్యదర్శి మర్రిపల్లి తిరుమల మాట్లాడుతూ సినీ నటుడు మోహన్ బాబు వారి కుమారుడు. వ్యక్తిగత పంచాయతీలో జర్నలిస్టులపై దాడి చేయడం సమంజసం కాదు ఇలాంటి దాడులను కాంగ్రెస్ ప్రభుత్వము చూస్తూ ఊరుకోదు సినీ నటుడు మోహన్ బాబుపై వెంటనే కేసు నమోదు చేయాలి జర్నలిస్టులకు కాంగ్రెస్ అండగా నిలబడుతుంది ప్రభుత్వానికి అన్ని వర్గాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాచారాన్ని సేకరించి అందజేస్తున్న జర్నలిస్టులపై దాడులు సమంజసం కాదని సినీ నటుడు మోహన్ బాబు టీవీ9 ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులపై దాడి చేయడం మోహన్ బాబు మంచి పద్ధతి కాదని అన్నారు అలాంటి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం సహించేది లేదని అన్నారు జర్నలిస్టులపై అకారణంగా దాడులకు పాల్పడి విచక్షణ రహితంగా కొట్టిన సినీ నటుడు మోహన్ బాబు పై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో మరోసారి జర్నలిస్టులపై ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా నిలబడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

# 15,16,17, తేదీలలో చౌటుప్పల్ లో జరిగే సిపిఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యండి




యాదాద్రి భువనగిరి /డిసెంబర్ 13 వుదయం పతినిధి :- మోత్కూర్ మండలం పాలడుగు గ్రామ శాఖ సమావేశం వెండి యాదగిరి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో గుండు వెంకటనర్సు పాల్గొని మాట్లాడుతూ...అనునిత్యం ప్రజా సమస్యలపై, ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండకట్టడంలో సిపిఐ(ఎం) అగ్రబాగాన ఉందని అన్నారు. పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి, మహిళలకు రక్షణ కల్పించటంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించ్చారు. చౌటుప్పల్ లో జరిగే ఈ మహాసభల్లో మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటలను సమీక్షించుకొని, రాబోయే కాలంలో నిర్వహించాల్సిన ప్రజా పోరాటలకు రూపకల్పన చేసేందుకు ఈ జిల్లా మహాసభలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగనున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, వెండి యాదగిరి, వడ్డేపల్లి లక్ష్మణ్, చింతకింది సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సినీ నటుడు మోహన్ బాబు పై కేసు నమోదు చేసి జర్నలిస్టు న్యాయం చేయాలి..



ఎల్కతుర్తి డిసెంబర్13(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని. సూరారం గ్రామశాఖ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు భాష బోయిన రమా సూరారం గ్రామ శాఖ సిపిఐ కార్యదర్శి మర్రిపల్లి తిరుమల మాట్లాడుతూ సినీ నటుడు మోహన్ బాబు వారి కుమారుడు వ్యక్తిగత పంచాయతీలో జర్నలిస్టులపై దాడి చేయడం సమంజసం కాదు ఇలాంటి దాడులను కాంగ్రెస్ ప్రభుత్వము చూస్తూ ఊరుకోదు సినీ నటుడు మోహన్ బాబుపై వెంటనే కేసు నమోదు చేయాలి జర్నలిస్టులకు కాంగ్రెస్ అండగా నిలబడుతుంది ప్రభుత్వానికి అన్ని వర్గాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాచారాన్ని సేకరించి అందజేస్తున్న జర్నలిస్టులపై దాడులు సమంజసం కాదని సినీ నటుడు మోహన్ బాబు టీవీ9 ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులపై దాడి చేయడం మోహన్ బాబు మంచి పద్ధతి కాదని అన్నారు అలాంటి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం సహించేది లేదని అన్నారు జర్నలిస్టులపై అకారణంగా దాడులకు పాల్పడి విచక్షణ రహితంగా కొట్టిన సినీ నటుడు మోహన్ బాబు పై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో మరోసారి జర్నలిస్టులపై ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా నిలబడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారుసెంబర్13వుదయంన్యూస్) ఎల్కతుర్తి మండల కేంద్రంలోని. సూరారం గ్రామశాఖ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు భాష బోయిన రమా సూరారం గ్రామ శాఖ సిపిఐ కార్యదర్శి మర్రిపల్లి తిరుమల మాట్లాడుతూ సినీ నటుడు మోహన్ బాబు వారి కుమారుడు వ్యక్తిగత పంచాయతీలో జర్నలిస్టులపై దాడి చేయడం సమంజసం కాదు ఇలాంటి దాడులను కాంగ్రెస్ ప్రభుత్వము చూస్తూ ఊరుకోదు సినీ నటుడు మోహన్ బాబుపై వెంటనే కేసు నమోదు చేయాలి జర్నలిస్టులకు కాంగ్రెస్ అండగా నిలబడుతుంది ప్రభుత్వానికి అన్ని వర్గాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాచారాన్ని సేకరించి అందజేస్తున్న జర్నలిస్టులపై దాడులు సమంజసం కాదని సినీ నటుడు మోహన్ బాబు టీవీ9 ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులపై దాడి చేయడం మోహన్ బాబు మంచి పద్ధతి కాదని అన్నారు అలాంటి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం సహించేది లేదని అన్నారు జర్నలిస్టులపై అకారణంగా దాడులకు పాల్పడి విచక్షణ రహితంగా కొట్టిన సినీ నటుడు మోహన్ బాబు పై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో మరోసారి జర్నలిస్టులపై ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా నిలబడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

# తానూర్ తహసిల్దార్ లింగ మూర్తిని గ్రామ పంచాయితీ. షిందే అన్విష్ కార్యదర్శి నీ సన్మానించిన అన్న భావు సాటే క్రాంతి సేన సభ్యులు



నిర్మల్ జిల్లా తానూర్ డిసెంబర్13(వుదయం ప్రతినిధి): మండలం డిసెంబర్ 13 మండలం లోని ఉమ్రీ కే గ్రామంలో సాహిత్య రత్న అన్న భవు సాటే కమిటీ హాల్ నిర్మాణం కొరకు మాజీ ఎమ్మెల్యే గడ్డి గారి విఠల్ రెడ్డి గారు 2 లక్షల ప్రొసిడింగ్ కాపీ ఇవ్వగా ఈ రోజు మండల తహసిల్దార్ లింగమూర్తి గారు ఉమ్రి కే గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సిందే అన్విష్ ఆధ్వర్యంలో భవన నిర్మాణం చేపట్టాడానికి తీర్మాణం కాపీని మాదిగ అన్న భావు సాటే కమిటీ సభ్యులకు. తాసిల్దార్ లింగమూర్తి గారు ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా తహసిల్దార్ లింగ మూర్తిని ని గ్రామ పంచాయితీ కార్యదర్శి. షిందే అన్విష్ ని మాదిగ అన్న భావు సాటే కమిటీ సభ్యులు మహిళలు కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలింకర్ గంగాధర్ , అమృత్ పాటిల్ , దేవదాస్ పాటిల్, నందేకర్, శెట్టిబ సలీం , నందు , మాదిగ కమిటీ అధ్యక్షులు చిలింకర్ లక్ష్మణ్ , శ్రావణ్ చిలింకర్ శంకర్ , సాయినాథ్ , , శ్రీకాంత్ , చంద్రకాంత్, బాబు రావు , నగురావు , వెంకట్, దయానంద్, విష్ణు దాస్ ,మనోహర్, లలిత బాయి , అనందబాయి, సాగర్ బాయి రంజన బాయి, కవిత బాయి, దేవ్ బాయి నిలబాయి, దుర్పత బాయి, తది తరులు పాల్గొన్నారు

# రైతులకు బేడీలు వేస్తారా?

### ప్రజాపాలనలో పోలీసు వ్యవస్థ పనితీరుకు ఇదే నిదర్శనం.

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### అఖిల భారత రైతుకులీ సంఘం డిమాండ్




మహబూబాబాద్ డిసెంబర్ 13(వుదయం ప్రతినిధి ):లగచర్ల ఘటన కేసులో రిమాండ్ ఖైదీగా జైల్లో ఉన్న హీర్యా నాయక్ ను పోలీసులు బేడీలు వేసి వైద్యానికి తీసుకెళ్ళడం దుర్మార్గపు చర్య. లగచర్లతో సహా ఐదు గ్రామాలకు చెందిన1300ఎకరాల భూములను ఫార్మా కంపెనీల కోసం తీసుకోవడానికి ప్రయత్నించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ఉద్యమానికి తలొగ్గి దాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లుగా ప్రకటించింది. అదే సందర్భంలో అధికారులపై దాడి చేశారనే కేసుని మాత్రం ఉపసంరించకోకుండా వందమందికి పైగా రైతులను జైల్లో నిర్బంధించింది. నిజాయితీ ఉంటే ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అదే సందర్భంలో రైతులపై పెట్టిన కేసులను కూడా ఉపసంహరించుకోవాలి. అలా ఉపసంహరించుకోకుండా ఆ రైతులను జైల్లో నిర్బంధించి, అందులో అనారోగ్యంతో ఉన్న హీరియానాయక్ అనే గిరిజన ఖైదీకి బేడీలు వేసి వైద్యానికి తీసుకువెళ్లడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా ఉంది. ప్రజా పాలన పేరుతో ప్రజాస్వామిక హక్కులను ఏడో గ్యారెంటీగా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. ఇథనాల్ పరిశ్రమ, ఫార్మా కంపెనీల పేరుతో గత ప్రభుత్వ వరవడిలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా వేల ఎకరాల భూములను సేకరించే పనికి పూనుకుంటున్నది. గ్రామసభలతో, ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండానే బలవంతపు సేకరణ చేయడాన్ని రైతులు అడ్డుకుంటున్నారు. లగచర్ల,దిలావర్ పూర్ లాంటిచోట్ల పెద్ద ఎత్తున రైతులు ఉద్యమించారు. అలాంటి రైతు ఉద్యమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నది. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన పోలీసు వ్యవస్థ పనితీరులో ఎలాంటి మార్పు రాలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్కౌంటర్లు, నిర్బంధాలు యధావిధిగానే కొనసాగుతున్నాయి. తాడ్వాయి, కరకగూడెం, చర్ల తదితర చోట్ల ఎన్కౌంటర్ల పేర పదుల సంఖ్యలో ఆదివాసి గిరిజనులను హత్య చేశారు. ముఖ్యమంత్రితో సహా మంత్రుల పర్యటన సందర్భంగా ప్రజా సంఘాల, పార్టీల నాయకులను, కార్యకర్తలను ముందస్తుగా అరెస్టులు చేయడం కొనసాగుతూనే ఉంది. పరామర్శకు సైతం వెళ్ళనీయకుండా అడ్డుకుంటున్నారు. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి జైల్లో ఉన్న రైతుకు బేడీలు వేసి వైద్యానికి తీసుకెళ్ళారు. ఈచర్య పౌర హక్కుల ఉల్లంఘనకు,రాష్ట్రంలో పోలీసుల పనితీరుకు పరాకాష్టగా నిలిచింది. దీనిపై వెంటనే తగిన చర్య తీసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం కోరుతున్నది. లగచర్ల ఘటనలో రైతులపై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని,లగచర్ల కేసులో జైల్లో ఉన్న వారందరినీ వెంటనే విడుదల చేయాలని (ఏ ఐ కే ఎంఎస్ ) డిమాండ్ చేస్తున్నది.

# నూటికి నూరు శాతం తడి చెత్త, పొడి చెత్తలను సేకరించాలి

### దంపింగ్ యార్డుల ద్వారా సాధ్యమైనంత ఎక్కువ వర్మి కంపోస్టు తయారీకి కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ డిసెంబర్ 13(వుదయం ప్రతినిధి): డంపింగ్ యార్డుల ద్వారా సాధ్యమైనంత ఎక్కువ వర్మి కంపోస్టు తయారీకి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇందుకుగాను నూటికి నూరు శాతం తడి చెత్త, పొడి చెత్తలను సేకరించాలన్నారు.

శుక్రవారం ఆమె నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని చందనపల్లి లో ఉన్న డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. డంపింగ్ యార్డ్ వల్ల తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా ఎప్పటికప్పుడు వర్మి కంపోస్టు తయారు పై దృష్టి సారించాలని చెప్పారు. డంపింగ్ యార్డ్ ద్వారా చెత్త రీసైక్లింగ్, డిస్పోస్ చేయడంపై సూచనలు చేశారు. డంపింగ్ యార్డ్ పక్కనే ఉన్న స్థలంలో స్లాటర్ హౌస్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. స్లాటర్ హౌస్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని మున్సిపల్ అధికారులకు ఆమె తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ శేషమ్మ గూడలో ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను సైతం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ శ్రీనివాసులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# పేసా గ్రామ సభ ద్వారానే ఇందిరమ్మా ఇళ్ల లబ్దిదారుల ఎంపిక చేయాలి

## తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణ పాక వెంకట రత్నం డిమాండ్



కొత్తగూడ డిసెంబర్ 13(వుదయం ప్రతినిధి ): పేసా ( షెడ్యూల్ ప్రాంత పంచాయితీ రాజ్ విస్తరణ చట్టం )1996 ప్రకారం పేసా గ్రామ సభలతో పాటు ఇతర పంచాయతీ రాజ్ స్థానిక పరిపాలన అధికారాలు, సంస్కృతి సంప్రదాయలు, మహిళ శిశు సంక్షేమ, చిన్న తరహా నీటి వనరులు, అటవీ ఉత్పత్తులు, మధ్యపాన నిషేధం, ఆదివాసీల భూమి హక్కుల పరిరక్షణ మరియు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి ప్రణాళిక ఏజెన్సీ లో వడ్డీ వ్యాపార నిషేదం కొరకు " పేసా చట్టం" ని బీడీ శర్మ ఐఏఎస్ గారు 1996 సం..లో పేసా చాట్టాన్ని తీసుకు రావడం జరిగింది. 1996 లో కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే 2011 లో భారత దేశం లో ఉన్న రాష్టాలు 2011 లో నియమ నిబంధనలు రూపొందించుకొని 2014 లో ఐటీడీఏ లకు కమిటీల నిర్మాణం చేపట్టి ఆదివాసీ గుడాలల్లో చట్టం ని అమలు చేయాలనీ చెప్పడం జరిగింది. ప్రస్తుత సమయంలో ఆదివాసీ గ్రామాలల్లో, గూడ లల్లో పేసా చట్టాన్ని నిరుకార్చే విధంగా కమిటీల పని తీరు ఉంది. పేసా చట్టానికి విరుద్ధంగ గ్రామాలల్లో మధ్యపాన%శీ% విచ్చలవిడిగా దంద నడుస్తుంది. అరుగలం కష్ట పడి పంట పండించిన ఆదివాసీ రైతుల కష్టం వడ్డీ వ్యాపారులు దళరుల చేతిలో చిక్కి నలిగి పోతున్నారు. వడ్డీ వ్యాపారులు,దళరులను గుర్తించి కేసులు పెట్టాల్సిన రెవెన్యూ, వ్యవసాయ శాఖ ఆశీకారులు ఎం పట్టనట్టు వ్యవహారిస్తున్నారు. ఏజెన్సీ గూడలాలో పేసా గ్రామ సభ ధ్వారానే ఇందిరమ్మా ఇళ్ల లబ్దిదారుల ఎంపిక జరగాలని 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతం లో 1/70,పేసా చట్టాలు అమలులో ఉన్నందున ఇందిరమ్మా ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో పూర్తి బాధ్యత ఐటీడీపీ పిఓ ధ్వారానే జరగాలని విజ్ఞప్తి చేస్తున్నాం. గ్రామస్థాయిలలో ఆదివాసి గూడలలో పేసా గ్రామ సభ కమిటీలు చట్టాన్ని నీరుగాస్తున్నారని గ్రామ స్థాయిలో పేసా చట్టం గ్రామ సభలు నిర్వహించి ఆదివాసుల హక్కులు చట్టాలపై, సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కల్పించడంలో పేసా గ్రామ కమిటీల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని. ఐటిడిఏ ఎటూర్ నాగారం పిఓ , పేసా కో ఆర్డినేటర్ స్పందించి పాత కమిటీల ను రద్దు చేసి వాటి స్థానం లో నూతన " పేసా గ్రామ కమిటీ '' ల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమం లొ సువర్ణ పాక వెంకట రత్నం తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు మహు బాద్ , పూనెం సందీప్ కుమార్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, తుడుం దెబ్బ నాయకులు ఈసం వెంకన్న, తుర్స క్రిష్ణ, ఈసం రంగా రావు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

## .ఎస్సై క్రాంతి కిరణ్



పెద్దవంగర, డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి):నేడు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై క్రాంతి కిరణ్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజీమార్గ వే రాజ మార్గమన్నారు. చిన్నచిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోకుండా, న్యాయవ్యవస్థ అందించిన ఈ సువర్ణ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# రహదారికి తాత్కాలికంగా మరమ్మత్తులు.



కాగజ్ నగర్,డిసెంబర్13,(కాగజ్ నగర్) : కాగజ్ నగర్ మండలంలోని బట్టుపల్లి అందవెల్లి మధ్యలో గుంతలుగా ఉన్న రోడ్డును శుక్రవారం రోజున కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ రోడ్డు మరమ్మత్తులు చేయించి మరోసారి మానవత్వం చాటుకున్నారు. దాహెగాం మండలం నుంచి స్కూల్ కాలేజీలకు వచ్చే పిల్లలకు వ్యాపారస్తులకు రోగులకు ట్రాక్టర్లు బోల్తా పడుతున్నాయని ప్రజలకు ఇబ్బందిగా మారిన గుంతలుగా ఉన్న రోడ్డును చూసి చలించిపోయి ఆ రోడ్డుని తన సొంత ఖర్చులతోటి మరమ్మత్తులు చేయించారు, ఇదీ కేవలం వర్షాకాలం వరకే ఉంటుంది కాబట్టి అధికారులు వెంటనే చొరవ తీసుకొని ఈ రోడ్డుకి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరాతున్నారు. వీరితోపాటు మాజీ సర్పంచ్ ఛన్కపూరి గణపతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం సాగర్ నీటిని విడుదల చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,



కామారెడ్డి జిల్లా జుక్కల్ డిసెంబర్13(వుదయం ప్రతినిధి): నియోజకవర్గం నిజామాబాద్ ఉమ్మడి జిల్లా రైతంగానికి నిజాం సాగర్ ప్రాజెక్టు నుంచి సాగునీటిని రాష్ట్ర నీటి పారుధల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుధల చేశారు. శుక్రవారం ఉదయం హైద్రాబాద్ నుంచి హెలిక్యాప్టర్ లో వచ్చిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ స్పీకర్, ప్రభుత్వ సలహదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత రావుతో కలిసి నిజాం సాగర్ ప్రాజెక్ట్ వద్ద హెడ్ స్లూయిస్ గేట్లను ఎత్తి యాసంగి సాగుకోసంనీటిని విడుధల చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, లోకల్ ఎమ్మెల్యేలు మంత్రి ఉత్తమ్ కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, బోధన్ ఎమ్మల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాన్ శ్రీనివాన్, బాన్సువాడ కాంగ్రెస్ నేత ఎనుగు రవింధర్ రెడ్డి, నీటి పారుధల శాఖ అధికారులు, ప్రాజేక్టు అధికారులు పాల్గోన్నారు..

# డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని, డిజిటల్ మీడియా యూనియన్ ఆధ్వర్యంలో డి పి ఆర్ ఓ కు వినతిపత్రం




కరీంనగర్ 13(వుదయం ప్రతినిధి):ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజంను ఫోర్త్ ఎస్టేటగా పిలుస్తారని ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియాకు ధీటుగా డిజిటల్ మీడియా వచ్చేసిందని గతంలో ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులము అయినా మేము డిజిటల్ మీడియాలోకి వచ్చి ఇండిపెండెంట్ జర్నలిస్టులుగా పనిచేస్తున్నామని డిజిటల్ మీడియా జర్నలిస్టులకు సామాజిక భద్రత కొరవడిందని, అంతే కాకుండా ప్రభుత్వం నుండి ఆదరణ కూడా కరువైందని, ఇప్పుడున్న పరిస్థితుల రీత్యా డిజిటల్ మీడియా జర్నలిస్టులు వార్తలను సేకరించి ఎప్పటికప్పుడు క్షణాలలో డిజిటల్ మీడియా ద్వారా ప్రజలకు సమాచారాన్ని చెరవేస్తున్నారని డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు చాలా మంది తెలంగాణ ఉద్యమ వార్తలను కవరేజ్ చేసిన వాళ్ళే, హక్కుల సాధనకోసం డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ (%ణవీజీఖ%) పనిచేస్తుందని ఐక్యత, ఆచరణ నినాదంతో పనిచేస్తున్నామని, కావున డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని, డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న వారిని జర్నలిస్టులుగా గుర్తించాలని, డిజిటల్ మీడియా జర్నలిస్టు పిల్లలకు అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రైవేటు విద్యా సంస్థలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని, అలాగే అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు కేటాయించాలని, సామాజిక భద్రత కోసం మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ ల సాధనకోసం DMJU కృషి చేస్తుందని, డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలని వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ( DMJU ) అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము గణేష్ జిల్లా కలెక్టర్ కు మరియు DPRO లకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము గణేష్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు సంతోష్, దాసరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పంచాయతీ భవనం పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల ఎమ్మెల్యే జారె





దమ్మపేట డిసెంబర్13(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామంలో

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ %డ% టెక్స్టైల్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట మండలంలో శుక్రవారం పర్యటించి అల్లిపల్లి గ్రామపంచాయతీలో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. అదేవిధంగా అదే పంచాయతీ సత్యనారాయణపురంలో గ్రామస్తుల సహకారం అందించి నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు అనంతరం అల్లిపల్లి గ్రామపంచాయతీలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్లు కల్వర్టులను ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావు ఈ జిల్లాను మరియు ఈ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్ది ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఆయన స్ఫూర్తితోనే ముందు ముందు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియజేశారు తదనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అల్లిపల్లి గ్రామంతో తనకు విడదీయరాని బంధం ఉందని ఆదర్శ పంచాయతీగా అల్లిపల్లి గ్రామం ఉందని అదేవిధంగా తాను దమ్మపేట అశ్వరావుపేట మండలాలను ప్రత్యేకంగా అభివృద్ధి చేశానని అదేవిధంగా తాను మంత్రి అయిన ప్రతిసారి ప్రతి గ్రామానికి రోడ్లు వాటర్ ట్యాంకులు నిర్మించానని అదేవిధంగా ఈ నియోజకవర్గంలో గిరిజన రైతులు గిరిజన కుటుంబాలు ఎక్కువగా ఉంటాయని వారిని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని అదే విధంగా ప్రతి గ్రామపంచాయతీ అల్లిపల్లి గ్రామాన్ని ఆదర్శవంత ంగా తీసుకోవాలని ఆయన సూచించారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 28 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని రైతుని రాజుని చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా ఈ మండలంలో ఈ స్థాయికి ఎదగడంలో మీ అందరి సహకారం ఉందని ఎప్పటికీ మిమ్మల్ని మర్చిపోను అని అదేవిధంగా ప్రతి మనిషి తన జీవితంలో ఎంతోకొంత మంచి చేయాలని ఆలోచనతో ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్ , సీనియర్ నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, , జిసిసి చైర్మన్ వెల్లిన రాఘవరావు , దమ్మపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వాసం రాణి శ్రీనివాస్ గారు, కెవి సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, రావు గంగాధర్ రావు, రాదయ్య, పగడాల రాంబాబు, పలువురు అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# సమస్యలు పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన



తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 13, (వుదయం ప్రతినిధి):గత దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండలం వల్లాల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తరాల జగదీష్ పిలుపుమేరకు శుక్రవారం రోజు మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ, రాష్ట్ర ప్రభుత్వం మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలపై చొరవ చూపాలన్నారు. 1)010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని2)పదోన్నతులు కల్పించాలని3)ఒకే నోటిఫికేషన్ ద్వారా నియామకం అయిన ఉపాధ్యాయులందరికీ నోషనల్ సర్వీస్ కల్పించాలని4)మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. పై సమస్యలను రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలోపు పరిష్కరించాలని తమ నిరసన ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పీఎంటిఏరాష్ట్ర కన్వీనర్ కుక్కడపు శ్రీనివాసు, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, చిత్తలూరి సత్యనారాయణ, సంపత్ కుమార్, కృష్ణయ్య, శ్రీను, సంధ్యారాణి, స్వప్న ,సృజన, సంధ్య, సంగీత, అనురాధ, శ్వేత, శ్రీరాములు, పిడి మల్లేష్ తో పాటు ఉపాధ్యాయ బృందము నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

## రైల్వేశాఖ మంత్రిని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ

జనగామ, డిసెంబర్13(వుదయం ప్రతినిధి): కాజీపేట రైల్వే స్టేషన్ ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద అభివృద్ధి చేస్తున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. తెలంగాణలో 70 రైల్వే స్టేషన్ లలో కాజీపేట రైల్వే స్టేషన్ ఉన్నట్లు చెప్పారు. కాజీపేట రైల్వే స్టేషన్ ను డివిజన్ గా డెవలప్ చేస్తున్నారా? అని వరంగల్ ఎంపీ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు ప్రపంచంలోనే రైల్వే రీ డెవలప్మెంట్ ప్రాజెక్టును మోదీ సర్కారు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు.

## ఈ నెల 23వ తేదీన అనఘా వ్రత మహోత్సవం

సంగారెడ్డి, డిసెంబర్13(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి మండలం ఫసల్ వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యా పీఠంలో ఈ నెల 23వ తేదీన 2, 400 మహిళలతో అనఘ దత్త వ్రత మహోత్సవం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. ఫసల్ వాది లోని ఆశ్రమంలో సభ్యుల సమావేశం గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యయం 8. 30 గంటలకు ప్రారంభం అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం 2 కోట్ల 8 లక్షల రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ : ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ డిసెంబర్13(వుదయం ప్రతినిధి): పేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని జిన్నారం, గుమ్మడిదల, పటాన్చెరు, రామచంద్రాపురం రెవెన్యూ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలు, వార్డులు, డివిజన్లకు సంబంధించిన 208 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన రెండు కోట్ల ఎనిమిది లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అతి త్వరలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కాబోతోందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో పథకం కొనసాగుతుందని తెలిపారు. ఇళ్ల విషయంలో దళారులను ఆశ్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, ఆయా మండలాల తహసిల్దార్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సోమిరెడ్డి, పరమేశ్ యాదవ్, లబ్దిదారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తులు

## పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె



అశ్వరావుపేట డిసెంబర్13(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వరావుపేట లోఅంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తులు శాసనసభ్యులు జారె ఆదినారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. పట్టణంలోని గెస్ట్ హౌస్ అంగన్వాడి సెంటర్లో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ కె అత్తమ్మ. , ఆధ్వర్యంలో 8 మంది గర్భవతులకు సామూహిక సీమంతాలు పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, అంగన్వాడి సూపర్వైజర్లు విజయలక్ష్మి, సౌజన్య, వరలక్ష్మి,సామ్రాజ్యం, అంగన్వాడి టీచర్లు తల్లులు పిల్లలు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 1100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో.. 7 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు.. నూతన పాంట్ల ఏర్పాటుతో చెరువులకు మహర్దశ.. త్వరలో పనుల ప్రారంభం.. సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ డిసెంబర్13(వుదయం ప్రతినిధి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమృత్ 2.0 పథకంలో భాగంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఏడు చెరువుల పరిధిలో 1100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 7 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్చెరువు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి ఎస్టిపి విభాగం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఎస్టిపి ప్లాంట్ల ఏర్పాట్లపై సమగ్ర నివేదికను ఎమ్మెల్యేకు అందించారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో బిఓటి పద్ధతిలో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని తిమ్మక్క చెరువు, మేళ్ల చెరువు, ఉసికే బావి, ఇక్రిసాట్, గండిగూడెం, బచ్చు గూడెం, అమీన్పూర్ పరిధిలోని చెరువుల సమీపంలో సీవేరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు 1100 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఎందుకు అనుగుణంగా ప్లాంట్ల ఏర్పాటుకు భూ కేటాయింపులు జరపాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్, స్థానిక రెవెన్యూ అధికారులకు సంబంధిత శాఖ అధికారులు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్లాంట్ల పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 25 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 35 శాతం, 40% సంభంధిత కాంట్రాక్టర్ కు బి ఓ టి పద్ధతిలో నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా చెరువులు, కాలువలను మరీగ్ నీరు, కాలుష్యం బారి నుండి సంరక్షించుకోవడంలో ప్లాంట్ల ఏర్పాటు కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి వెంటనే భూములు కేటాయించాలని తాసిల్దారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, జలమండలి డిజిఎంలు బాబు, దీపాలి, శ్రీనివాసరావు, తహసిల్దార్లు రంగారావు, రాధా, సంగ్రామ్, బిక్షపతి, గంగా భవాని, తదితరులు పాల్గొన్నారు.

## వానరానికి వైద్యం చేసిన ఆంజనేయ స్వామి మాలదారుడు

**కుక్కల దాడిలో గాయపడిన వానరం**

**చిట్యాల లో కుక్కల దాడిలో గాయపడిన వానరానికి (కోతి) వైద్యం చేసిన ఆంజనేయ స్వామి మాలదారుడు**

**యాదృచ్ఛికంగా వానరానికి వైద్యం అందించిన ఆంజనేయ స్వామి మాలదారుడు**





నల్లగొండ డిసెంబర్ 13(వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల లోని ఇందిరనగర్ లోని ఎస్సి కాలనీలో కుక్కల దాడి చేసి వానరంను గాయపరిచాయి. ఓనర్ కి వైద్యం అందించేందుకు ఆంజనేయస్వామి మాలదారుడు యాదృచ్ఛికం. కుక్కలు దాడి చేయడంతో వానరం గాయపడి లేవలేని స్థితిలో ఉండగా కాలనీ కి చెందిన పాల శంకర్ చేరదీసి దానికి ఆహారం అందించారు. అరటిపండ్లు, బ్రెడ్డు అందించగా వానరం తనంతట అదే పండు, ఇడ్లి తిని నిస్సహాయ స్థితిలో అక్కడే ఉన్నది. ఇట్టి విషయాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి చెప్పడం తో అయన వానరానికి వైద్యం చేయించేందుకు పశు వైద్యాధికారి అభినవ్ కి విషయం చెప్పగా పశువులకు వైద్యం చేసే స్థానికుడు రెముడాల ఆనంద్ కి సమాచారం అందించారు. ఆంజనేయ స్వామి మాలదారుడైన ఆనంద్ వెంటనే వచ్చి వచ్చి గాయపడిన వానరానికి ఇంజక్షన్లు వేసి గాయపడిన ప్రాంతంలోమందును స్ప్రే చేశాడు. నీరసం తగ్గేందుకు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకొొచ్చి తాగించాడు. మధ్యాహ్నం సమయానికి వానరం ఆరోగ్యం కాస్త మెరుగైనది. కుక్కల దాడిలో వనరం గాయపడటం దానికి వైద్యం చేసేందుకు ఆంజనేయస్వామినే తన మాల ధరించిన రెముడాల ఆనంద్ ను పంపించినట్లుగా ఉన్నదని స్థానికులు చర్చించుకున్నారు. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడగా వానరానికి వైద్యం చేసినా చివరకు ఫలితం లేక మృతి చెందినది. వైద్యమందించిన ఆనంద్, స్థానికులు మృతిచెందిన వానరాన్ని చూసి అయ్యో అంటూ జాలి చూపారు.

## ఎఫ్డిఓ కార్యాలయంలో ఫర్నిచర్ జప్తు చేసిన కోర్టు అధికారులు



జన్నారం,డిసెంబర్ 13(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలోని అటవీ శాఖ ఎఫ్డిఓ కార్యాలయంలోని ఫర్నిచర్ ను కోర్టు సిబ్బంది జప్తు చేశారు. బియ్యాల లింగన్న అనే కాంట్రాక్టు కార్మికుడుని గతంలో అకారణంగా తొలగించారు. దీంతో ఆయన లేబర్ కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పునిస్తూ ఉద్యోగానికి తీసుకొని బకాయి వేతనాన్ని చెల్లించాలని ఆదేశించింది. అయితే అటవీ అధికారులు పట్టించుకోకపోవడంతో కోర్టు ఆదేశాల మేరకు సిబ్బంది శుక్రవారం ఉదయం జన్నారం లోని ఎఫ్డిఓ కార్యాలయం,తాళ్లపేటలోని అటవీ రేంజి కార్యాలయంలోని సుమారు పది లక్షల విలువ చేసే కంప్యూటర్,ఫర్నిచర్,ఒక జీపును జప్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది ఉన్నారు.

## గ్రూప్-2 అభ్యర్థులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కీలక సూచనలు




భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి ) గ్రూప్- 2 అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కీలక సూచనలు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే ఉదయం 9 గంటల 30 నిమిషాలకు, మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసి వేయడం జరుగుతుందని అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు.

పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. పరీక్షార్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

## గ్రూప్ 2 పరీక్షలకు పటిష్టమైన బందోబస్త్ జిల్లా ఎస్పీ



కాగజ్ నగర్,డిసెంబర్13,(వుదయం ప్రతినిధి) : అసిఫాబాద్ పట్టణ కేంద్రంలో పలు ఎగ్జామినేషన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ ఎస్పీ శుక్రవారం రోజున పరిశీలించారు. జిల్లా లో ఈ నెల 15,16 వ తేదీలలో జరుగనున్న గ్రూప్-2 పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తో కలిసి జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఐఏఎస్ పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో వసతులను మరియు సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా సిబ్బంది సహకరించాలని కలెక్టర్ తెలియజేశారు. అసిఫాబాద్ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్, పిటిజి బాయ్స్ స్కూల్ గల ఎగ్జామినేషన్ సెంటర్లను పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగింది అని తెలియజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులందరూ నిర్ణీత సమయాన్ని కంటే ముందే పరీక్ష కేంద్రాల వద్ద ఉండాలని, పరీక్ష కేంద్రం లో విధులు నిర్వర్తించే ప్రతి ఒక్క వ్యక్తి కచ్చితంగా గుర్తింపు పొందిన అధికారి నుండి ఐడి కార్డ్ కలిగి ఉండాలని లేనియెడల వారిని ఎట్టి పరిస్థితిలో పరీక్ష కేంద్రం లోనికి అనుమతించడం జరగదని తెలియజేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా పరీక్షలు జరిగేలా చూడాలని బయోమెట్రిక్ మరియు అభ్యర్థి యొక్క ఐడెంటిఫికేషన్ లో ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధితపై అధికారులకు తెలియజేయాలని తెలియజేశారు. ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కూడా పరీక్ష కేంద్రంలోనికి అనుమతించకూడదని తెలియజేశారు. ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే చీఫ్ సూపరిడెంట్ నోటీసులో తెలియజేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయడం జరుగుతుంది. కావున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు కూడ గుమికుడి ఉండవద్దు అని అన్నారు. జిరాక్స్ సెంటర్, ఇతర దుకాణాలు మూసి ఉంచాలి. ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా , పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రధాన రహదారులు కూడలిల వద్ద పరీక్షకు వచ్చే అభ్యర్థులకు మార్గ నిర్దేశం కోసం కొన్ని సూచన బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. గ్రూప్-%××% సర్వీసెస్ పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్షలకు సంబంధించిన నియమ, నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని, పరీక్ష కేంద్రాలకు చేరుకొనే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డయల్ 100 కు గాని సంప్రదించాలని ఎస్పీ తెలిపారు.

## డ్వాక్రా ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా ఎమ్మెల్యే జారె



దమ్మపేట డిసెంబర్13(వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలనకు అశ్వారావుపేట నియోజకవర్గం లో వెలుగు సీసీలు వివోఏలు ఎదుర్కొంటున్న సమస్యలపై డ్వాక్రా ఉద్యోగులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు. అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సానుకూలంగా స్పందించి మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మీకు రావలసిన పెండింగ్ వేతనాలు త్వరగా విడుదల అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డ్రోక్రా ఉద్యోగులు వెలుగు సీసీలు వివోఏలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**కళ్యాణ లక్ష్మి,, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**




కల్వకుర్తి డిసెంబర్ 13 (వుద యం ప్రతినిధి) ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వాలక్షమని ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తూచా తప్పకుండా నెరవేరుస్తారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు గత ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పుచేసి ఈ ప్రభుత్వంపై భారం వేసిందని ప్రతినెల 54 వేల కోట్ల వడ్డీ రూపేనా ఈ ప్రభుత్వం చెల్లిస్తుందని అయినా కూడా అంచలంచలుగా ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని నెరవేరుస్తున్నామని కల్వకుర్తి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండల ప్రజలకు మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి మరియు రైతులకు సబ్సిడీపై స్పిన్కర్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మన వెనుకబడిన పాలమూరు జిల్లాకు ఏమాత్రం అభివృద్ధి పరచలేకపోయారని పాలమూరు రంగారెడ్డి పూర్తి చేసి ఉంటే సాగునీటి కష్టాలు లేకుండా ఉండేదని ప్రస్తుత మన ప్రాంత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి జిల్లాను సస్య సమరం చేస్తామని పేర్కొన్నారు అబద్ధపు ప్రచారాలు నిర్వహిస్తున్న ప్రతిపక్ష పార్టీలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం రెడ్డి,, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి, వెల్దాడ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,, సంజీవ్ యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్,, రమాకాంత్, దాచేపల్లి శ్రీనివాస్, రాజశేఖర్,, కేశముల్ల కృష్ణ, హరికిషన్, గున్నెల్ల శ్రీనివాస్. తోపాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు

## మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ సమావేశం



బెల్లంపల్లి, డిసెంబరు13 (వుదయం ప్రతినిధి) ఖైరిగూడ ఓసి లో శుక్రవారం మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. గనులు, అన్ని విభాగాల అధికారులు, అధిపతులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన జీఎం ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ..సింగరేణి సంస్థ గతంలో సాధించిన లక్ష్యాలు, భవిష్యత్ లో లక్ష్యాల సాధనకు పనితీరును వివరించారు. పవర్ పాయింట్ ప్రసెంటేశన్ ద్వారా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, ఉద్యోగులు, యంత్రాల పనితీరు గణాంకాలను వివరించారు అన్ని విభాగాల వారు ఉద్యోగులకు వివరించారు. సంస్థ అభివృద్ధికి కోసం చేపట్టాల్సిన కార్యాచరణ పై ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరచిన నలుగురు ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులను జీఎం చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పిఓ మచ్చగిరి నరేందర్, ఎస్ ఓ టూ జీఎం రాజమల్లు,ఏరియా ఇంజినీర్ భీమ్ రావ్ జాడే , పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి,ఫైనాన్స్ మేనేజర్ రవి, గుర్తింపు సంఘం నాయకులు శేష సాయాన రావు, మారం శ్రీనివాస్, అన్ని విభాగాల అధిపతులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు లో పిటిషన్ వేసిన అటవీ అధికారులు



జన్నారం,డిసెంబర్ 13(వుదయం విలేకరి) లేబర్ కోర్టు ఇచ్చిన తీర్పును నిలుపుదల చేయాలని కోరుతూ జన్నారం ఎఫ్ ఆర్ ఓ సుష్మారావు హైకోర్టులో పిటిషన్ వేసినట్లు తెలిపారు. బియ్యాల లింగన్న అనే కాంట్రాక్టు కార్మికుడిని అధికారులు అకారణంగా తొలగించడంతో కోర్టు సిబ్బంది శుక్రవారం స్థానిక ఎఫ్ డి ఓ కార్యాలయంలోని ఫర్నిచర్ ను ఇతర వస్తువులను జప్తు చేసుకున్నారు. కాగా లేబర్ కోర్టు ఆదేశాలను నిలిపివేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేసామని ఎఫ్ఆర్ఓ తెలిపారు.

## జిన్నారంలో ఉచిత వైద్య శిబిరం

ఆందోల్, డిసెంబర్13(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గుండెకు సంబంధించిన ఈసీజీ, బీపీ, షుగర్ తదితర పరీక్షలను చేశారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ నివాస్, మేనేజర్ లక్ష్మీనారాయణ, జయరాజ్, వీర నాయక్, సిబ్బంది, రోగులు, తదితరులు ఉన్నారు.

### కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరాహార దీక్ష

నారాయణఖేడ్, డిసెంబర్13(వుదయం ప్రతినిధి): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్షా బంధ ఉద్యోగులు సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. వీరి దీక్షకు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడు దత్తు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ హామీలు అమలు చేసే వరకు సమ్మె కొనసాగుతుందని చెప్పారు.

## మానవ మనుగడకు అడవులను కాపాడుకుందాం



జన్నారం,డిసెంబర్ 13(వుదయం విలేకరి) మానవ మనుగడకు అడవులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అటవీశాఖ అధికారులు అన్నారు. మండలంలోని రొటీగూడ గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఉదయం పట్టణంలోని ఈఈసీ సెంటర్,బట్టర్ ఫ్లై గార్డెన్ తదితర సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు వారికి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రెడ్మీ నోట్ 14 సిరీస్ ప్రారంభించిన టాలీవుడ్ సింగర్ మంగ్లీ

.హైదరాబాద్, డిసెంబర్13వుదయం ప్రతినిధి): లింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపి రెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప, నెహ్రు నగర్, సైబర్ మెడోస్ కాలనీలలో శుక్రవారం ఒక కోటి 43 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సిసి రోడ్డు నిర్మాణ పనులను పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ రాగం నాగేంద్ర యాదవ్ తో కలిసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం వాళ్ళ అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని వారన్నారు. సుమారు మూడు కోట్ల 12 లక్షల రూపాయల విలువగల సిసి రోడ్ల నిర్మాణ పనులు శేర్లింగంపల్లి నియోజకవర్గంలో ప్రారంభించుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆయన తెలిపారు. ప్రతి కాలనీని అందంగా సౌకర్యవంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజవర్గంగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# మార్కెట్ కమిటీ చైర్మన్ గా వేనెపల్లి రమణారావు -వైస్ చైర్మన్ గా గోపాసు చిన్న జంగయ్య

నాగర్ కర్నూల్ డిసెంబర్ 13(వుదయం ప్రతినిధి) వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేసింది. మార్కెట్ కమిటీ చైర్మన్ గా పెద్ద ముద్దునూర్ మాజీ ఎంపీటీసీ వేనేపల్లి రమణారావు, వైస్ చైర్మన్ గా గోపాసు చిన్న జంగయ్యతో పాటు సభ్యులను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా జిల్లెల్ల రాజేందర్ రెడ్డి, చెవ్వ మాధవుడు, రాత్లావత్ వాల్య నాయక్, పోలేమోని వెంకటయ్య,



బిజినేపల్లికి చెందిన మహమ్మద్ నసీర్, గంధం ఉజ్వల్, గబ్బి రాజశేఖర్, బలుస శ్రీరాములు, గడ్డంపల్లి భార్గవి, అల్వాల తిరుపతయ్య, హకీం లక్ష్మీ కళ, సి సుహాసిని లతోపాటు పిఎసిఎస్ చైర్మన్, డిస్టిక్ మార్కెటింగ్ అధికారి,ఏ డి వ్యవసాయ శాఖ, మున్సిపల్ చైర్మన్ లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: రమణా రావుమార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించినందుకుగాను పెద్దలు ఎమ్మెల్సీ కుచుకుల్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే కూచకుల రాజేష్ రెడ్డి లతోపాటు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను పెద్దల ఆశయాలను మమ్ము చేయకుండా పార్టీకి, పదవి కోసం సహకరించిన పెద్దల పేరును నిలబెట్టే విధంగా రైతులకు సేవలు అందిఇస్తానని రమణారావు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా డిసెంబర్13(వుదయం ప్రతినిధి): జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల 22, 24 వార్డులలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం నీడ కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తకు పదవి దక్కేనా...?

మానకొండూరు 13(వుదయం ప్రతినిధి ):మానకొండూరు నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం, పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన ఒక దళిత కుటుంబంలో పుట్టి, విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ పై ఉన్న ఇష్టంతో యువజన నాయకుడిగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి ఒకప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో పాదయాత్ర సైతం చేసిన నాయకుడు పసుల వెంకటి. ఒకానొక సమయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేరెళ్ల నియోజకవర్గం నుండి2004 లో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి టిక్కెట్ ఆశించిన సందర్భంలో కొన్ని పరిణామాల మధ్య తనకు టిక్కెట్ రాలేదు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు తనదైన శైలిలో పార్టీకి సేవలు అందించి పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత అప్పటి నేరెళ్ల ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య ఆధ్వర్యంలో నర్మలనుండి హైదరాబాద్ సచివాలయం వరకు పాదయాత్రలో పాల్గొనడం జరిగింది అప్పటి మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆరేపల్లి మోహన్ హయాంలో ఆయనతో కలిసి పనిచేయడం జరిగినది. అంతేకాకుండా ఆ సమయంలో అనేక ప్రభుత్వ పథకాలపై అవగాహన ప్రజలకు కల్పించి ప్రజల్లోనికి తీసుకు పోయినారు. ఆ తర్వాతకాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి పిరికెడు మంది కార్యకర్తలు ఉన్నప్పటికీ, ఎక్కడ కూడా తమ ఆత్మ సైర్యం కోల్పోకుండా ధైర్యంగా నిలబడి అనేక ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు తెలుపుతూ ముందుకు సాగుతూ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ తన ప్రయాణాన్ని కొనసాగించినాడు. ఈ క్రమంలో 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎక్కడ కూడా వెనుకడుగు వేసి భయపడిన సందర్భాలు లేకుండా, పార్టీలో తక్కువ మంది కార్యకర్తలు ఉన్నా కూడా హుందాగా ఉంటూ, అప్పటి స్థానిక ఎమ్మెల్యేను కూడా ఎదిరించి పోరాడిన నాయకుడు పసుల వెంకటి. ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ సిరిసిల్ల జిల్లాలో చేపట్టిన పాదయాత్రలో కూడా పాల్గొని ఆయనకు సహకరించడం జరిగినది. ప్రస్తుత ముఖ్యమంత్రి గారి పాదయాత్రలో కూడా పాల్గొనడం జరిగింది అంతేకాకుండా వేములవాడ కమాన్ వద్ద ముంపు గ్రామాల ధర్నాకు వెళ్లినప్పుడు పోలీసులతో దెబ్బలు తినడమే కాకుండా, పోలీసులు తమను డీసీఎం వ్యాన్ లో ఇసిరి వేయడం జరిగినది. అప్పుడు కూడా ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండి పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీ తమ జీవితం, తన ఊపిరిగా భావించి మళ్లీ అధికారం కోసం పాదయాత్ర మొదలుపెట్టిన రాహుల్ గాంధీతో కూడా పాదయాత్ర చేసిన ఘనత పసుల వె%శీ%కటి . తనపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 24 కేసులు నమోదు కావడం జరిగినది. ప్రస్తుత నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,డిసిసి అధ్యక్షులుగా పనిచేసినన్ని రోజులు తమ వెంట నడిచి ఇటు కాంగ్రెస్ పార్టీ, అటు కవ్వంపల్లి సత్యనారాయణ



ఎమ్మెల్యే గెలుపు పొందడానికి అహర్నిశలు శ్రమిస్తూ ఒకానొక సందర్భంలో తాను కేసుల పాలు ,జైలు పాలు ఐన సందర్భాలు కూడా ఉన్నాయి. కావున ఒక నిక్కర్సైన కాంగ్రెస్ కార్యకర్తగా పని చేసిన నాయకుడిని అధిష్టానం గుర్తించకపోవడం చాలా బాధాకరం. అగ్రవర్ణ కులాలకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. చిన్న చితక కులాలపై తక్కువ ప్రాధాన్యత చూపించడానికి కారణం ఏమిటీ?, అగ్రవర్ణ కులాలకు చెందిన వారే నాయకులుగా చెలామణి అవుతూ వారే ఎదగాల?. చిన్న కులాల వారిని నిత్యం జండా మోసే బానిసలుగానే ఉండాలా?.వీరు ఉన్నత పదవులు పొందుతూ, ఎందుకు నాయకులుగా ఎదగకూడదు?.పార్టీలోని ప్రతి చిన్న కులానికి చెందిన కార్యకర్తలది ఇదే ఆవేదన.! కావున అగ్రవర్ణ కులాలకు పెద్ద పీట వేసి వారికి ప్రాధాన్యత ఇచ్చి తక్కువ కులాల వారిని పట్టించుకోవడం వలన తగిన మూల్యమే చెల్లించుకున్నది కావున ఆ ప్రభుత్వం చేసిన పొరపాటు ప్రభుత్వంలో జరగకుండా చూసి అట్టడుగు వర్గాల నాయకులను కార్యకర్తలను గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి నామినేటెడ్ పదవులతో పాటు వివిధ పదవులను ఇచ్చి వారికి అండగా నిలబడాలి.

%ళ12/13, 4:49్రావీరి% శ్రీను జక్కుల: కాంగ్రెస్ పార్టీలో అలుపెరుగని కార్యకర్త పసుల వెంకన్న రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం, పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన ఒక దళిత కుటుంబంలో పుట్టి, విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ పై ఉన్న ఇష్టంతో యువజన నాయకుడిగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి ఒకప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో పాదయాత్ర సైతం చేసిన నాయకుడు పసుల వెంకటి. ఒకానొక సమయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేరెళ్ల నియోజకవర్గం నుండి2004 లో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి టిక్కెట్ ఆశించిన సందర్భంలో కొన్ని పరిణామాల మధ్య తనకు టిక్కెట్ రాలేదు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు తనదైన శైలిలో పార్టీకి సేవలు అందించి పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత అప్పటి నేరెళ్ల ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య ఆధ్వర్యంలో నర్మలనుండి హైదరాబాద్ సచివాలయం వరకు పాదయాత్రలో పాల్గొనడం జరిగింది అప్పటి మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆరేపల్లి మోహన్ హయాంలో ఆయనతో కలిసి పనిచేయడం జరిగినది. అంతేకాకుండా ఆ సమయంలో అనేక ప్రభుత్వ పథకాలపై అవగాహన ప్రజలకు కల్పించి ప్రజల్లోనికి తీసుకు పోయినారు. ఆ తర్వాతకాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి పిరికెడు మంది కార్యకర్తలు ఉన్నప్పటికీ, ఎక్కడ కూడా తమ ఆత్మ సైర్యం కోల్పోకుండా ధైర్యంగా నిలబడి అనేక ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు తెలుపుతూ ముందుకు సాగుతూ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ తన ప్రయాణాన్ని కొనసాగించినాడు. ఈ క్రమంలో 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎక్కడ కూడా వెనుకడుగు వేసి భయపడిన సందర్భాలు లేకుండా, పార్టీలో తక్కువ మంది కార్యకర్తలు ఉన్నా కూడా హుందాగా ఉంటూ, అప్పటి స్థానిక ఎమ్మెల్యేను కూడా ఎదిరించి పోరాడిన నాయకుడు పసుల వెంకటి. ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ సిరిసిల్ల జిల్లాలో చేపట్టిన పాదయాత్రలో కూడా పాల్గొని ఆయనకు సహకరించడం జరిగినది. ప్రస్తుత ముఖ్యమంత్రి పాదయాత్రలో కూడా పాల్గొనడం జరిగింది అంతేకాకుండా వేములవాడ కమాన్ వద్ద ముంపు గ్రామాల ధర్నాకు వెళ్లినప్పుడు పోలీసులతో దెబ్బలు తినడమే కాకుండా, పోలీసులు తమను డీసీఎం వ్యాన్ లో ఇసిరి వేయడం జరిగినది. అప్పుడు కూడా ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండి పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీ తమ జీవితం, తన ఊపిరిగా భావించి మళ్లీ అధికారం కోసం పాదయాత్ర మొదలుపెట్టిన రాహుల్ గాంధీతో కూడా పాదయాత్ర చేసిన ఘనత పసుల వె%శీ%కటి . తనపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 24 కేసులు నమోదు కావడం జరిగినది. ప్రస్తుత నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,డిసిసి అధ్యక్షులుగా పనిచేసినన్ని రోజులు తమ వెంట నడిచి ఇటు కాంగ్రెస్ పార్టీ, అటు కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే గెలుపు పొందడానికి అహర్నిశలు శ్రమిస్తూ ఒకానొక సందర్భంలో తాను కేసుల పాలు ,జైలు పాలు ఐన సందర్భాలు కూడా ఉన్నాయి. కావున ఒక నిక్కర్సైన కాంగ్రెస్ కార్యకర్తగా పని చేసిన నాయకుడిని అధిష్టానం గుర్తించకపోవడం చాలా బాధాకరం. అగ్రవర్ణ కులాలకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. చిన్న చితక కులాలపై తక్కువ ప్రాధాన్యత చూపించడానికి కారణం ఏమిటీ?, అగ్రవర్ణ కులాలకు చెందిన వారే నాయకులుగా చెలామణి అవుతూ వారే ఎదగాల?. చిన్న కులాల వారిని నిత్యం జండా మోసే బానిసలుగానే ఉండాలా?.వీరు ఉన్నత పదవులు పొందుతూ, ఎందుకు నాయకులుగా ఎదగకూడదు?.పార్టీలోని ప్రతి చిన్న కులానికి చెందిన కార్యకర్తలది ఇదే ఆవేదన.! కావున అగ్రవర్ణ కులాలకు పెద్ద పీట వేసి వారికి ప్రాధాన్యత ఇచ్చి తక్కువ కులాల వారిని పట్టించుకోవడం వలన తగిన మూల్యమే చెల్లించుకున్నది కావున ఆ ప్రభుత్వం చేసిన పొరపాటు ప్రభుత్వంలో జరగకుండా చూసి అట్టడుగు వర్గాల నాయకులను కార్యకర్తలను గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి నామినేటెడ్ పదవులతో పాటు వివిధ పదవులను ఇచ్చి వారికి అండగా నిలబడాలి.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ



హైదరాబాద్, డిసెంబర్13వుదయం ప్రతినిధి ): లింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపి రెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప, నెహ్రు నగర్, సైబర్ మెడోస్ కాలనీలలో శుక్రవారం ఒక కోటి 43 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సిసి రోడ్డు నిర్మాణ పనులను పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ రాగం నాగేంద్ర యాదవ్ తో కలిసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం వాళ్ళ అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని వారన్నారు. సుమారు మూడు కోట్ల 12 లక్షల రూపాయల విలువగల సిసి రోడ్ల నిర్మాణ పనులు శేర్లింగంపల్లి నియోజకవర్గంలో ప్రారంభించుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆయన తెలిపారు. ప్రతి కాలనీని అందంగా సౌకర్యవంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజవర్గంగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణం పై స్పందించని సెక్రెటరీ

- పంచాయతీలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనా
- పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకోరా
- జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తి కావస్తున్న పంచాయతీ అధికారులకు తెలవదా
- పంచాయతీలో ఏం జరుగుతుందో తెలుసుకునేది ఎవరు మరి ?



భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి ):విద్యానగర్ గ్రామపంచాయతీలో కేరాఫ్ అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. శుక్రవారం వుదయం లో ప్రచురితం ఆయన కథనానికి వివరణ కొరకు సెక్రటరీ కి ఫోన్ చేయగా ఏమి సమాధానం చెప్పలేక ఫోన్ ఎత్తకుండా ఉంటున్న సెక్రటరీ. దీనిని పట్టి అర్థమవుతుంది గ్రామపంచాయతీ మండల అధికారుల తీరు ఏ విధంగా ఉందో . పంచాయతీలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనా అనే సందేహం వ్యక్తం కాక తప్పదు. పర్యవేక్షణ ఉంటే జి ప్లస్ త్రీ కడుతున్న ఎవరి కళ్ళకు కనిపించలేదా కనిపించిన ఎవరు ఏమి చర్యలు ఎందుకు తీసుకోలేకపోయారు దీని వెనుక ఎవరున్నారు. ఏ నాయకులకు భయపడి పంచాయతీ మండలాధికారులు పంచాయతీలలో పర్యవేక్షించలేక పోతున్నారు. పంచాయతీలకు ఆదాయానికి గండి కొట్టాలని చూస్తున్న నాయకులు ఎవరు. వారి ఒత్తిడి తోటే ఇటువంటి అక్రమ నిర్మాణాలను చూచి చూడనట్లు అధికారులు వదిలేస్తున్నారా . పంచాయతీ ఆదాయాలకు గండి కొడుతున్న నాయకులని మండల పంచాయతీ అధికారులను జిల్లా అధికారులు ఒకసారి వీరిపై దృష్టి పెడితే బాగుంటుంది.ఎదేచ్ఛగా సాగుతున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు 1/70 ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి బహుళ అంతస్తుల నిర్మాణం అడ్డు అదుపు లేకుండా నిర్మిస్తున్నారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల రాంనగర్ ఏరియాలో ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతు బహుళ అంతస్తుల నిర్మాణం కొనసాగిస్తున్నారు. 1/70 యాక్ట్ చట్టం ప్రకారం బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టరాదని నిబంధనలు ఉన్నప్పటికీ, అవేమీ పట్టనట్లుగా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తూనే ఉన్నారు.

# జర్నలిస్ట్ అనిల్ కుమార్ ను సన్మానించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి.

కరీంనగర్,డిసెంబర్13(వుదయం ప్రతినిధి) టీయూజేడబ్ల్యూ జిల్లా ఈసీ తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (టీయూజెడబ్ల్యూ) కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన తిమ్మాపూర్ మండలానికి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ సిరిసిల్ల అనిల్ కుమార్ ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు.

శుక్రవారం మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ కు శాలువా కప్పి సన్మానించారు.ఈనెల 11వ తేదీన ఎల్ఎండీ కాలనీలో శ్రీ తాపాల లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం ఫంక్షన్ హాల్ లో జరిగిన యూనియన్ ఎన్నికల్లో అనిల్ కుమార్ జిల్లా ఈసీ మెంబర్ గా ఘన విజయం సాధించడంపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. తిమ్మాపూర్ మండలానికి చెందిన ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, కెమెరామెన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అనిల్ కుమార్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి



పాటుపడతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ బాధ్యులు,మండల విలేకరులతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యానికి ప్రాధాన్యత తిమ్మాపూర్ మండలవాసులలకు చేరువలో 108 అంబులెన్స్ సేవలు



కరీంనగర్,డిసెంబర్13(వుదయం ప్రతినిధి)రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండల ప్రజలకు 108 అంబులెన్స్ సేవలు చేరువయ్యాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన అంబులెన్స్ వాహనానికి ఎమ్మెల్యే పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా 250 నూతన అంబులెన్స్ వాహనాలను సమకూర్చిందన్నారు. అందులో భాగంగానే తిమ్మాపూర్ మండలానికి కూడా నూతన అంబులెన్స్ రావడం, ఈ వాహనంలో అన్ని రకాల అధునాతన సదుపాయాలు కలిగి ఉండటం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండే అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అత్యవసర పరిస్థితులల్లో అందించే అంబులెన్స్ సేవలు రోగి ప్రాణాన్ని నిలుపుతాయన్నారు. అవసరమైనప్పుడు మాత్రమే 108 కు ఫోన్ చేయాలే తప్పా ఆకతాయి పనుల కోసం మాత్రం కాల్ చెయొద్దన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి 10 లక్షల వరకు పొందగలిగే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, వైద్యులు డాక్టర్ అరుణ, డాక్టర్ కిరణ్, డాక్టర్ సాహితి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ నగునూరి శ్రీనివాస్, బుర్ర వంశీ,తాళ్ల కిరణ్, దొనపాటి మధుసూదన్ రెడ్డి, ఎన్.మహేశ్, చిలుకూరు అనిల్, పైడిపల్లి స్వామి తోపాటు అంబులెన్స్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కథలాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం...

## రైతు రాజ్యం అంటూనే రైతుల చేతులకు బేడీలా...

## భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి



కోరుట్ల డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం కథలాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దానం చేశారు రైతుల సమస్యల పరిష్కారంలో రైతులను ఇబ్బంది పెడుతున్న సందర్భంగా గురువారం లగిచర్లలో రైతును బేడీలు వేసి తీసుకువచ్చిన ఘటన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని కథలాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం చేశారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మిర్చి రైతులకు బేడీలు వేసిన ఘనత భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వానికి దక్కగా నేడు గుండెపోటు వచ్చిన హిరియానాయక్ అనే గిరిజన రైతుకు బేడీలు వేసి హాస్పిటల్ కు తీసుకు పోవడం చాలా దురదృష్టకరం ఈ దుశ్చర్యను భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా తీవ్రంగా ఖండిస్తుందన్నారు రైతులకు అనేక హామీలు ఇచ్చి మర్చిపోయిన కాంగ్రెస్ ను రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిస్తారని రైతులకు జరిగిన నష్టానికి నష్టపరిహారం ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని అదేవిధంగా రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షుడు కంటే సత్యనారాయణ బిజెపి సీనియర్ నాయకులు మండల ఇంచార్జ్ నారాయణరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు భద్రి సత్యం మల్యాల మారుతి మహేష్ ప్రతాప్ శాంతారామ్ అద్వానీ ప్రమోద్ భూమేష్ మహేష్ శ్రీకాంత్ రాజం నరేష్ సాయి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన చేసిన బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి డిసెంబర్ 13( వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వెనుక సైడ్ కల ఖాళీ స్థలంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం నూతనంగా నిర్మిస్తున్న సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, మాజీ సర్పంచ్ గారేనర్సయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పోగులకొండ వేణు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కనీస వేతనాల సలహా మండల సభ్యులుగా యారం పిచ్చిరెడ్డి

బూర్గంపహాడ్ డిసెంబర్13(వుదయం ప్రతినిధి): బూర్గంపాడు మండలంలో శుక్రవారం ఉదయం ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.విలేకరుల సమావేశంలో యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ...గత 28 సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడుతున్న నన్ను గుర్తుపెట్టుకుని తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లుకి, ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి కి, కనీస వేతనాల సలహా మండలి అధ్యక్షుడు జన ప్రసాద్ కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను పట్టించుకోలేదని కనీసం ఒక్క జీవో కూడా విడుదల చేయకుండా వాళ్ళకి అన్యాయం చేసిందని, కాంగ్రెస్ గవర్నమెంట్ లో మూడుసార్లు జీవో పెంచి కార్మికులకు అండగా నిలిచిందని మరొకసారి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీతోనే మళ్లీ జీవో సాధ్యపడుతుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో 9 ఏళ్ల వరకు కనీస వేతనాల సలహా మండలి కమిటీని వేయలేదని కానీ కాంగ్రెస్ గవర్నమెంట్ తొలి ఏడాదిలోని కమిటీని వేసి జీవో విడుదల చేయడం సిద్ధంగా ఉందని అన్నారు. నా ఈ నీ నియామకాన్ని చాలెంజిగా తీసుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంట్రాక్ట్ కార్మికుల చిరకాల వాంఛ అయిన ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు, జీతాల పెరుగుదలపై సాధ్యమైనంత జీవోలు తీసుకురావడానికి ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ అధ్యక్షులు గోనే రామారావు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీ మారం వెంకటేశ్వర్ రెడ్డి, ఐ ఎన్ టి సి భద్రాద్రి కొత్తగూడెం యూత్ జిల్లా అధ్యక్షులు శ్రీ పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎం ఆర్ ఎస్ బి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె





దమ్మపేట డిసెంబర్13(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండలంజమేదార్ బంజర గ్రామంలోగల అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులుజారె ఆదినారాయణ ఈ కార్యక్రమ సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించి ప్రభుత్వం ఉచితంగా అందించిన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ కేంద్రాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు గుడ్డు పాలు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు

ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పిడి, లేని నా, సిడిపిఓ , హేమ సత్య, అంగనవాడి సూపర్వైజర్లు ,ఆశ వర్కర్ లు అంగన్వాడి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పెరట్లో గంజాయి పెంపకం చేస్తున్న వ్యక్తి అరెస్ట్



వరంగల్, డిసెంబర్ 13,వుదయం ప్రతినిధి:సులభంగా డబ్బు డబ్బు సంపాదన కోసం ఇంటి వాకిట్లో సిరిమల్లె చెట్టు అనే తరహాలో ఒక వ్యక్తి తన ఇంటి పెరట్లో గంజాయి మొక్కల పెంపకం చేపట్టిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు . వివరాల్లోకి వెళ్ళితే సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో లోని శాయంపేట ప్రాంతంలో నివాసం వుంటున్న అట్ల వెంకట నర్సయ్య (72), వ్యవసాయంకూలీగా పనిచేస్తూనే మరింత సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు.ఇందుకోసం వెంకట నర్సయ్య తన ఇంటి పెరట్లో ఐదు అడుగుల గంజాయి మొక్కలు పెంపకం చేపట్టి వాటిలో కొన్ని మొక్కలను ఎండబెట్టి విక్రయించేందుకు సిద్ధమైనాడు.గంజాయి మొక్కలను పెంచుతున్నా సమాచారం డ్రగ్స్ కంట్రోల్ టీం కు రావడంతో ఇన్స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివ కేశవులు గంజాయి పెంపకం చేస్తున్న ఇంటిలో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ బృందం తనిఖీ చేయడంతో ఇంటి పెరట్లో గంజాయి మొక్కను గుర్తించి,సదరు మొక్కలను పెంపకం చేపట్టిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని సుబేదారి పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి పై పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ తనిఖీల్లో ఆర్. ఎస్.ఐలు పూర్ణ, మనోజ్,నాగరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి):మండలం కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోగేల్లి సంపత్ రావు కుమారుడు శశిధర్ రావు – చరణ్య వివాహ రిసెప్షన్ ఉప్పరపల్లి కల్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్లో వివాహ వేడుకలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో మండల ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాలరావు, మాజీ జెడ్పిటిసి రంగ కుమార్ గౌడ్ , జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్రావు, కర్ర రవీందర్ రెడ్డి, పూస మధు, ఎండి నహీం, సంకినేని ఎల్ల స్వామి, ఎండి అశ్రఫ్ పాష, చందు రాము, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం గ్రూప్ -2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి...

## జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

## పరీక్షల నిర్వహణపై అధికారులు సిబ్బందికి శిక్షణ...

## ఉదయం 9 గంటల 30 నిమిషాల తరువాత అనుమతి లేదు...

## మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల తరువాత అనుమతి లేదు...

## మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు...



కోరుట్ల డిసెంబర్ 13 (వుదయం ప్రతినిధి) ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లాలోని అన్ని కేంద్రాల్లో గ్రూప్ –2 నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదేశించారు గ్రూప్ –2 పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అబ్జర్వర్స్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ చీఫ్ సూపర్ ఇండెంట్స్ ఫ్లయింగ్ స్క్వాడ్ లోకల్ రూట్ ఆఫీసర్లకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు పరీక్ష కేంద్రంలో నిర్వర్తించాల్సిన విధులపై వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం టీజీ పీఎస్సీ ఆదేశాల మేరకు జిల్లాలో 15 12-% m 2024 ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల 30 నిమిషాల వరకు 16 12 2024 సోమవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు పరీక్షకు మొత్తం 10907 మంది పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని స్పష్టం చేశారు జిల్లాలో 35 కేంద్రాలు.. ఉదయం 9 గంటల 30 నిమిషాల తరువాత మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల తరువాత అభ్యర్థులకు మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు జిల్లాలోని జగిత్యాల కోరుట్ల మెట్ పెల్లి జేఎన్టీయూ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు మొత్తం అబ్జర్వర్స్ 35 డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 35 చీఫ్ సూపర్ ఇండెంట్స్ 35 ఉన్నట్లు పేర్కొన్నారు ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు పరిశుభ్రత పనులు చేయించాలని పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒక రోజు ముందే తమ పరీక్ష కేంద్ర చిరునామా సరి చూసుకోవాలని పేర్కొన్నారు బయో మెట్రిక్ అటెండెన్స్ ఉన్నందున అభ్యర్థులు పరీక్ష రోజు నిర్దేశించిన సమయాన్ని కంటే ముందే చేరుకోవాలని సూచించారు అభ్యర్థులు తమ గుర్తింపు కార్డులు మినహా ఏమీ వెంట తీసుకురావద్దని పేర్కొన్నారు ఈశిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఎగ్జామ్ సెంటర్ చీఫ్ సూపర్డెంట్లు ఆర్సీఓ జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి

## కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి



కల్వకుర్తి డిసెంబర్ 13 (వుద యం ప్రతినిధి) పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా కల్పిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు పెద్దాపూర్ గ్రామానికి చెందిన నింట బాలయ్య కు మంజూరైన 60 వేల రూపాయల ముఖ్యమంత్రి స్థాయిని చెక్కులు హిమబిందు సాగరిక 60 వేల రూపాయలు, చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు కల్వకుర్తి పట్టణంలోని క్యాంప్ ఆఫీస్ లో శుక్రవారం ఎమ్మెల్యే అంద చేశారు కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశముల కృష్ణ, గ్రామస్తులు అనిల్ కుమార్, ఆంజనేయులు, నిన్న శ్రీను, దశరథం, పుల్లయ్య పదవులు తదితరున్నారు


# మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

## కొనుగోలు కేంద్రాలలో సరైన వసంతులు ఏర్పాటు చేయాలి



సంగెం డిసెంబర్13(వుదయం ప్రతినిధి): మండలంలోని చింతలపల్లి గ్రామంలోని ఐకెపి కొనుగోలు సెంటర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో శుక్రవారం అఖిలాభారత కిసాన్ ఫెడరేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో రైతుల వద్దకు వెళ్లి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత పె డరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎండీ. ఇస్మాయిల్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో సరైన వసంతులు లేక రైతులకు పర్దాలు లేక సరైన టైమ్ కు కాంటాలు కాక ఒక బస్తకు 42 కిలోల నర కాంటాలు పెడుతూ ఐకెపి సెంటర్ వాళ్లు రైస్ మిల్లులతో ఒప్పందం చేసుకొని రైతుల ధాన్యాన్ని నిల్వ దోపిడీ చేస్తున్నారు. రైతుల వద్దనుండే హమాలీల డబ్బులు వసూలు చేస్తూ రైతులకు ఎలాంటి సౌకర్యం లేకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ కాంటలు అయిన వెంటనే రైతులందరికీ పట్టి ఇవ్వకుండా రైతుల ధాన్యం సెంటర్ కు ఆ ధాన్యం బస్తాలు ఎన్ని ఆ ధాన్యానికి డబ్బులు మొత్తం ఎంత వస్తాయి ఎలాంటి ఆధారాలు రైతుకు ఇవ్వకుండా సెంటర్ వాళ్లు కొనుగోలు కేంద్రాలు రైతులను మోసం చేస్తున్నాయి దాన్యం రైస్ చేరిన తర్వాత రైస్ మిల్లర్లు తాలూతరు అనే పేరుతోనే తీసేసిన తర్వాత రైతుకు అప్పుడు ధాన్యం పట్టీలు ఇస్తున్నారు ఇందులో రైతులను నిలువుగా దోపిడీ చేస్తున్నారు ఇటు కొనుగోలు సెంటర్ వాళ్ళు రైస్ మిల్లర్లు కొమ్ముకై రైతులు పండించిన పంటను వరి ధాన్యాన్ని నిలుపుగా దోపిడీ చేసుకుంటున్నారు పై అధికారులు వెంటనే స్పందించి ఈ దోపిడిని అరికట్టి రైతాంగాన్ని కాపాడి కొనుగోలు సెంటర్లో రైతులకు ధాన్యంకు సరిపడా పరదాలు అందించి అమాలి ఖర్చులను ఇవ్వకుండా రద్దుచేసి రైతుల వద్ద నుండి రైతులకు న్యాయం చేయగలరని ఈ సందర్భంగా అధికారులను కోరుచున్నాము ప్రతి కొనుగోలు సెంటర్లో చేతివాటకాలు బాగా జరుగుతున్నాయి ఈ చేతివాడను తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకొని వెంటనే రైతులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతున్నది లేనిపక్షంలో రైతులను సమీకరించి కొనుగోలు సెంటర్లో ఆందోళనలు చేపడతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గోనే రామచందర్, రైతు సంఘం మండల కన్వీనర్ రౌతు శ్రీనివాస్, జక్కా అశోక్ సోమిరెడ్డి రవి ఐలన్న ఎనబోతుల సాంబయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్



## ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

### కేంద్రానికి రూ.62వేల కోట్ల డివిడెండ్



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు మొండి బాకీల నియంత్రణలో మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి ప్రభుత్వ రంగ బ్యాంక్ (పిఎస్‌బి)ల స్థూల నిరర్థక ఆస్తులు 3.12 శాతానికి దిగివచ్చాయని పేర్కొంది. 2018 మార్చి నాటికి జిఎన్‌పిఎ ఏకంగా 14.98 శాతంగా ఉందని వెల్లడించింది. ఎన్‌పిఎల గుర్తింపు, రీక్యాపిటలైజేషన్, రిజల్యూషన్, సంస్కరణలు తదితర కీలకమైన నాలుగు ప్రభుత్వ చర్యల వల్ల ఎన్‌పిఎలు తగ్గాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. ఎన్‌పిఎల పరిష్కారానికి 2015 నుంచి చేపట్టిన సంస్కరణలు బ్యాంక్‌ల పారుబకాయిల తగ్గుదలకు దోహదం చేశాయని పేర్కొంది. మరోవైపు బ్యాంక్‌ల మూలధన నిష్పత్తి 393 బేసిస్ పాయింట్లు పెరిగి 15.43 శాతానికి పెరిగింది. ఇది 2015 మార్చి నాటికి 11.45 శాతంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పిఎస్‌బిలు రూ.1.41 లక్షల కోట్ల నికర లాభాలు సాధించాయి. ఇంతక్రితం 2022-23లో రూ.1.05 లక్షల కోట్ల లాభాలను నమోదు చేశాయి. 2024-25 ప్రథమార్థంలో రూ.0.86 లక్షల కోట్ల నికర లాభాలు ప్రకటించాయి. గడిచిన మూడు సంవత్సరాల్లో పిఎస్‌బిలు రూ.61,964 కోట్ల డివిడెండ్‌ను అందించాయి. "దేశంలోని ప్రతీ మూలకు ఆర్థిక సాధికారతను చేర్చడానికి పిఎస్‌బిలు తమ దృష్టిని కొనసాగిస్తున్నాయి. వాటి మూలధన సామర్థ్యం మెరుగుపడింది. మొండి బాకీలు తగ్గడంతో.. ఆస్తులు మెరుగుపడుతున్నాయి. ప్రభుత్వం పైనా ఆధారపడకుండా మార్కెట్ల నుంచి మూలధనాన్ని సమకూర్చుకుంటున్నాయి." అని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశంలో 54 కోట్ల జన్ ధన్ యోజన ఖాతాలు తెరువబడ్డాయని.. అదే విధంగా 52 కోట్ల సెక్యూరిటీ రహిత రుణాలను జారీ చేశామన్నారు. పిఎం ముద్ర, స్టాండ్ అప్ ఇండియా, పిఎం స్వనిధి, పిఎం విశ్వకర్మ పథకాల్లో అధిక రుణాలు జారీ చేశామన్నారు. దేశంలోని వాణిజ్య బ్యాంక్‌ల్లో 2014 నాటికి రూ.61 లక్షల కోట్లుగా ఉన్న రుణాల జారీ.. 2024 మార్చి ముగింపు నాటికి రూ.175 లక్షల కోట్లకు చేరింది. 2014 నాటికి దేశంలో 1,17,990 బ్యాంక్ శాఖలు ఉండగా.. 2024 సెప్టెంబర్ నాటికి 1,60,501 శాఖలకు పెరిగాయి. ఇందులో 1,00,686 శాఖలు గ్రామీణ, చిన్న పట్టణాల్లో ఉన్నాయి.



## ఎలన్ మస్క్ సంపదకు ట్రంప్ కార్డ్

వాషింగ్టన్ : టెస్లా అధినేత ఎలన్ మస్క్ సంపద ఆయన స్పేస్ ఎక్స్ కంపెనీ రాకెట్ల కంటే వేగంగా దూసుకుపోతోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలుపొందిన తర్వాత హద్దులు లేకుండా ఎగిసింది. గడిచిన రెండేళ్లలోనే రెట్టింపు అయ్యింది. వ్యక్తిగత సంపద పరంగా మస్క్ ఏకంగా 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు. భారత కరెన్సీలో ఇది దాదాపు రూ.33 లక్షల కోట్లు. తన స్పేస్‌ఎక్స్‌లోని అంతర్గత వాటా విక్రయంతో మస్క్ సంపద దాదాపు 50 బిలియన్ డాలర్లు పెరిగింది. దీంతో ఆయన మొత్తం నికర విలువ 439.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రపంచంలో ఇప్పటి వరకు ఎవరూ కూడా 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిన దాఖలాలు లేవు. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగవుకు పడిపోయింది. కాగా.. ఇటీవలే జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌నకు మస్క్ మద్దతునివ్వడంతో ఆ తర్వాత టెస్లా షేర్లు ఏకంగా 65 శాతం పెరగడం విశేషం.

## అత్యాధునిక ఎవి ఉత్పత్తుల ఆవిష్కరణ

సమావేశాల నిర్వహణలో అత్యాధునిక ఆడియో, వీడియో టెక్నాలజీ ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రముఖ ఆడియో టెక్నాలజీలో గ్లోబల్ లీడర్ అయిన సెన్‌హైజర్, వీడియో కాన్ఫరెన్సింగ్ సొల్యూషన్స్ సంస్థ క్రెస్టాన్ సంస్థలు సంయుక్తంగా ప్రకటించాయి. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సెన్‌హైజర్ ఇండియా సేల్స్ డైరెక్టర్ నవీన్ శ్రీధరా,
క్రెస్టోన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గగన్ వర్మ మాట్లాడుతూ.. భారత్‌లో ఆడియో, వీడియో పరిశ్రమ 30-40 శాతం వృద్ధిని నమోదు చేస్తుందన్నారు. సెన్‌హైజర్ టీమ్‌కనెక్ట్ ఫ్యామిలీలో భాగంగా ట్రూ వాయిస్‌లిఫ్ట్ సొల్యూషన్‌లను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రొఫెషనల్ సెట్టింగ్‌లలో మెరుగైన కమ్యూనికేషన్ కోసం ఇవి దోహదం చేయనున్నాయన్నారు. అదనపు మైక్రోఫోన్‌ల అవసరం లేకుండా గది అంతటా స్పష్టమైన ఆడియోను అందిస్తాయన్నారు.

## నేటి శక్తి పొదుపు రేపటి భవితకు భరోసా

భారత కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 14 డిసెంబర్ రోజున "జాతీయ శక్తి పొదుపు దినం (నేషనల్ ఎనర్జీ కన్‌జర్వేషన్ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. దేశాభివృద్ధిలో శక్తి వనరుల పాత్ర అనిర్వచనీయం. దేశ ప్రగతిని కొలిచే ప్రమాణంగా తలసరి శక్తి వినియోగాన్ని తీసుకుంటారు. వివిధ కేంద్రాల్లో ఉత్పత్తి అవుతున్న శక్తిని ఆదా చేస్తూ, అవసరం మేరకు మాత్రమే విడుదల చేస్తూ, దేశాభివృద్ధికి బాటలు వేయడానికి 2002లో భారత ప్రభుత్వం "బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిసియెన్సీ" అనే సంస్థను నెలకొల్పడం జరిగింది. ఉత్పత్తి అవుతున్న శక్తిలో ప్రసార నష్టాలు, పంపిణీ నష్టాలను తగ్గిస్తూ ప్రతి ఒక్కరు బాధ్యతగా శక్తి వినియోగాన్ని విచక్షణతో చేయాల్సిన సమయం ఆసన్నమైనది.

శక్తి వినియోగంలో భారతం:

ప్రపంచ దేశాల్లో చైనా, అమెరికా తర్వాత మూడవ అతి పెద్ద శక్తి వినియోగ దేశంగా భారత్‌కు పేరు ఉంది. 2023-24 వివరాల ప్రకారం భారత్‌లో తలసరి విద్యుత్తు ఉత్పత్తి 1,395 కెడబ్ల్యూహెచ్‌గా నమోదు అయ్యింది. ఇందులో 43 శాతం వరకు హైడ్రో పవర్ ఉత్పత్తి అవుతున్నది. అత్యధిక తలసరి విద్యుత్తు వినియోగ దేశాల జాబితాలో 53,929 కెడబ్ల్యూహెచ్‌తో ఐస్‌ల్యాండ్ ప్రథమ స్థానంలో ఉండగా నార్వే (28,056 కెడబ్ల్యూహెచ్), కువైట్ (21,076 కెడబ్ల్యూహెచ్), ఖతార్ (20,023 కెడబ్ల్యూహెచ్), యూఏఈ (17,342 కెడబ్ల్యూహెచ్) లాంటి దేశాలు జాబితా తొలి స్థానాలను దక్కించుకున్నాయి. 2023 వివరాల ప్రకారం భారత దేశంలో తలసరి ఎనర్జీ వినియోగం 985 కెడబ్ల్యూహెచ్ నమోదైనది. ఒక సాధారణ భారతీయ కుటుంబంలో వినియోగించే విద్యుత్‌లో 30 శాతం వరకు వృధా కావడం సోచనీయమే కాదు ఆక్షేపణీయం కూడా.

సుస్థిర శక్తికి ప్రతి యూనిట్ పొదుపు ముఖ్యమే:

జాతీయ శక్తి పొదుపు దినం-2024 థీమ్‌గా "సుస్థిర శక్తి : ప్రతి వాట్ ముఖ్యమే" అను అంశాన్ని తీసుకున్నారు. వ్యక్తులు, కుటుంబాలు, పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ సంస్థలు లాంటి అన్ని క్షేత్రాల్లో శక్తి పొదుపు విధానాలను పాటిస్తూ, సుస్థిర పొదుపు బాటన నడవాలి, ఉత్పాదకత పెంచాలి. శక్తిని పొదుపు చేయడం అంటే ఉత్పత్తి చేయినట్లే అని ప్రచారం చేయాలి. శక్తి వినియోగం తగ్గితే పర్యావరణ పరిరక్షణకు ఊతం ఇచ్చినట్లే అని నమ్మాలి. రేపటి ప్రకాశవంతమైన సమాజానికి నేటి శక్తి పొదుపు ఆధారం అని తెలపాలి. శక్తి ఉత్పత్తి, వినియోగాలను తగ్గిస్తే భూమండలం నివాసయోగ్యంగా తయారు అవుతుంది.

శక్తి లేనిదే ప్రపంచం అంతా చీకటే. శక్తి లేనిదే ఒక్క క్షణం కూడా గడవదు. మనల్ని నడిపిస్తున్నది శక్తి మాత్రమే. ఉత్పత్తి అవుతున్న శక్తిని సక్రమంగా, సమర్థవంతంగా వాడుకోవడం, అనవసర నష్టాలను అదుపు చేయడం మన కనీస కర్తవ్యం. అనవసర కార్యాలకు శక్తిని వాడుకోవడం, వృధా చేయడం నేర సమానమని గమనిస్తూ ప్రతి యూనిట్ విద్యుత్తును సక్రమంగా వినియోగించుకుంటూ రేపటి ప్రపంచానికి దారి దీపంగా నిలుద్దాం, విద్యుత్ కొరత లేని భారతాన్ని నిర్మిద్దాం.

## దూసుకుపోయిన భారతదేశ రియల్ ఎస్టేట్ రంగం



రియల్ ఎస్టేట్ రంగంలో ఈ ఏడాది అన్ని రికార్డులు బద్దలు కానున్నాయి. ఇప్పుడు డిసెంబర్ నెలలో దాదాపు నగం రోజులే మిగిలి ఉంది. భారతదేశ రియల్ ఎస్టేట్ రంగం 2024లో బలమైన డిమాండ్, విభిన్న వృద్ధి, పెట్టుబడిదారులకు మంచి లాభాలు చేకూర్చింది. ఈ సంవత్సరం ఒక మైలురాయి సంవత్సరంగా సెట్ చేయబడింది. రికార్డ్-బ్రేకింగ్ ఆఫీస్ లీజులు, రెసిడెన్షియల్ సేల్స్ రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. ముఖ్యమైన విదేశీ పెట్టుబడులు,
బహుళజాతి సంస్థల విస్తరణలు ఈ రంగం వృద్ధి సాధించాయని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ ఏడాది అన్ని రికార్డులు బద్దలు కానున్నాయి. ఇప్పుడు డిసెంబర్ నెలలో దాదాపు సగం రోజులే మిగిలి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో రియల్ ఎస్టేట్ రంగంలో ఏడాది చివరి నాటికి రూ.5.10 లక్షల కోట్ల విలువైన ఇళ్లు అమ్ముడవుతాయని అంచనా. నిపుణుల అభిప్రాయం ప్రకారం, భారతదేశ గృహాల మార్కెట్ చాలా బలమైన స్థితిలో ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మిగిలిన నెలల్లో కూడా ఇదే పరిస్థితి కనిపించవచ్చు. 2024లో దేశంలోని టాప్ 7 నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగం చాలా బలమైన స్థానంలో ఉందని నివేదికలు చెబుతున్నాయి. రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ జేఎల్‌ఎల్ ఇండియా నివేదిక ప్రకారం.. ప్రస్తుత సంవత్సరంలో దేశంలోని 7 ప్రధాన నివాస మార్కెట్లలో రూ. 5.0 లక్షల కోట్ల విలువైన 3.05 లక్షల ఇళ్లు విక్రయించబడతాయని అంచనా. ఈ ఏడు నగరాలు ఢిల్లీ-%చీజ=%, ముంబై, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, పూణె, హైదరాబాద్. 48.5 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.5,10,000 కోట్ల విలువైన 3,00,000 ఇళ్లను ఈ ఏడాది చివరి నాటికి విక్రయించే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ జేఎల్‌ఎల్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది.

## 'దత్త జయంతి'కి విస్తృత ఏర్పాట్లు

గోదావరీ తీరస్థ పుణ్యతీర్థ మైన ధర్మపురి క్షేత్రంలో దత్తాత్రేయ నవరాత్రి వేడుకల ముగింపు దినమైన శని వారం దత్త పౌర్ణమి ఉత్సవ నిర్వహణ కోసం విస్తృత ఏర్పాట్లు గావిస్తున్నారు. గోదావరి తీరంలో వెలసిన శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో త్రిమూర్తుల స్వరూపుడు, త్రిముఖ దేహుడు, దేవుడు అయిన దత్తాత్రేయ దివ్య మంగళ పాల రాతి విగ్రహం కలిగి, మిగుల మనోజ్ఞమయినదియై ఉంది. కృత, త్రేతా యుగాల్లో విష్ణుమూర్తి రాక్షస సంహారార్థం భువిపై అవతరించారు. అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞాన జ్యోతులను వెలిగించేవాడు గురువు. అలాంటి గురు స్వరూపానికి మూలం దత్తాత్రేయుడు, కలి యుగంలో మానవ జాతికి జ్ఞాన కాంతులను ప్రసరింప జేసేందుకు గురు రూపంలో దత్తాత్రేయుడు అవత రించిన దినమే మార్గశిర పౌర్ణమి అనగా 'దత్త పౌర్ణమి... అనసూయా, అత్రి మహామునికి జన్మించిన దత్తుని అవతారం మహిమాన్వితం. భగవంతుడే తనకు కుమారునిగా రావాలని అత్రి ముని తపమాచరించి, తత్ఫలితంగా భగవంతుని ప్రసన్నం చేసుకోవడం జరిగింది. అదే తరుణంలో అనసూయ పాతివ్రత్య మహత్యాన్ని లోకానికి చాటడానికి త్రిమూర్తులు భిక్షార్థులై ఆమె ఆశ్రమానికి విచ్చేస్తారు. వారిని పసిపాపలుగా మార్చి, తన స్తన్యములతో వారి కడుపులను నింపిన పరమ సాధ్వి అనసూయ మాతృ హృదయానికి సంతసించి, ప్రసన్నులైన ముల్లోకాధిపతులు ఏమి వరం కావాలో కోరుకొమ్మని వరమీయగా, త్రిమూర్తుల అంశతో తమకు పుత్రుని ప్రసాదించమని కోరిన అనసూయ కోరిక తీర్చేందుకు త్రిమూర్తుల ఆత్మజుడైన దత్తునకు దత్తుడు గురుమూర్తిగా, అవధూతగా అవతరించాడు. జన్మ కర్మ, గుణ, రూప, మాయ, నాశనాలు లేని సర్వాంత ర్యామియైన దత్తాత్రేయుని జన్మదిన వేడుకలను క్షేత్రంలో ఏటా సాంప్రదాయ రీతిలో నిర్వహించడం సత్సాంప్రదాయంగా వస్తున్నది. ఈ నేపథ్యంలో, గోదావరి తీరంలో వెలసి, విదర్భ రాజుకు దత్తాత్రేయ మహర్షి ధర్మమార్గాన్ని ఉపదే శించిన చారిత్రాత్మక స్థలంగా వాసి కెక్కిన క్షేత్రంలో ఘనంగా దత్త నవరాత్రి వేడుకలను నిర్వహి స్తున్నారు. మార్గ శిర పౌర్ణమి తిథి సందర్భంగా, దత్తాత్రేయ జన్మ తిథి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాలయ వంశ పారంపర్య అర్చకులు ద్వారం నిరంజన్, గురు ప్రసాద్, ప్రదీప్, ఆత్రేయ శర్మ, కశజ్జల



శేఖర్, బాలకృష్ణ, పనతుల వేంకట రమణ శర్మ, తాడూరి బలరామ శర్మ, బల్యపెల్లి ప్రసాద్, ప్రత్యేక అర్చనలు, పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దత్త జయంతిని పురస్కరించుకుని శని వారం ఉదయం పంచోపనిషత్ నమక చమక యుక్త రుగ్వేద పవమాన సూక్త మహన్యాస పూర్వక రుద్రాభిషేక పూజలు, సాయంత్రం 5:00 గంటల నుండి దివ్య దర్శనం రాత్రి 7:00 గంటలకు తొట్టి ఉత్సవం, 9:00 గంటలకు స్థానిక వేద పండితులచే వేద ఘోష, మహా మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణం, మహదా శీర్వచనం,10:00 గంటలకు సుప్రసిద్ధ పౌరాణికులు, సంస్కృతాంధ్ర పండితులచే గురుచరిత్ర పురాణ కాలక్షేపం గంటల నుండి భజన కార్యక్రమాలు ద్వారం వంశీకుల పర్యవేక్షణలో, అర్చకత్వంలో, భక్తజన భాగస్వామ్యంతో నిర్వహించ నున్నారు. అధిక సంఖ్యాకు లైన భక్తులు రాత్రంతా దేవాలయంలో భక్తి సంగీతాలు, భగవన్నామ స్మరణలతో జాగరణ చేయనున్నారు.

## అమెరికన్ ఎక్స్‌ప్రెస్ బెంగళూరు గురుగ్రామ్‌లలో పర్యావరణ, జీవవైవిధ్యం కోసం 'వసుంధర' కార్యక్రమం



న్యూఢిల్లీ, డిసెంబర్ 11, 2024: అమెరికన్ ఎక్స్‌ప్రెస్, సేఫ్ వాటర్ నెట్‌వర్క్‌తో భాగస్వామ్యంతో, బెంగళూరు గురుగ్రామ్‌లలో పర్యావరణ స్థిరత్వం, జీవవైవిధ్య పరిరక్షణ వాతావరణ స్థితిస్థాపకతను ప్రోత్సహించడానికి రూపొందించిన మూడేళ్ల కార్యక్రమం వసుంధర కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. వసుంధర యొక్క విజన్ ప్రాంతీయ ప్రభావం ఈ కార్యక్రమం రెండు నగరాల్లో నీటి వనరుల నిర్వహణ, సుస్థిర వ్యవసాయం, జీవవైవిధ్య పరిరక్షణ పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యతనిస్తుంది. బెంగళూరు: ఐవరఖండపుర సరస్సు చుట్టూ, స్థానిక నీటి లభ్యతను పెంచడానికి బాహ్య వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ప్రోగ్రామ్ వసుంధర 18-మిలియన్-లీటర్ వర్షపునీటి హార్వెస్టింగ్ నిర్మాణాన్ని నిర్మిస్తోంది. సంఘంలో స్థితిస్థాపకతను పెంపొందిస్తూ స్థానిక నీటి సవాళ్లను పరిష్కరించడంలో ఇది కీలకమైన దశ. అమెరికన్ ఎక్స్‌ప్రెస్, ఇండియా సీఈఓ, కంట్రీ మేనేజర్ సంజయ్ ఖన్నా మాట్లాడుతూ, "అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌లో, కమ్యూనిటీలు పర్యావరణంపై సానుకూల ప్రభావాన్ని సృష్టించడానికి మేము కట్టుబడి ఉన్నాము. గురుగ్రామ్: ఆరావళి ప్రాంతంలో, 15,000 చెట్లను నాటడం మరియు 10,000 హెక్టార్లలో భూమి పునరుద్ధరణతో సహా అటవీ నిర్మూలన పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ ప్రధానమైనది. ఈ చర్యలు గ్రీన్ కవర్‌ను పెంచుతాయి, జీవవైవిధ్యాన్ని పెంచుతాయి ప్రాంతం యొక్క వాతావరణ స్థితిస్థాపకత ప్రయత్నాలకు మద్దతు ఇస్తాయి. కర్బన ఉద్గారాలను తగ్గించడం పునరుత్పాదక శక్తిని ప్రోత్సహిస్తూ సౌరశక్తితో పనిచేసే పరిష్కారాలు కీలకమైన బహిరంగ ప్రదేశాలలో కూడా అమలు చేయబడతాయి. అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌లో కార్పొరేట్ సస్టైనబిలిటీ హెడ్ మాడ్జ థామస్ ఇలా వ్యాఖ్యానించారు, "వసుంధర అనేది స్థానిక నిశ్చితార్థం విద్య ద్వారా ఒత్తిడిలో ఉన్న నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి పర్యావరణ పురోగతిని సాధించడం. వ్యవసాయం పరిరక్షణలో చిన్న సూక్ష్మ పరిశ్రమలను ప్రారంభించడానికి 85 గ్రామాల నుండి దాదాపు వెయ్యి మంది మహిళలు శిక్షణ వనరులను పొందుతారు. సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ప్రోగ్రామ్‌లు భాగస్వామ్యాల వైస్ ప్రెసిడెంట్ పూనమ్ సేవక్ ఇలా పంచుకున్నారు, "అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌తో ప్రోగ్రామ్ వసుంధరను నడిపించడం మాకు గౌరవంగా ఉంది, ఇది సమాజ భాగస్వామ్యం మరియు పర్యావరణ పునరుద్ధరణలో పాతుకుపోయింది.

# జాతీయం – అంతర్జాతీయం

## కేరళ, తమిళనాడు పరస్పర సహకారం



వైకోమ్ : వ్యక్తుల ఆత్మగౌరవం కోసం పెరియార్ నిలబడితే, రాష్ట్రాలు.. వారి ఆత్మగౌరవం కోసం నిలబడాలని కాలం కోరుతోంది. కాలం కోరుకునే విధంగా కేరళ, తమిళనాడులు పరస్పర సహకారాన్ని ముందుకు తీసుకుపోతాయనడంలో సందేహం లేదు అని ఆయన అన్నారు. పెరియార్ స్మారక పునరుద్ధరణలో కూడా అదే స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనిపిస్తుందని, రానున్న కాలంలో రెండు రాష్ట్రాలు మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. పెరియార్ అలియాస్ ఈవి రామస్వామి నాయక్కర్ భారతదేశమంతటా సంఘ సంస్కర్తలలో ముందంజలో ఉన్నారు. శ్రీ నారాయణుడిని కేరళీయులందరూ గురువుగా పిలుచుకున్నట్టే, ఈవీఆర్‌ని తమిళులందరూ గౌరవంగా పెరియార్ అని పిలుస్తారు. వైకోమ్ మహాదేవ దేవాలయం చుట్టుపక్కల ఉన్న మార్గాల్లో నడవడానికి అవార్ల హక్కు కోసం జరిగిన సత్యాగ్రహంలో పెరియార్ కీలకపాత్ర పోషించారు. పెరియార్, ఇతర నాయకులు ఉద్యమ స్వేచ్ఛను నిరాకరించడాన్ని మలయాళీలకే కాదు, దేశ ప్రజల సమస్యగా భావించారు. ఏప్రిల్ 13, 1924న పెరియార్ వైకోమ్ సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. దాంతో వైకోంలో జనసముద్రం పోటెత్తింది. ట్రావెన్‌కోర్ పరిపాలన సూచనల మేరకు అతన్ని అరెస్టు చేసి ఆరుకుట్టి జైలులో ఉంచారు. విషయం తెలిసిన వెంటనే భార్య నాగమ్మ వైకోంకు వచ్చింది. మహిళల భాగస్వామ్యంతో సత్యాగ్రహం ప్రాముఖ్యతపై పెద్దఎత్తున ప్రచారం చేశారు. స్త్రీల వివాహ వయస్సును పెంచడం, భర్తను ఎంపిక చేసుకునేందుకు, విడాకులు తీసుకోవడానికి అనుమతించడం వంటివి పెరియార్ జోక్యంతో సాధించిన చారిత్రాత్మక విజయాలు. పెరియార్ యొక్క అన్ని నిశ్చితార్థాలలో నాగమ్మ సమానంగా పాల్గొనేవారు. ఆరుకుట్టి జైలు నుంచి విడుదలైన పెరియార్ మళ్లీ సత్యాగ్రహంలో చురుకుగా పాల్గొనడంతో ప్రభుత్వం ఆయనను బహిష్కరించింది.

పెరియార్ ట్రావెన్‌కోర్ పాలకుల ఆజ్ఞను ఉల్లంఘించడంతో ఆయనను మళ్లీ జైలులో పెట్టారు. ఆ తర్వాత రాజు వర్ధంతి సందర్భంగా పెరియార్ ఇతర సత్యాగ్రహులు విడుదలయ్యారు. ఈ విధంగా వైకోమ్ సత్యాగ్రహానికి పెరియార్ నిస్వార్థ నాయకత్వాన్ని అందించారని విజయన్ వివరించారు.

## ఇమ్రాన్ దంపతులపై కొత్త తోషఖానా కేసు



ఇస్లామాబాద్: కొత్త తోషాఖానా కేసులో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీపై కోర్టు అభియోగాలను మోపింది. ఇమ్రాన్ ఖాన్ పై కత్తిగట్టిన పాక్ ప్రభుత్వం ఆయనను శాశ్వతంగా జైలులో ఉంచేందుకు ఒక కేసు తరువాత మరో కేసు బనాయిస్తున్నది. ఇమ్రాన్ దంపతులపై దాఖలైన తోషఖానా కేసుల పరంపరలో ఇది మూడవది. మొత్తంగా బనాయించిన కేసుల్లో ఏడవది. గత సంవత్సరం మే9న నిరసనల సందర్భంగా ఆర్మీ జనరల్ హెడ్ క్వార్టర్స్‌పై దాడికి సంబంధించి పిటిఐ వ్యవస్థాపకుడు, ఇతర పార్టీ నాయకులపై అభియోగాలు మోపిన వారం రోజులకే ఈ కొత్త తోషఖానా కేసును తెరపైకి తెచ్చారు. గత ఏడాది ఆగస్టు5న ఇమ్రాన్‌ను అరెస్టు చేసినప్పటి నుండి ఆయనను జైలు నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు రానీయరాదన్న దాంతో వరుస కేసులు పెట్టారు. ఆర్మీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో ఇస్లామాబాద్ హైకోర్టు బెయిలు మంజూరు చేసినప్పటికీ ఇతర కేసుల్లో శిక్ష పడి అడియాలా జైలులోనే ఆయన ఉండాల్సి వచ్చింది. ఖరీదైన ఆభరణాలను అతి తక్కువ రేటుకు కొనుగోలు చేయడం ద్వారా అవినీతికి పాల్పడ్డారని ఇమ్రాన్‌పై మోపిన తాజా అభియోగం. ఈ కేసులో విచారణను ఇమ్రాన్ ఉంటున్న అడియాల జైలులోనే ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షారూఖ్ అర్జుమండ్ గురువారం నిర్వహించారు. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు ప్రస్తుతం బెయిలుపై ఉన్న ఇమ్రాన్ భార్య బుష్రా బీబీ తన న్యాయవాదితో కలసి హాజరయ్యారు. ప్రభుత్వం మోపిన తాజా అభియోగాలను ఇమ్రాన్, బుష్రా ఇరువురూ తోసిపుచ్చారు. దీనిపై వాంగ్మూలాలను నమోదు చేసేందుకు ఈ నెల 18న కోర్టుకు రావాల్సిందిగా సాక్షులకు కోర్టు సమన్లు జారీ చేసింది. ఇంతకుముందు 2023 మే10న మొదటి తోషఖానా కేసు ఆయనపై నమోదయింది. రెండవ తోషఖానా కేసు జనవరిలో నమోదయింది. ఫిబ్రవరిలో 19 కోట్ల పౌండ్ల అవినీతికి సంబంధించి మరో కేసు నమోదయింది. ఇటీవల సైనిక హెడ్ క్వార్టర్‌పై దాడి కేసు బనాయించారు. ఇమ్రాన్‌పై ఇంతకుముందు నమోదయిన రెండు తోషఖానా కేసులూ సస్పెండయ్యాయి.



## కొత్త వ్యాజ్యాలు స్వీకరించొద్దు సర్వేలు, మధ్యంతర ఆదేశాలు వద్దు

న్యూఢిల్లీ : ప్రార్థనా స్థలాల యాజమాన్యం, హక్కులను సవాలు చేస్తూ దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించవద్దని సుప్రీంకోర్టు గురువారం దేశంలోని న్యాయస్థానాలన్నింటినీ ఆదేశించింది. ‘తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకూ కొత్తగా వ్యాజ్యాలు నమోదు చేయవద్దు. ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దు. ఇప్పటికే పెండింగులో ఉన్న పిటిషన్లకు సంబంధించి మధ్యంతర ఉత్తర్వులు లేదా తుది ఆదేశాలు ఇవ్వకూడదు. సర్వేలు జరపాల్సిందిగా ఆదేశించకూడదు’ అని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు వారణాసిలోని జ్ఞానవాపి వివాదం, మధురలోని కృష్ణ జన్మభూమి వివాదం సహా పలు ప్రార్థనా స్థలాలకు కూడా వర్తిస్తాయి. ప్రార్థనా స్థలాల చట్టాన్ని సవాలు చేస్తూ దేశంలోని కనీసం పది కోర్టుల్లో వ్యాజ్యాలు పెండింగులో ఉన్నాయని కోర్టు దృష్టికి వచ్చింది. 1991వ సంవత్సరపు ప్రార్థనా స్థలాల చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పలు రిట్ పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలో జస్టిస్ సంజరు కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన త్రిసభ్య బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. ‘ఈ వ్యవహారాన్ని పరిశీలించాల్సి ఉంది. చట్టంలోని సెక్షన్ 3, సెక్షన్ 4ను పరిశీలించాలని మేము అంటుంటే ఇతర కోర్టులు ఎలా జోక్యం చేసుకుంటాయి? ఈ కేసు మా ఎదుట పెండింగులో ఉండగా, దానిని మేము పరిశీలిస్తున్న సమయంలో ఏ ఇతర కోర్టు అయినా దానిని చేపట్టడం సమంజసం, న్యాయసమ్మతం అవుతుందా?’ అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. చట్టం పరిధిని తాము పరిశీలిస్తున్నామని,

ఈ దశలో సర్వే నిర్వహించడం సహా ఎలాంటి తుది ఆదేశాలు జారీ చేయరాదని ఆయన స్పష్టం చేశారు. తదుపరి విచారణ తేదీ వరకూ మధ్యంతర లేదా తుది ఆదేశాలు జారీ చేయవద్దని నిర్దేశించారు. కొన్ని సూత్రాలను నిర్దేశిస్తూ ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు అమలులో ఉన్నప్పుడు సివిల్ కోర్టులు సుప్రీంకోర్టుతో పోటీ పడకూడదని విచారణ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ విశ్వనాథన్ వ్యాఖ్యానించారు. కాగా వివిధ కోర్టుల్లో పెండింగులో ఉన్న 18 కేసుల విచారణ సుప్రీంకోర్టు ఆదేశాలతో నిలిచిపోతుంది.

## 12 మంది మావోయిస్టుల కాల్చివేత

చర్ల : ఛత్తీస్‌గఢ్ అబుజ్‌మడ్ అడవులు మరోసారి రక్తసిక్తమయ్యాయి. అటు దంతేవాడ జిల్లా ఇటు బీజాపూర్ జిల్లా సరిహద్దులోని అబుజ్‌మడ్ దండకారణ్యం రేఖ వాయ గ్రామ సమీపంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు దంతేవాడ ఎస్పీ గౌరవరై తెలిపారు. ఈ నెల 15న కేంద్రహౌం శాఖమంత్రి అమిత్‌షా బస్తర్ పర్యటనకు ముందే ఈ కాల్పులు జరగటం చర్చనీయాంశంగా మారింది. ఎస్‌పి గురువారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారుజామున నారాయణపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దులోని దక్షిణ అంబుజ్‌మడ్ అడవుల్లో ఇంద్రావతి ఏరియా కమిటీకి చెందిన 40 నుంచి 50 మంది పెద్ద క్యాడర్ మావోయిస్టుల ఉనికి ఉన్నట్టు సమాచారం అందింది. దీంతో దంతెవాడ, నారాయణ పూర్, కొండగావ్, బస్తర్ జిల్లాలకు చెందిన సైనికులు, డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, సీఆర్పీఎఫ్ బలగాలు అడవిని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరంగా ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 12మంది మావోయిస్టులు మృతి చెందినట్టు ఎస్పీ ధ్రువీకరించారు. కాంగ్రెస్ హయాంలో మరణించిన మావోయిస్టుల సంఖ్య కంటే, బిజెపి ప్రభుత్వ హయాంలో కేవలం ఒక ఏడాదిలోనే 220 మంది మావోయిస్టులు హతమయ్యారు. కేంద్ర హౌంమంత్రి అమిత్ షా ఈనెల 15న బస్తర్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా భద్రతా బలగాలను దింపారు. అయితే మాద్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో వేయి మందికి పైగా సైనికులను ఆపరేషన్ కోసం రప్పించారు. మావోయిస్టులు సమావేశమైన ప్రాంతాన్ని చుట్టుముట్టారు. మావోయిస్టులకు, భద్రతా బలగాలకు జరిగిన ఎదురు కాల్పు లతో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైందని స్థానికులు తెలిపారు. ఎన్‌కౌంటర్ అనంతరం మంత్రి విజరు శర్మ మాట్లాడుతూ మావోయిస్టులను నియంత్రించే చర్యలు కొనసాగుతాయని చెప్పారు.

## రహదారుల అభివృద్ధికి సహకరించండి

న్యూఢిల్లీ : రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగానికి (159 కిలో మీటర్ల) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులను వెంటనే ఇవ్వాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం రాత్రి సమావేశమయ్యారు. 2017లోనే ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగాన్ని 161 ఏఏ జాతీయ రహదారిగా ప్రకటించారని సీఎం గుర్తు చేశారు. ఇప్పటికే ఈ రహదారి నిర్మాణానికి అవసరమయ్యే భూమిలో 94 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందని కేంద్ర మంత్రి దష్టికి తీసుకెళ్లారు. దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన శ్రీశైలంను హైదరాబాద్‌తో అనుసంధానించే ఎన్‌హెచ్–765లో 125 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారుల ప్రమాణాలతో ఉందని, మిగిలిన 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉందని తెలిపారు. అటవీ, పర్యావరణ శాఖ నిబంధనల ఫలితంగా ఆ మేరకు రహదారి అభివద్ధికి ఆటంకంగా ఉందని, కేవలం పగటి వేళలో మాత్రమే రాకపోకలు సాగించాల్సి వస్తోందని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని, ఇందుకు 2024–25 బడ్జెట్లో నిధులు మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మధ్య 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్–విజయవాడ (ఎన్.హెచ్–65) రహదారిని ఆరు వరుసలుగా విస్తరించే పనుల డీపీఆర్‌ను త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ రహదారి విస్తరణ పనులు పూర్తయితే ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన వారమవుతామని చెప్పారు. తెలంగాణలోని రెండో పెద్ద నగరమైన వరంగల్ దక్షిణ భాగం బైపాస్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని సీఎం కోరారు.

## పర్భనిలో కొనసాగుతున్న ఉద్రిక్తత

ముంబయి: మహారాష్ట్రలోని పర్భిని వద్ద రాజ్యాంగం ప్రతిమను ధ్వంసం చేసిన నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతూనేవున్నాయి. గురువారం కూడా పలుచోట్ల నిరసన ప్రదర్శనలు జరిగాయి. రాజ్యాంగ ప్రతిమను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం చేపట్టిన బంధ్ సందర్భంగా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. శాంతియుత ప్రదర్శనలు నిర్వహిస్తున్న నిరసనకారులపై పోలీసులు లాఠీలతో విరుచుకుపడటంతో కొందరు వాహనాలను ధ్వంసం చేశారు. దీనిని సాకుగా చూపి బిజెపి ప్రభుత్వం 40 మంది పైగా అరెస్టు చేసింది.

ఈ అరెస్టులను ఖండిస్తూ పలువురు అంబేద్కరిస్టులు మళ్లీ ఆందోళనలకు పిలుపునిచ్చారు. దీంతో పర్భనిలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమపై ప్రభుత్వం కావాలనే కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని వంచిత్ బహుజన్ ఆఘాడి (విబిఎ) అధ్యక్షులు ప్రకాశ్ అంబేద్కర్ విమర్శించారు. ఇప్పటికైనా రాజ్యాంగ ప్రతిమను ధ్వంసం చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని ప్రకాశ్ అంబేద్కర్ కోరారు.

## సిరియాలోకి చొచ్చుకెళ్తున్న ఇజ్రాయిల్



డమాస్కస్ : అసద్ పతనం తర్వాత అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ ఇష్టానుసారంగా చెలరేగిపోతోంది. సిరియాకు చెందిన గొలాన్ హైట్స్ బఫర్ జోన్‌ను ఇప్పటికే ఆక్రమించుకున్న ఇజ్రాయిల్ సైన్యం ఇప్పుడు డమాస్కస్ దిశగా చొచ్చుకెళ్తోంది. ఇజ్రాయిలీ దళాలు వైమానిక, భూతల దాడులతో సిరియాలో పెద్దయెత్తున విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి. గొలాన్ హైట్స్ బఫర్ జోన్‌ను ఆక్రమించుకున్న ఇజ్రాయిల్ చర్యను అరబ్ ప్రపంచం తీవ్రంగా ఖండించింది.

1973 సిరియా, ఇజ్రాయిల్ యుద్ధం (దీనినే అక్టోబర్ యుద్ధం అని కూడా పిలుస్తారు) తర్వాత కుదుర్చుకున్న ఒప్పందంలో ఉభయ దేశాల సరిహద్దుల్లోని గొలాన్‌హైట్స్ ప్రాం తాన్ని బఫర్‌జోన్‌గా ప్రకటించారు. అక్కడ సైనిక సంచారం లేకుండా చూసే బాధ్యతను యుఎన్ డిజెంగేజ్‌మెంట్ అబ్జర్వ్ ఫోర్స్ (యుఎన్‌డిఒఎఫ్) కు అప్పగించారు. యాభై ఏళ్ల క్రితం నాటి ఈ ఒప్పం దానికి ఇజ్రాయిల్ నిలువునా తూట్లు పొడుస్తూ, బఫర్‌జోన్‌ను ఆక్రమించుకుంది. సిరియాలోని ఇతర ప్రాంతాలను కూడా ఆక్రమిం చేందుకు అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ దాడులను ఉధృతం చేసింది. సిరియా భూభాగం లోకి ఇజ్రాయిల్ బలగాలు చొచ్చుకొస్తున్నాయని సిరియా ప్రతిపక్ష యుద్ధ పర్యవేక్షక సంస్థ తెలిపింది. సిరియా నావికాదళాన్ని మొత్తంగా నాశనం చేశామని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ప్రకటించారు. దక్షిణ సిరియాలో నిస్సైనికీకరణ మండలాన్ని ఏర్పాటు చేస్తామని రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ పేర్కొన్నారు. సిరియాలో తీవ్రవాదం వేళ్ళూనుకోకుండా నివారించేందుకే ఈ చర్యలని చెప్పారు. అసద్ పంథాను ఎవరు అనుసరించినా వారికి అసద్‌కు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. గత 48గంటల్లో 350కి పైగా వైమానిక దాడులకు ఇజ్రాయిల్ పాల్పడింది. సిరియాలోని వ్యూహాత్మక ఆయుధ నిల్వల కేంద్రాలను చాలావరకు ధ్వంసం చేసేశామని తెలిపింది. తీవ్రవాదుల చేతుల్లోకి ఆ ఆయుధాలు వెళ్ళకూడదనే ఉద్దేశంతోనే ఈ దాడులు జరిపామంటూ సమర్థించుకుంది. సిరియా నావికాదళానికి చెందిన రెండు నౌకాశ్రయాలపై ఒకేసారి క్షిపణి నౌకలతో దాడి చేశామని మిలటరీ తెలిపింది. సిరియాలో అసద్‌ను పదవీచ్యుతుణ్ణి చేసిన తర్వాత ఏర్పాటు చేసే ‘సాల్వేషన్ గవర్నమెంట్’కు మహ్మద్ అల్ బషీర్ సారథ్యం వహిస్తారని హెచ్‌టిఎస్ నేత అబూ మహ్మద్ జొలాని ప్రకటించారు.

## జర్నలిస్టుల మరణాల పలు నివేదికలు



పారిస్: ప్రపంచవ్యాప్తంగా 54 మంది జర్నలిస్టులు తమ విధులను నిర్వహిస్తున్నప్పుడు లేదా వారి వృత్తి కారణంగా 2024లో చంపబడ్డారు. వారిలో మూడవ వంతు ఇజ్రాయిల్ సైన్యం చేత చంపబడ్డారని గురువారం రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఆరెస్ఎఎఫ్) ప్రచురించిన వార్షిక నివేదిక పేర్కొంది. పత్రికా స్వేచ్ఛ ఎన్.జీ.వో ప్రకారం ఈ సంవత్సరంలో 18 మంది జర్నలిస్టుల మరణాలకు ఇజ్రాయెల్ సాయుధ దళాలు కారణమయ్యాయని తెలిపింది. గాజాలో 16 మంది, లెబనాన్‌లో ఇద్దరు మృతి చెందినట్లు పేర్కొంది. పాలస్తీనా జర్నలిస్టులకు అత్యంత ప్రమాదకరమైన దేశంగా, గత ఐదేళ్లలో(డిసెంబర్ 1 వరకు) ఇతర దేశాల కంటే ఎక్కువ మరణాల సంఖ్య నమోదైందని ఆరెస్ఎఎఫ్ తన వార్షిక నివేదికలో పేర్కొంది. “జర్నలిస్టులపై ఇజ్రాయెల్ సైన్యం చేసిన యుద్ధ నేరాల”పై ఆ సంస్థ అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ (ఐసిసి)లో నాలుగు ఫిర్యాదులను దాఖలు చేసింది. అక్టోబరు 2023లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి గాజాలో మొత్తం 145 మందికి పైగా జర్నలిస్టులు మరణించారని, వారిలో 35 మంది విధుల నిర్వహణలో మరణించారని ఆర్ఎస్ఎఫ్ తెలిపింది. 2024లో ప్రపంచవ్యాప్తంగా 104 మంది జర్నలిస్టులు మరణించారని, వారిలో సగానికి పైగా గాజాలో ఉన్నారని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఐ.ఎఫ్.జె) మంగళవారం ప్రచురించిన ప్రత్యేక నివేదికలో పేర్కొంది. మృతుల లెక్కించడంలో ఉపయోగించే రెండు వేర్వేరు పద్ధతుల కారణంగా ఐ.ఎఫ్.జె, ఆరెస్ఎఎఫ్ మధ్య గణాంకాలు విభిన్నంగా ఉంటాయి. ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగా జర్నలిస్టులకు హాని చేస్తుందనే నివేదికను ఖండించింది. అయితే సైనిక వైమానిక దాడుల్లో కొందరు మరణించారని అంగీకరించింది. ఆరెస్ఎఎఫ్ గణాంకాల ప్రకారం, డిసెంబర్ 1 నాటికి ప్రపంచవ్యాప్తంగా 550 మంది జర్నలిస్టులు అరెస్టు చేశారు. గత ఏడాది 513 మందిని అరెస్టు చేశారు.

## ప్రాణాలు తోడేస్తున్న వాయు కాలుష్యం

న్యూఢిల్లీ : వాయు కాలుష్యం ప్రజానీకాన్ని ఊపిరాడకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏటా లక్షలాది మంది ప్రాణాలను హరిస్తోంది. మరెంతమందినో ఆస్పత్రుల పాలు చేస్తోంది. 2009–2019 మధ్యకాలంలో ఏటా పదిహేను లక్షల మందిని వాయు కాలుష్యం కాటేసిందని లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ జర్నల్ జరిపిన అధ్యయనం తెలిపింది. హర్యానాలోని అశోకా యూనివర్సిటీ, న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్ పరిశోధకులు ఈ అధ్యయనంలో భాగస్వాములయ్యారు. దేశంలోని మొత్తం 140 కోట్ల జనాభా అత్యంత ప్రమాదకరమైన పీఎం2.5 కాలుష్య స్థాయి కలిగిన ప్రాంతాలలోనే నివసిస్తున్నారని వారు స్పష్టం చేశారు. ఈ స్థాయిలో ఉన్న గాలిని పీలిస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. గుండె జబ్బులు, ఆస్థమా, తక్కువ బరువుతో జన్మించడం వంటి ఇబ్బందులు కలుగుతాయి. కంటిచూపు కూడా దెబ్బతినవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన కాలుష్య స్థాయి కంటే ఇది అధికం. దేశ జనాభాలో సుమారు 82 శాతం మంది వార్షిక సగటు పీఎం2.5 స్థాయిలు కలిగిన ప్రాంతాలలోనే నివసిస్తున్నారని, ఇది ఇండియన్ నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ (క్యూబిక్ మీటరుకు 40 మైక్రాన్లు) చేసిన సిఫార్సు కంటే ఎక్కువని పరిశోధక బృందం తెలిపింది. క్యూబిక్ మీటరుకు పది మైక్రాన్ల పీఎం2.5 కాలుష్యంలో వార్షిక పెరుగుదల ఉన్నట్లయితే ఏటా మృత్యువాత పడే వారి సంఖ్య 8.6 శాతం పెరుగుతుందని కూడా పరిశోధకులు చెప్పారు. వాయు కాలుష్యం కారణంగా దీర్ఘకాల ఇబ్బందులు తప్పవని, దేశంలో సంభవిస్తున్న మరణాలు భయాందోళనలు కలిగిస్తున్నాయని పరిశోధక బృందం తెలిపింది. దేశంలోని అనేక ప్రాంతాలలో ప్రజలు పీఎం2.5 కాలుష్యానికి గురవుతున్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో అత్యల్ప వార్షిక స్థాయి (2019లో క్యూబిక్ మీటరుకు 11.2 మైక్రాన్లు), అత్యధిక వార్షిక స్థాయి (2016లో ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోనూ, రాజధాని న్యూఢిల్లీలోనూ క్యూబిక్ మీటరుకు 119 మైక్రాన్లు) నమోదైందని పరిశోధకులు వివరించారు.

# చక్కని ఆరోగ్యం

## చిన్నవుల్లిపాయ చేసే మేలు ఏంటో తెలుసా?



వెల్లుల్లి జ్వరం, దగ్గు, తలనొప్పి, కడుపు నొప్పి, సైనస్ సమస్యలు, కీళ్ళనొప్పి, ఉబ్బసం, శ్వాస సమస్య, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, రక్తంలో అధిక చక్కెర స్థాయిలు నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వెల్లుల్లి, ఒత్తిడి, అలసటలను తగ్గించటమేకాకుండా, ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గర్భిణుల ఆరోగ్యాన్ని నిలకడగా ఉంచుతుంది. బాలింతలకు పాలు బాగా పడేలా చేస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా, వెల్లుల్లి నుంచి విడుదలయ్యే అల్లిసిన్, వివిధ వ్యాధులను తగ్గించే శక్తిని కలిగి ఉంటుంది. శరీరంలోని కొవ్వును కరిగించే శక్తి వెల్లులికి ఉందని వైద్య నిపుణులు అంటున్నారు. వీలైనంతవరకు ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు అంటున్నారు. అదేవిధంగా జుట్టురాలే సమస్య ఉంటే వెల్లుల్లిని గ్రైండ్ చేసుకుని తలకు పట్టిస్తే జుట్టు రాలే సమస్య నుండి విముక్తి కలుగుతుంది. రక్తంలో చక్కెర శాతాన్ని వెల్లుల్లి క్రమబద్ధీకరిస్తుంది. ఖాళీ కడుపుతో వెల్లుల్లి తీసుకోవటం వల్ల జీర్ణాశయ సమర్థతను పెంచుతుంది. చర్మంపై ఉండే పుండ్లపై రుద్దితే ఉపశమనం కలుగుతుంది. ఇది ఒక శక్తివంతమైన యాంటీ–బయాటిక్‌గా పేర్కొనవచ్చు. వివిధ రకాల అనారోగ్య పరిస్థితులకు చికిత్సగా వాడతారు. వెల్లుల్లిను వాడటం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడి, గుండె వ్యాధులను తగ్గించి, కాలేయ, మూత్రాశయ పనితీరును మెరుగుపరుస్తుంది. విరేచనాలు ఇతర జీర్ణాశయ సమస్యలను నుండి త్వరగా ఉపశమనం కలిగిస్తుంది.

## గుడ్డిగా పొర కడుపున మొలకెత్తిన విత్తనాలు తింటున్నారా?



మొలకెత్తిన విత్తనాలు ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనాలను కలిగిస్తాయి. పెసర్లు, నల్ల శనగలు ఇంకా చిక్కుళ్లు వంటి ధాన్యాలను రాత్రంతా కూడా నానబెడితే ఆ మరునాడు ఉదయానికల్లా అవి మొలకలుగా మారతాయి.అయితే ఈ మొలకెత్తిన విత్తనాలను రోజూ తీసుకుంటే కనుక బరువు తగ్గడమే కాకుండా.. ఇతర అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కూడా మనకు లభిస్తుంది.ఇవి తింటే జీర్ణక్రియను మెరుగపరచడమే కాకుండా బ్లడ్ షుగర్ లెవల్స్ మెరుగుపడి గుండె సంబంధిత వ్యాధులు రాకుండా కూడా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ డీ ఇంకా అలాగే ఇతర పోషకాలు కూడా చాలా పుష్కలంగా ఉంటాయి. అయితే ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఈ మొలకెత్తిన విత్తనాలు కొన్ని సందర్భాల్లో ఆరోగ్యానికి హానీ కూడా చేస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో వీటిని తీసుకోవడం కూడా ప్రమాదమేనట.ఇక ఈ పచ్చి మొలకలలో హానికరమైన బ్యాక్టీరియా అనేది ఉంటుంది. దీనివలన ఏమవుతుందంటే ఫుడ్ పాయిజనింగ్ అవుతుంది. మొలకలు తిన్న 12-72 గంటల తర్వాత చాలా మందికి అతిసారం ఇంకా అలాగే పొత్తి కడుపు తిమ్మిర్లు ఇంకా వాంతులు వంటి సమస్యలు కలుగుతాయి. అయితే ఈ సమస్యలు అందరిలో కలగవు.పిల్లలు, గర్భిణీ స్త్రీలు ఇంకా అలాగే వృద్ధుల విషయంలో ఇది తరచుగా జరుగుతుంది. అయితే కొందరికి మాత్రం ఈ మొలకెత్తిన విత్తనాలు అనేవి అస్సలు పడవు. అలాంటి వారు వీటిని నేరుగా తినకుండా ఒక పాన్ లో కొద్దిగా నూనె వేసి కాసేపు వేయించాలట. ఒక 5-10 నిమిషాలపాటు వాటిని ఉప్పునీటిలో ఉడకబెట్టి తీసుకోవచ్చునట. ఇలా చేసిన ఈ విత్తనాలు జీర్ణవ్యవస్థకు ఎంతగానో మేలు చేస్తాయి.ఇక వేడి చేసిన మొలకలతో పోలిస్తే పచ్చి మొలకలు జీర్ణం కావడం చాలా కష్టమంటున్నారు ఆరోగ్య నిపుణులు. అలాగే వీటితో వచ్చే పోషకాలను శరీరం తొందరగా గ్రహించదట. కడుపు సంబంధిత సమస్యలు ఇంకా ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఉడికించిన మొలకలను తినడం చాలా ఉత్తమం. వీటిని వేడి చేయడం వలన ఇందులోని పోషకాలను శరీరం పూర్తిగా గ్రహిస్తుందట.

## ఈ ఆకులను నీటిలో మరిగించి తాగితే...



ఈ చలికాలంలో దగ్గు,జలుబు,గొంతునొప్పి అనేవి చాలా తొందరగా వచ్చేస్తాయి. కానీ తగ్గాలంటే చాలా సమయం పడుతుంది. దగ్గు ప్రారంభ దశలో ఉన్నప్పుడు మందులు వాడవలసిన అవసరం లేదు. ఇంటి చిట్కాలు చాలా బాగా సహాయపడతాయి. దగ్గు ఎక్కువగా ఉంటే మాత్రం మందులు వాడుతూ ఇప్పుడు చెప్పే చిట్కా కూడా ఫాలో అయితే తొందరగా ఉపశమనం పొందవచ్చు. ఈ చిట్కా కోసం ముందుగా పొయ్యి మీద గిన్నె పెట్టి ఒక గ్లాస్ నీటిని పోసి నీరు కాస్త వేడెక్కాక 10 నుంచి 15 పుదీనా ఆకులను వేసి 5 నుంచి 7 నిమిషాల పాటు మరిగించాలి. బాగా మరిగిన ఈ నీటిని గ్లాస్ లోకి వడకట్టి అరచెక్క నిమ్మరసం, అరస్పూన్ తేనె కలిపి తాగాలి. ఈ డ్రింక్ గోరువెచ్చగా ఉన్నప్పుడే తాగాలి. ఉదయం ఒకసారి సాయంత్రం ఒకసారి తాగాలి. ఈ విధంగా 2 రోజులు తాగితే దగ్గు, జలుబు, గొంతు నొప్పి, గొంతు ఇన్ ఫెక్షన్ అన్నీ తగ్గిపోతాయి. పుదీనాలోని యాంటి ఇన్?ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్? లక్షణాలు దగ్గు, జలుబు, ఫ్లూ ని తగ్గించటానికి సహాయపడుతుంది. నిమ్మరసంలో ఉండే విటమిన్ సి శరీరంలో రోగనిరోదక శక్తిని పెంచి ఎటువంటి ఇన్ ఫెక్షన్ రాకుండా కాపాడుతుంది. తేనె గొంతుకి సంబందించిన అన్నీ రకాల సమస్యలను తగ్గించటానికి సహాయపడుతుంది. తేనె మంచి యంటీబయాటిక్‌గా పని చేస్తుంది. దగ్గు సమస్యకు తేనె చెక్ పెడుతుంది. దగ్గుతో పాటు గొంతు సమస్యను నియంత్రిస్తుంది.

## ఈ సీజన్‌లో తప్పనిసరిగా బీట్ రూట్‌ను తీసుకోండి..?



బీట్‌రూట్ మనకు అన్ని సీజన్లలోనూ లభిస్తుంది. అయితే ఈ సీజన్‌లో బీట్‌రూట్‌ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. నేరుగా తినలేకపోతే జ్యూస్ రూపంలో అయినా తీసుకోవచ్చు. ఒక కప్పు బీట్‌రూట్ ముక్కలను ఉదయం బ్రేక్ ఫాస్ట్ లేదా మధ్యాహ్నం లంచ్‌కు ముందు తినాలి. లేదా ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తో ఒక కప్పు బీట్‌రూట్ జ్యూస్‌ను తాగాలి. దీంతో ఈ సీజన్‌లో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

1. బీట్‌రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో సీజనల్‌గా వచ్చే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. బాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అందువల్ల బీట్‌రూట్‌ను తప్పకుండా ఆహారంలో భాగం చేసుకోవాలి.
2. బీట్‌రూట్‌ను రోజూ తీసుకోవడం వల్ల అందులో ఉండే పలు సమ్మేళనాలు మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తాయి. అందువల్ల బీట్‌రూట్‌ను రోజూ కచ్చితంగా తీసుకోవాలి.
3. ఈ సీజన్‌లో సహజంగానే చాలా మందికి జీర్ణ సమస్యలు వస్తుంటాయి. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. మలబద్ధకం వస్తుంది. అలాంటి వారు బీట్‌రూట్‌ను తింటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. బీట్‌రూట్‌లో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది.
4. చలికాలంలో చర్మం పొడిగా మారుతుంది. కొందరికి చర్మం ఎక్కువగా పగిలి దురద పెడుతుంది. అలాంటి వారు బీట్‌రూట్‌ను తింటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటుంది. 5. శీతాకాలంలో గుండె జబ్బులు.. ముఖ్యంగా హార్ట్ ఎటాక్‌లు వచ్చేందుకు ఎక్కువగా అవకాశాలు ఉంటాయి. బీపీ కూడా పెరుగుతుంది. ఈ రెండు సమస్యలు రాకుండా ఉండేందుకు బీట్‌రూట్‌ను రోజూ తీసుకోవాలి. దీని వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె సురక్షితంగా ఉంటుంది. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫలితంగా బీపీ తగ్గుతుంది. హార్ట్ ఎటాక్‌లు రాకుండా ఉంటాయి. కనుక ఈ సీజన్‌లో రోజూ బీట్‌రూట్‌ను తీసుకోవడం మరిచిపోవద్దు.

## తినగానే నడవడం మంచిదేనా..?




మనిషి జీవితం కరోనా వైరస్ కు ముందు కరోనా వైరస్ తర్వాత అన్నట్లుగా మారిపోయింది అని చెప్పాలి. అయితే ఒకప్పుడు భారీగా డబ్బు సంపాదించాలి విలాసవంతమైన జీవితాన్ని గడపాలని ప్రతి ఒక్కరూ భావించేవారు. కానీ కరోనా వైరస్ వెలుగులోకి వచ్చిన తర్వాత ఎప్పుడు ప్రాణాలు పోతాయ అన్నదానిపై కూడా గ్యారెంటీ లేదు. కాబట్టి ఉన్న దాంట్లోనే సర్దుకుపోతూ ఆరోగ్యంగా ఆనందంగా ఉంటే చాలు అని భావిస్తున్నారు. ఒకప్పుడు ఆరోగ్యం గురించి పట్టించుకోని వారు సైతం ఇక ఇప్పుడు ఎన్నో రకాల చిట్కాలను పాటిస్తూ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకో డానికి ఎక్కువగా మొగ్గు చూపుతూ ఉండటం గమనార్హం. ఈ క్రమంలోనే ప్రతీ విషయంలో కూడా ఆరోగ్యానికి ఎలాంటి హాని కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే భోజనం చేసిన తర్వాత చాలామంది వెంటనే నడవడం మొదలు పెడుతూ ఉంటారు. కాసేపటి వరకు వేగంగా నడిచి ఇక ఆ తర్వాత రెస్ట్ తీసుకోవడం లాంటివి చేస్తూ ఉంటారు. అయితే భోజనం చేసిన తర్వాత నడక మంచిదేనా అనే విషయంలో మాత్రం అందుకే క్లారిటీ ఉండదు. ఎవరో ఏదో చెప్పారని ఇలా భోజనం చేసిన వెంటనే నడవడానికి ఎక్కువగా ఆసక్తి చూపుతుంటారు. మరి నిపుణులు చెబుతున్న దాని ప్రకారం భోజనం చేయగానే నడవడం మంచిదేనా అన్న విషయం ఇప్పుడు తెలుసుకుందాం. చాలామంది ఆహారం తీసుకోగానే అది అరగడానికి నడక ప్రారంభిస్తారు. అయితే భోజనం చేయగానే నడవడం మాత్రం జీర్ణక్రియ పై ప్రభావం చూపుతుందని నిపుణులు అంటున్నారు. అందుకే భోజనం చేసిన వెంటనే నడవడం సరి కాదు అంటూ చెబుతున్నారు. భోజనం చేసిన తర్వాత శరీరం ఆహారాన్ని జీర్ణం చేసేందుకు ఎక్కువ శక్తిని వాడుతుందట. ఇక అందుకే ఆ సమయంలో ఎక్కువ శక్తిని ఉపయోగించే ఏ పనులు చేయకూడదు అని చెబుతున్నారు నిపుణులు. అలా చేయడం వల్ల జీర్ణశక్తి తగ్గుతుంది అని చెబుతున్నారు. ఒకవేళ అవసరం అనిపిస్తే కాస్త నెమ్మదిగా నడవడం ఎంతో మంచిది అంటూ చెబుతున్నారు.

## చలికాలంలో తల స్నానం చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..




ఈ చలికాలంలో తల స్నానం చేసేటప్పుడు లేదా జుట్టు కడుక్కునేటపుడు షాంపూని జుట్టు మీద ఎక్కువసేపు ఉంచకూడదు. వర్షాకాలం ఇంకా వేసవి కాలంలో జుట్టుకు ఎక్కువసేపు షాంపూతో తలస్నానం చేస్తారు.ఎందుకంటే ఆ టైములో జుట్టుకు సెబమ్ ఎక్కువగా వస్తుంది. కానీ చలి కాలంలో మాత్రం సెబమ్ అలా రాదు, కాబట్టి షాంపూతో జుట్టును త్వరగా కడగడం అనేది చాలా అవసరం. చలికాలంలో ఎక్కువసేపు జుట్టుని కడుక్కోవడం వల్ల వెంట్రుకల అడుగుభాగంలో ఉండే సహజ నూనె అనేది తగ్గుతుంది, దీని వల్ల ఏమవుతుందంటే మీ జుట్టు పల్చబడి నిర్జీవంగా మారుతుంది. కాబట్టి మీరు మీ జుట్టును త్వరగా కడగాలి. ఇక చలికాలంలో జుట్టు కడిగిన తర్వాత హెయిర్ కండీషనర్ తప్పకుండా అప్లై చేయండి. అయితే, కండీషనర్‌ను మరీ అంత ఎక్కువగా ఉపయోగించవద్దు. అదనపు కండీషనర్ వాడటం వల్ల మీ జుట్టు చాలా పల్చగా ఉంటుంది.చల్లటి నీటితో జుట్టుని కడిగినప్పుడు లేదా తల స్నానం చేసినప్పుడు మీ మూసివున్న జుట్టు క్యూటికల్స్ ఎక్కువ తేమతో లాక్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇది మీ జుట్టును తగ్గించి ఇంకా ఫ్లాట్‌గా మార్చవచ్చు. అలాగే, తేమ మీ జుట్టు తంతువుల బంధాన్ని కూడా పెంచడం జరుగుతుంది. అందువల్ల మీ మొత్తం జుట్టు పరిమాణం అనేది తగ్గుతుంది. సన్నని వెంట్రుకలు ఉన్నవారికి ఇది ఖచ్చితంగా ఆందోళన కలిగిస్తుంది.ఇక పేరుకుపోయిన స్కాల్ప్ బిల్డ్–అప్‌లతో పాటు ఇంకా వేడి నీరు మీ స్కాల్ప్ నుండి ముఖ్యమైన సహజ నూనెలను తీసివేసి ఇక విపరీతమైన పొడిని కలిగిస్తుంది. అలాగే, మీరు మీ జుట్టును కనుక వేడి నీటితో కడుక్కుంటే లేదా తల స్నానం చేస్తే ఎలివేటెడ్ హెయిర్ క్యూటికల్స్ మీ జుట్టు తంతువుల నుండి తేమను తప్పించేలా చేయడం జరుగుతుంది.అందువల్ల మీ జుట్టు చిట్లుతుంది. చివరికి, ఇది పొడి చుండ్రు ఇంకా త్వరగా జుట్టు రాలడానికి దారితీస్తుంది.

## వారంలో 2 సార్లు పాలల్లో ఉడికించి తింటే...



ఈ రోజుల్లో మారిన జీవనశైలి పరిస్థితులు, పోషకాలు లేని ఆహారం తీసుకోవటం, వ్యాయామం చేయకపోవటం, ఎక్కువసేపు అలా కూర్చుని ఉండిపోవటం వంటి కారణాలతో ఎన్నో రకాల సమస్యలు వస్తున్నాయి. సమస్య రాకుండా ఉండాలంటే మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. అలాగే ప్రతి రోజు అరగంట వ్యాయామం లేదా యోగా చేయాలి. దీని కోసం ఒక రెమెడీ తెలుసుకుందాం. పొయ్యి మీద గిన్నె పెట్టి దానిలో ఒక గ్లాస్ పాలను పోసి కొంచెం వేడెక్కాక 3 స్పూన్ల అటుకులను వేసి ఉడికించాలి. ఆ తర్వాత రుచికి సరిపడా బెల్లం వేసుకోవాలి. 2 నిమిషాలు అయ్యాక పొయ్యి మీద నుంచి దించేయాలి. దీనిని అటుకుల పాయసం గా చెప్పవచ్చు. ఈ అటుకుల పాయసంను పిల్లలు కూడా చాలా ఇష్టంగా తింటారు. చిన్న పిల్లల నుండి పెద్దవారి వరకు అందరూ తినవచ్చు. ఈ పాయసంను వారంలో 2 సార్లు ఉదయం బ్రేక్ ఫాస్ట్ గాను లేదా సాయంత్రం సమయంలో అయిన తీసుకోవచ్చు. ఈ పాయసం తినటం వలన కీళ్లనొప్పులు, అధిక బరువు, రక్తహీనత, శారీరక బలహీనత,అలసట వంటివి అన్నీ తొలగిపోతాయి. అటుకులు,పాలు,బెల్లంలో ఉన్న పోషకాలు అన్నీ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇవన్నీ మనకు ఇంటిలో అందుబాటులో ఉంటాయి. కాబట్టి కాస్త శ్రద్ధ పెట్టి ఈ అటుకుల పాయసం తీసుకుంటే ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవు.

## బరువు తగ్గి సన్నగా అవ్వాలంటే...



ఈ మధ్య కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిని ఇబ్బంది పెడుతున్న సమస్యల్లో అధిక బరువు సమస్యను ప్రధానంగా చెప్పుకోవాలి. జంక్ ఫుడ్స్ ఎక్కువగా తినటం, వ్యాయామం సరిగా చేయకపోవటం, ఎక్కువ సేపు అలా కూర్చొని ఉండిపోవటం వంటి కారణాలతో అధిక బరువు సమస్య అనేది వస్తుంది. బరువు పెరగటం అయితే త్వరగా జరిగిపోతుంది. అదే బరువు తగ్గాలంటే చాలా కష్టం. అధిక బరువు తగ్గించుకోవటానికి, శరీరంలో అదనంగా పెరుకుపోయిన కొవ్వును కరిగించుకోవటానికి మార్కెట్ లో అనేక రకాల ప్రొడక్ట్స్ అందుబాటులో ఉంటాయి. కానీ వాటి వల్ల కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఇంటి చిట్కాల ద్వారా అధిక బరువు, శరీరంలో పెరుకుపోయిన కొవ్వును కరిగించుకోవచ్చు. ఇప్పుడు చెప్పే చిట్కా చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. దీని కోసం జీలకర్ర, దాల్చినచెక్క, తేనె, నిమ్మరసం ఉపయోగిస్తున్నాం.

దీని కోసం పొయ్యి మీద గిన్నె పెట్టి ఒక గ్లాస్ నీటిని పోసి కాస్త వేడెక్కాక అరస్పూన్ జీలకర్ర, అంగుళం దాల్చిన చెక్క ముక్క లేదా పావు స్పూన్ దాల్చినచెక్క పొడి వేసి 5 నుంచి 7 నిమిషాల వరకు మరిగించాలి. మరిగిన ఈ నీటిని గ్లాస్ లోకి వడకట్టి అరస్పూన్ తేనె, ఒక స్పూన్ నిమ్మరసం కలిపి తాగాలి. ఈ డ్రింక్ గోరువెచ్చగా ఉన్నప్పుడే తాగాలి. ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేయటానికి అరగంట ముందు తాగాలి. ఉదయం తాగటం కుదరని వారు సాయంత్రం తాగవచ్చు. అయితే ఈ డ్రింక్ తాగటానికి అరగంట ముందు కడుపు ఖాళీగా ఉంచుకోవాలి. ఉదయం పరగడుపున తాగితే గ్యాస్ సమస్య వచ్చే అవకాశం ఉంది. జీలకర్ర తీసుకున్న ఆహారం బాగా జీర్ణం అయ్యి కొవ్వుగా మారకుండా శక్తిగా మారేలా చేస్తుంది. శరీరంలో అదనంగా పెరుకుపోయిన కొవ్వును కరిగిస్తుంది. దాల్చినచెక్క జీర్ణప్రక్రియ బాగా జరగటానికి అవసరమైన జీర్ణ రసాలను ఉత్పత్తి చేస్తుంది.

## అద్భుతమైన ద్వీపం... !

చాలా మందికి ఇప్పటికీ తెలియని ఎన్నో అద్భుతమైన ప్రదేశాలు ఈ భూమిపై ఉన్నాయి. అలాంటి ప్రదేశాల్లో ఈ అద్భుతమైన ద్వీపం కూడా ఒకటి. ఇక్కడ ప్రజలు పర్వతాన్ని చూడడంతో పాటు తింటారు కూడా. ఆశ్చర్యకరమే అయినా ఇది నిజం. ఇది ఆసియా నైరుతి వభాగంలో, ఇరాన్ తీరానికి 8 కిలోమీటర్ల దూరంలో, పెర్షియన్ గల్ఫ్ నీలి జలాల మధ్య ఉంది. ఈ ద్వీపంలోని కొన్ని రహస్యమైన విషయాలను తెలుసుకుందాం.

ఈ ద్వీపం పేరు హార్ముజ్ ద్వీపం, దీనిని రెయిన్ బో ద్వీపం అని కూడా పిలుస్తారు. ఈ దీవి అందం గురించి ప్రపంచానికి ఇంకా తెలియదని అంటారు. ఈ ద్వీపాన్ని 'డిస్నీల్యాండ్ ఆఫ్ జియాలజిస్ట్స్' అనే పేరుతోనూ పిలుస్తారు. ఎందుకంటే దాని బంగారు కాలువలు, రంగు రంగుల పర్వతాలు, అందమైన ఉప్పు గనులు మనస్సును ఆకర్షిస్తాయి. కేవలం 42 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ ద్వీపం ఆకాశం నుండి చాలా కలర్‌ఫుల్‌గా కనిపిస్తుందని చెబుతారు. ఇక్కడ అగ్నిపర్వత శిలలు, రాయి, మట్టి, ఇనుముతో సమృద్ధిగా, ఎరుపు, పసుపు, అనేక రంగులలో మెరుస్తున్నప్పుడు, అది భూమి కాదు, మరొక ప్రపంచాన్ని చూసినట్లు అనిపిస్తుంది. ఇక్కడి రాళ్లు సూర్యుడితో తాకినప్పుడు అవి మెరుస్తాయి. ఈ ద్వీపంలో 70 కంటే ఎక్కువ రకాల ఖనిజాలు ఉన్నాయి. ఈ ద్వీపం వేల సంవత్సరాల క్రితం ఏర్పడిందని, అగ్నిపర్వత శిలలు, ఖనిజాలు, ఉప్పు దిబ్బలు దీనిని అందంగా మార్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని చెబుతారు.ఈ ద్వీపం గురించి మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే... ఇక్కడ ఉన్న పర్వతాన్ని తినవచ్చు. ఎందుకంటే ఈ పర్వతాలు ఉప్పు మందపాటి పొరలతో తయారు అయ్యాయి. వివిధ రకాల ఖనిజాల కారణంగా ఈ ద్వీపం నేల కూడా కారంగా ఉంటుంది. దీనిని ఆహారంలో మసాలాగా ఉపయోగిస్తారు. ఇక్కడి ప్రజలు ఎర్రమట్టిని చట్నీగా ఉపయోగిస్తారు. అంతే కాకుండా స్థానిక కళాకారులు ఇక్కడ ఉన్న ఎర్రమట్టిని పెయింటింగ్ లో ఉపయోగిస్తారు. ప్రజలు తమ బట్టలకు రంగు వేయడానికి దీనిని ఉపయోగిస్తారు.

## విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య 55% తగ్గుదల.. కారణం ఇదేనా..!

ప్రస్తుతం భారతదేశం నుంచి విదేశాలకు వెళ్లి చదువుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. దీనికి కారణం ఇండియాలో విద్య యొక్క ప్రాముఖ్యత పెరగడం, అలాగే కరోణ మహమ్మారి విజృంభణ నేపథ్యంలో చాలామంది విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదవడానికి విముఖత చూపుతున్నారు. 2019 మరియు 2020 మధ్య ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య 55 శాతానికి పైగా తగ్గిందని బుధవారం రాజ్యసభకు తెలియజేసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజ్యసభలో లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. 2019లో 5,88,931 మంది విద్యార్థులు ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లగా, 2020లో కేవలం 2,61,406 మంది విద్యార్థులు మాత్రమే వెళ్లారని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ డేటాను ఉటంకిస్తూ ప్రధాన్ చెప్పారు. విద్యా మంత్రిత్వ శాఖ పార్లమెంటుకు తెలియజేసింది. విద్యార్థులకు మెరుగైన ఉన్నత విద్యావకాశాలను అందించేందుకు అనేక చర్యలు తీసుకుంటోంది. అత్యున్నత–నాణ్యత గల విదేశీ సంస్థలతో పరిశోధన మరియు బోధనా సహకారం మరియు అధ్యాపకులు లేదా విద్యార్థుల మార్పిడి సులభతరం చేయబడుతుంది మరియు విదేశీ దేశాలతో సంబంధిత పరస్పర ప్రయోజనకరమైన అవగాహన ఒప్పందాలు సంతకం చేయబడతాయి అని మంత్రి వ్రాతపూర్వక ప్రతిస్పందనలో తెలిపారు. జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా, ఇతర దేశాలలో క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అధిక పనితీరు కనబరుస్తున్న భారతీయ విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తుందని, అదేవిధంగా ప్రపంచంలోని టాప్ 100 విశ్వవిద్యాలయాల నుండి ఎంపిక చేసిన విశ్వవిద్యాలయాలకు సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. భారతదేశంలో పనిచేయడానికి. "అటువంటి ప్రవేశాన్ని సులభతరం చేసే శాసన ఫ్రేమ్‌వర్క్ అమలు చేయబడుతుంది మరియు అటువంటి విశ్వవిద్యాలయాలకు భారతదేశంలోని ఇతర స్వయంప్రతిపత్త సంస్థలతో సమానంగా నియంత్రణ, పాలన మరియు కంటెంట్ నిబంధనలకు సంబంధించి ప్రత్యేక పంపిణీ ఇవ్వబడుతుంది" అని ఆయన చెప్పారు.

# సినిమా




## నేను ఎక్కడికెళ్లినా శాఖాహారినే..

### జపాన్‌లో షూట్ టైంలో ఏం జరిగిందో చెప్పిన సాయిపల్లవి

ప్రేమమ్, ఫిదా సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసింది కోలీవుడ్ భామ సాయిపల్లవి తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ భామ శ్యామ్ సింగరాయ్ సినిమాతో హిందీలో కూడా ఎంట్రీ ఇచ్చింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న సాయిపల్లవి ఓ సినిమా షూటింగ్ సందర్భంగా జపాన్‌లో తనకెదురైన ఓ సంఘటనను అందరితో షేర్ చేసుకుంది. చిట్‌చాట్‌లో సాయిపల్లవి మాట్లాడుతూ.. జపాన్‌లో ఒక నెలపాటు షూటింగ్ చేశా. అక్కడ శాఖాహారం దొరకలేదు. శాఖాహారంలో కూడా చికెన్ బ్రాత్ వాటర్‌తో వండారా..? అయితే నేను తినను ఫర్వాలేదన్నా.. ఎందుకంటే ఒక జంతువు చంపి తినడంలో వచ్చే ఆరోగ్యం నాకొద్దనిపిస్తుంది. అందుకే నేనెప్పటికీ శాఖాహారినే. నేనెక్కడికెళ్లినా శాఖాహారినే. ఓ జీవి చనిపోతే నేను తట్టుకోలేనంది.

ఇంకో వ్యక్తిని హర్ట్ చేయడం.. పబ్లిక్‌గా ఇబ్బంది పెట్టానంటే నాకు నేను వెళ్లి ఏం అనుకోకండి అని చెప్తా. నాకు ఎక్కడినుంచి వచ్చిందో తెలియదు. నా ఎమోషన్స్ విషయంలో ఎప్పుడూ కాంప్రమైజ్ అవ్వను. రోజూ మెడిటేషన్ చేయకపోతే కొంచెం అన్‌బ్యాలెన్స్ (అసమతుల్యం)గా ఉన్నట్టు అనిపిస్తుందంటూ చెప్పుకొచ్చింది.

ఇటీవలే అమరన్‌తో గ్రాండ్ సక్సెస్ అందుకున్న సాయిపల్లవి ప్రస్తుతం నాగచైతన్యతో తండేల్ సినిమాలో నటిస్తోంది. ఈ మూవీ 2025 ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.




## గండ్రగొడ్డళ్లతో డాకు మహారాజ్.. బాలకృష్ణ టీం ఫస్ట్ సింగిల్ టైం ఫిక్స్

నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్ ఎన్‌బీకే 109 గా వస్తోన్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో ఇప్పటికే మేకర్స్ యూఎస్‌ఏలో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేశారు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న సాయంత్రం 6 గంటల నుంచి ఈవెంట్ జరుగనుంది. కాగా మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ ప్రోమోను రేపు ఉదయం 10:08 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. హై ఎనర్జిటిక్ మీ ముందుకు రాబోతుందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. బాలకృష్ణ గండ్రగొడ్డుళ్లు పట్టుకొని సమరంలో ఉన్న స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



## భర్తలు అందరూ భార్య చెప్పేది వినండి: అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన ‘పుష్ప ది రూల్’ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న విషయం తెలిసిందే. పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ సినిమా డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ టాక్‌తో కలెక్షన్ల వర్షం కురిపిస్తుంది. ఇప్పటికే 6 రోజుల్లో రూ.1000 కోట్ల కలెక్షన్స్ సాధించిన ఈ చిత్రం రూ.1500 కోట్ల దిశగా దూసుకుపోతుంది. ఇదిలావుంటే ఈ సినిమా సాధించిన విజయం పట్ల తాజాగా ముంబైలో సక్సెస్ మీట్ ఏర్పాటు చేసింది చిత్రబృందం. ఈ వేడుకకు అల్లు అర్జున్‌తో పాటు చిత్రబృందం హాజరయ్యింది. అయితే ఈ వేడుకలో యాంకర్ పుష్పరాజ్‌ని అడుగుతూ.. ఇండియాలో 38 కోట్ల మంది భర్తలు ఉన్నారు. అందరి ఇళ్లలో వారి భార్యలతో గొడవలు జరుగుతుంటాయి. కానీ మీరు మాత్రం భార్య(శ్రీవల్లి) సీఎంతో ఫొటో అడిగిందని ముఖ్యమంత్రినే మార్చేశారు. ఇప్పుడు ఇండియాలో ఉన్న 38 కోట్ల మంది భర్తలను ఏం చేయమంటారు అంటూ యాంకర్ అడుగుతాడు. దీనికి అల్లు అర్జున్ సమాధానమిస్తూ.. భర్తలు అందరూ భార్య చెప్పేది వినండి అంటూ చెప్పుకోచ్చాడు.



## సినిమా చేద్దామంటే వెట్రిమారన్ ఏమన్నాడో చెప్పిన జయం రవి..!

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో కథను నమ్మి సినిమా చేసే అతికొద్ది మంది దర్శకుల్లో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ ఈ స్టార్ దర్శకుడు తెరకెక్కించిన విడుదల పార్టు-2 డిసెంబర్ 20న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే ఈ టాలెంటెడ్ దర్శకుడికి సంబంధించిన వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ జయం రవి వెట్రిమారన్, జయం రవి కాంబోలో సినిమా ఉండబోతుందన్న వార్త ఒకటి ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఓ ఇంటర్వ్యూలో వెట్రిమారన్ సినిమా గురించి చెప్పుకొచ్చాడు జయం రవి. నేను వెట్రిమారన్‌ను కలిసి ఓ సినిమా చేద్దామని అడిగాను. తాను చాలా ప్రాజెక్టులు చేయాల్సి ఉందని చెప్పాడు. ఈ సినిమాలన్నీ పూర్తి చేసిన తర్వాత కొత్త ప్రాజెక్ట్ చేద్దామన్నాడు. ఇప్పుడిక నేను వెట్రిమారన్ స్టోరీ వినబోతున్నానంటూ చెప్పాడు జయం రవి. ఈ చిత్రానికి వెట్రిమారన్ కథనందిస్తుండగా.. పాపులర్ డైరెక్టర్ కమ్ యాక్టర్ గౌతమ్ వాసుదేవన్ దర్శకత్వం వహించే అవకాశాలున్నాయని ఇన్‌సైడ్ టాక్. దీనిపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుందని సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే మరి వెట్రిమారన్ జయం రవి కోసం ఎలాంటి కథ రెడీ చేశాడన్నది మాత్రం సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

## ఓటీటీలోకి సత్యదేవ్ ‘జీబ్రా’

‘జీబ్రా’ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన యువ నటుడు సత్యదేవ్ చాలా రోజులకు ఒక మంచి హిట్‌ను అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించగా.. ఓల్డ్ టౌన్ పిక్చర్స్, పద్మ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎస్‌ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా నిర్మించారు. నవంబర్ 22న తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే థియేటర్ ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక ఆహాలో ఈ సినిమా త్వరలోనే స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా పోస్టర్‌ను పంచుకుంది.



# అర్ధ సంవత్సర పాలన పూర్తిగా "అర్థ రహితం'

-మొదటిపేజీ తరువాయి

బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఎప్పుడూ అంటే పండుగలు, పబ్బాల పేరు చెప్పి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. జూన్ 12 న తొలి సంతకం పెట్టిన %ణజ% నోటిఫికేషన్ కే ఇప్పటికీ దిక్కులేదని.. ఉచిత ఇసుక పథకంలో ఉచితం ఎక్కడా లేదని చెప్పారు బాబు 6 నెలల పాలన ఎలా ఉందో సోషల్‌మీడియా వేదికగా వివరించారు.

"మందలానికి 3 మద్యం షాపులు.. 30 బెల్టు షాపులు. అభివృద్ధిలో 3 మాటలు%ౌ% 30 గ్రాఫిక్స్ డిజైన్లు".. మొదటి 5 ఏళ్లలో అరచేతిలో వైకుంఠం చూపిస్తే.. ఇప్పుడు మళ్ళీ అదే చేతిలో కైలాసం చూపిస్తున్నారని షర్మిల సెటైర్ వేశారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కాస్త " బాబు షూరిటీ వడ్డింపులకు గ్యారెంటీ " లా మారిందని ఎద్దేవా చేశారు. వచ్చిన 6 నెలల్లోనే 17500 కోట్ల రూపాయలు జనం నెత్తిన వేశారని.. క్వాలిటీ మద్యం అంటూనే.. ధరలు పెంచి



జనాలను పీల్చి పిప్పి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఆర్థిక భారంపై మా తప్పేం లేదంటూనే జనం నెత్తిన మోపుతున్నారని విమర్శించారు.

ఇచ్చిన హామీలు సంగతి ఏంటి అని అడిగితే.. చంద్రబాబు ఇప్పటికీ చెప్తున్న సమాధానం..రాష్ట్రం వెంటిలేటర్ పై ఉంది.. వైసిపి వాళ్ళు 5 ఏళ్లు అడవి పందుల్లా మేశారు. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. గాడిలో పెట్టాలి అంటున్నారని వైఎస్ షర్మిల తెలిపారు. వైసీపీ 5 ఏళ్ల పాలన దోపిడీ పాలన. దొంగల పాలన అనేది నిజమేనని అన్నారు. నేల, నీరు, ఖనిజం , ఒకటేంటి.. కన్ను పడిందల్లా కాజేశారని విమర్శించారు. వాళ్ళు తిన్నారు కాబట్టే.. జనాలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించారు కాబట్టే 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. మీరేదో ఉద్ధరిస్తారని మీకు పట్టం కడితే మీరు చేసేది ఏంటని ప్రశ్నించారు. ఐదేళు రాష్ట్రాన్ని గాడిలో పెడుతూనే ఉంటారా? ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టరా? అని నిలదీశారు. ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేస్తూ.. గత ప్రభుత్వ తప్పిదాలను అడ్డుపెట్టుకుంటూ.. 6 నెలలు కాలయాపన చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ 4.0 ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ ముగిసింది బాబు అని సూచించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా చూడాలన్నారు.

# చంద్రబాబు వెన్నంటే ఉంటా

-మొదటిపేజీ తరువాయి

అని స్పష్టం చేశారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలో ఉన్న అన్ని స్థాయిల్లో నాయకులు చంద్రబాబుతో తానెలా కలిసి పనిచేస్తున్నానో అలాగే సమష్టిగా కలిసి పనిచేయాలని కోరారు. అప్పుడప్పుడు కొన్ని సమస్యలున్నా వాటిని అధిగమించి వెళ్లటమే ప్రజలు మనకిచ్చిన ఎన్నికల ఫలితాన్ని సాకారం చేయటం అని అన్నారు.


వేదిక మీద ఉన్న వాళ్లమంతా ఒకే మాట మీద ఉన్నాం, చంద్రబాబు వెన్నంటే ఉన్నామని తెలిపారు. అంతా కలిసి ప్రధాని మోదీ కనే వికసిత్ భారత్ కలను సాకారం చేస్తామన్నారు. మోదీ ఆకాంక్ష నెరవేరాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చంద్రబాబు నాయకత్వంలో బలంగా ఉండాలని తెలిపారు. అద్భుతమైన 2047 విజన్ సాకార యాత్రలో చంద్రబాబు వెన్నంటే ఉంటా అని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

**మహా సంకల్పం...**

ప్రజల జీవితాలు బాగుపడాలంటే సరైన సారథ్యం వహించే మహానాయకుడు సీఎం చంద్రబాబు అని ఉపముఖ్యమంత్రి అన్నారు. విజన్ స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ కోట్లాది మంది కలలను సాకారం చేసే మహాసంకల్పమన్నారు. పార్టీ పెట్టి తాను నలిగిన తర్వాతే చంద్రబాబు విలువేంటో మరింత తెలిసి ఆయనపై అపార గౌరవం పెరిగిందని చెప్పుకొచ్చారు. పార్టీ నడపటం అంటే ఆత్మహత్యా సదృశ్యంతో సమానమన్నారు. ప్రతీ ఒక్కరికీ దిక్సూచీ అవసరమన్నారు. విజన్ 2020 నాడు తన స్థాయికి అర్థం కాలేదని తెలిపారు.

చంద్రబాబు ఆయన కోసం కలలు కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోసం కలలు కన్న మహానాయకుడని విజన్ 2020 ఫలితాల ద్వారా అర్థమైందన్నారు. నాడు రాళ్లు రప్పలు చూసిన ప్రాంతంలో చంద్రబాబు సైబర్ సిటీ మహానగరాన్ని చూశారన్నారు. లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న సైబరాబాద్ రూపకర్త, శిల్పి, చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే అంటూ కొనియాడారు. ఎంతో కష్టపడి కట్టిన ట్విన్ టవర్స్‌ను ఉగ్రవాదులు ఒక పూటలోనే కూల్చేశారని.. నిర్మాణం విలువ తెలియని గత పాలకులూ ఇదే మాదిరి వ్యవహరించారన్నారు.

"చంద్రబాబు ఓపికను ఎన్నిసార్లు మెచ్చుకున్నా సరిపోదు, మేం మా కోసం కలలు కంటే ఆయన ప్రజల కోసం కలలు కంటున్నారు. అలాంటి అనుభవజ్ఞుడి వద్ద పనిచేయటం



ఎంతో గర్వంగా ఉంది" అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

**బాబును ఎన్నిసార్లు మెచ్చుకున్నా తక్కువే**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మరోసారి పొగడ్తలతో ముంచెత్తారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వర్ణాంధ్ర విజన్–2047 ఆవిష్కరణ వేదికగా సీఎంపై పవన్ ప్రశంసల వర్షం కురిపించారు. సీఎం దగ్గర పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని చెప్పుకొచ్చారు. సైబరాబాద్ రూపకర్త, శిల్పి, చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే అంటూ పవన్ కొనియాడారు.

విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్–2047 ఆవిష్కరణ కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ.. "నా ముక్కుసూటితనం వల్ల రాష్ట్రానికి మంచే జరగాలి" అని అన్నారు. ప్రజల జీవితాలు బాగుపడాలంటే సరైన సారథ్యం వహించే మహానాయకుడు సీఎం చంద్రబాబు అని ఉపముఖ్యమంత్రి అన్నారు. విజన్ స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ కోట్లాది మంది కలలను సాకారం చేసే మహాసంకల్పమన్నారు. పార్టీ పెట్టి తాను నలిగిన తర్వాతే చంద్రబాబు విలువేంటో మరింత తెలిసి ఆయనపై అపార గౌరవం పెరిగిందని చెప్పుకొచ్చారు. పార్టీ నడపటం అంటే ఆత్మహత్యా సదృశ్యంతో సమానమన్నారు. ప్రతీ ఒక్కరికీ దిక్సూచీ అవసరమన్నారు. విజన్ 2020 నాడు తన స్థాయికి అర్థం కాలేదని తెలిపారు.

చంద్రబాబు ఆయన కోసం కలలు కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కోసం కలలు కన్న మహానాయకుడని విజన్ 2020 ఫలితాల ద్వారా అర్థమైందన్నారు. నాడు రాళ్లు రప్పలు చూసిన ప్రాంతంలో చంద్రబాబు సైబర్ సిటీ మహానగరాన్ని చూశారన్నారు. లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న సైబరాబాద్ రూపకర్త, శిల్పి, చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే అంటూ కొనియాడారు. ఎంతో కష్టపడి కట్టిన ట్విన్ టవర్స్‌ను ఉగ్రవాదులు ఒక పూటలోనే కూల్చేశారని.. నిర్మాణం విలువ తెలియని గత పాలకులూ ఇదే మాదిరి వ్యవహరించారన్నారు.

"చంద్రబాబు ఓపికను ఎన్నిసార్లు మెచ్చుకున్నా సరిపోదు, మేం మా కోసం కలలు కంటే ఆయన ప్రజల కోసం కలలు కంటున్నారు. అలాంటి అనుభవజ్ఞుడి వద్ద పనిచేయటం ఎంతో గర్వంగా ఉంది" అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

**ఉన్నతాధికారులకు పవన్ హితబోధ**

ప్రజలకు పాలకులకు మధ్య ఉన్నతాధికారులు అనుసంధానకర్తలు అని పవన్ అన్నారు. గత ఐయిదేళ్లలో ఒక్క ఉన్నతాధికారైనా గట్టిగా చెప్పి ఉంటే ఈనాడు ఇన్ని వారసత్వ సమస్యలు వచ్చి ఉండేవి కాదన్నారు. ఎంతో అనుభవంతో ముఖ్యమంత్రి రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను సమర్థంగా అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే అని వెల్లడించారు. దయచేసి గత ప్రభుత్వంలా భయపడుతూ రాజీపడొద్దని తెలిపారు. ప్రజలు కూడా తమ శక్తిని తాము తెలుసుకుని ఎన్నికల్లో గట్టి తీర్పు చెప్పారన్నారు. ప్రజా భాగస్వామ్యంతోనే అధికారులతో గట్టిగా పనిచేయించగలమని అన్నారు. ఎన్నికలప్పుడు కనబరిచిన బాధ్యతను ప్రజలు కొనసాగించాలని పవన్ అన్నారు.

కాగా.. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో స్వర్ణాంధ్ర ఏ 2047ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. అలాగే కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి దాదాపు 25 వేల మంది హాజరయ్యారు.

# సరికొత్త చరిత్రకు నాంది

-మొదటిపేజీ తరువాయి

2047 నాటికి 42 వేల డాలర్లకు పెరగాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. విజన్ డాక్యుమెంట్ కోసం 17లక్షల మంది ప్రజలు తమ ఆలోచనలు పంచుకున్నారని తెలిపారు. సంస్కరణలు ద్వారానే ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురాగలమని సీఎం వెల్లడించారు.

**అది మంత్రంగా తయారు కావాలి..**

అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం ఇవ్వటే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం అనేది మంత్రంగా తయారు కావాలన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించాలని తెలిపారు. ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీ4 విధానంలో) పేదరిక నిర్మూలన చేయాలన్నారు. నాడు విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతీ ఇంటి నుంచి ఓ ఐటీ ఉద్యోగి తయారయ్యారన్నారు. విజన్ 2047లో భాగంగా ఇప్పుడు ప్రతీ ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రతీ ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమన్నారు. ఇందులో భాగంగా పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ నాణ్యత కలిగిన ఉద్యోగాలిప్పించే దిశగా కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రపంచంలో తగ్గుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో జనాభా హెచ్చు తగ్గులను సమన్వయం చేయటాన్ని ఉద్యమంగా చేపట్టాలన్నారు. నైపుణ శిక్షణ ఇప్పించి, మానవవనరుల అభివృద్ధి చేయటం మూడో సూత్రంలో ప్రధానమన్నారు. తాగడానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తూ... నీటి భద్రతకు ప్రాధాన్యమివ్వాలనే నాలుగో సూత్రంతో కరవు రహిత ఆంధ్రప్రదేశ్‌కు శ్రీకారం చుడుతున్నామన్నారు. రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించి సాంకేతికత పెంచి, గౌరవంగా జీవించేలా చేసేందుకు వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానిస్తూ ఆరో సత్రంగా విజన్‌లో చేర్చామన్నారు

**10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం..**

సుస్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రస్తుతం రూ.16.41 లక్షల కోట్లుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ జీడీపీని 2047 నాటికి 2 కోట్ల కోట్లుకు తీసుకెళ్లటమే విజన్ లక్ష్యమని చెప్పుకొచ్చారు. ప్రతి ఏటా ఆర్థిక వృద్ధి లక్ష్యం 15 శాతమని తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే స్ఫూర్తిదాయక విధానాలతో ముందుకెళ్తున్నామని.. అన్ని ప్రాంతాల్లో అధికార వికేంద్రీకరణ జరగాలన్నారు. వస్తు రవాణ ఖర్చులు 4 శాతం నుంచి 8 శాతానికి తగ్గించేలా అంతర్జాతీయస్థాయి లాజిస్టిక్స్ తీసుకురావటం ఆరో సూత్రం లక్ష్యమన్నారు. ఇంధన వనరుల్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీని తయారు చేయటం ఏడో సూత్రంలో భాగమన్నారు. 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల సాధనే ఈ రంగం లక్ష్యమని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే ప్రతి వస్తువుకు అదనపు విలువ జోడించి గ్లోబల్ బ్రాండ్ సృష్టించి.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రమోట్ చేస్తామన్నారు. మానసిక ఉల్లాసం కావాలన్నా, ఆరోగ్యంగా ఉండాలన్నా స్వచ్ఛాంధ్ర ఎంతో ముఖ్యమన్నారు. శాటిలైట్, డ్రోన్, సీసీటీవీ, ఐఓటీ ద్వారా రియల్‌టైమ్ డేటాను సద్వినియోగం చేసకుంటూ స్మార్ట్ వర్క్ చేయటమే పదో సూత్రం లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**స్వర్ణాంధ్ర%–%2047లో భాగస్వాములు అవ్వండి :**

2047 నాటికి 2.4 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల రాష్ట్ర జాతీయ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు వెల్లడించారు. దీనివల్ల తలసరి ఆదాయం 42 వేల అమెరికన్ డాలర్లకు చేరుకుంటుదన్నారు. ఈ విజన్ ప్రణాళికలో అందరూ భాగస్వాములు కావాలని.. ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలని.. రాష్ట్రాన్ని దేశంలో నెంబర్‌వన్‌గా నిలపడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఇప్పటివరకు అందరం సిలికాన్ వ్యాలీ గురించి మాట్లాడామని, రేపటి నుంచి ఆంధ్రా వ్యాలీ ఓ సక్సెస్ స్టోరీ అవుతుందని చెప్పారు. ఇచ్ఛాపురం నుంచి మంత్రాలయం వరకు ప్రతి ప్రాంతాన్నీ అభివద్ధి చేయాలనే సంకల్పంతో విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని వివరించారు. రాష్ట్ర అభివద్ధి జరగాలంటే సుస్థిర ప్రభుత్వం ఉండాలని చెప్పారు. తనను నమ్మిన తెలుగు జాతిని పైకి తీసుకురావాలన్న ఏకైక లక్ష్యంతోనే తాను పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

**నాకు అలాంటి మిత్రుడు ఉండడం సంతోషం కలిగించే విషయం: సీఎం చంద్రబాబు**

నేను చాలా ఎన్నికలు చూశాను కానీ... 2024 ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. 1978 నుంచి నేను ప్రత్యక్షంగా ఎన్నికల్లో భాగస్వామినయ్యాను. అనేక ఎన్నికల్లో పోటీ చేశాను. కానీ 2024లో 93 శాతం సక్సెస్ రేటుతో, 57 శాతం ఓట్లు పడిన ఏకైక ఎన్నికలు నా జీవితంలో మొదటిసారి చూశాను. ప్రజల్లో ఆనాడు ఉన్న వాస్తవ పరిస్థితులను పవన్ కళ్యాణ్ గారు అప్పుడే గమనించి ఒక మాటన్నారు. ఆ మాట నేనెప్పుడూ కూడా మర్చిపోలేను. ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యతిరేక ఓట్లు చీలడానికి వీల్లేదు... కలిసి ఉంటే బలం ఉంటుంది... కలిసి పనిచేద్దాం అని స్పష్టమైన వైఖరి ప్రదర్శించి, ఆ మేరకు కలిసి నడిచిన వ్యక్తి పవన్ కల్యాణ్. 2014లోనూ, 2024లోనూ చూశాను... నాకేం వస్తుంది అని కాకుండా... రాష్ట్రానికి ఏం మేలు జరుగుతుంది అని ఆలోచించి పవన్ కల్యాణ్ పూర్తిగా సహకరించారు. అలాంటి ఒక మంచి మిత్రుడు ఉండడం చాలా సంతోషదాయకం. రాజకీయాల్లో నాకు ఎంతో అనుభవం ఉంది... నాలుగోసారి ముఖ్యమంత్రిని... కానీ గత ప్రభుత్వ హయాంలో ఎందుకంత విధ్వంసం జరిగిందో నాకు అర్థం కాలేదు. అన్ని ఇబ్బందులు ఎదుర్కొని, ఒక్కొక్క అడుగు వేస్తూ రాష్ట్ర పునర్ నిర్మాణం చేస్తున్నాం. కూటమి పాలనకు ఆర్నెల్లు పూర్తయిన వెంటనే... విజన్–2047 డాక్యుమెంట్ ను తీసుకువచ్చి తెలుగుజాతిని భారతదేశానికి అంకితం

## చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు నేటి కార్యక్రమం అద్దంపట్టింది

-మొదటిపేజీ తరువాయి

ప్రజావ్యతిరేకతకు నేటి కార్యక్రమం అద్దంపట్టిందని స్పష్టం చేశారు. రైతన్నల ఆందోళనలను అడ్డుకోవడానికి చంద్రబాబు పోలీసులను ఉపయోగించుకుని పార్టీ నేతలపై, రైతులపై గృహ నిర్బంధాలకు దిగారని జగన్ ఆరోపించారు. అయితే ఈ బెదిరింపులకు వారు ఎక్కడా వెనకడుగు వేయకుండా తమ డిమాండ్లు వినిపించడం హర్షణీయమని పేర్కొన్నారు. "రైతులకు ప్రతి ఏటా రూ.20 వేల పెట్టుబడి సాయం ఇస్తామని హామీ ఇచ్చారు... ఆ హామీని ఎందుకు అమలు చేయడంలేదని రైతులు ప్రశ్నించడం తప్పా చంద్రబాబు గారూ! ధాన్యం కొనుగోళ్లను మిల్లర్లకు, మధ్యవర్తులకు అప్పగించడంతో ప్రతి బస్తాకు రూ.300 నుంచి రూ.400 నష్టపోతున్నామని రైతులు నిలదీయడం తప్పా? పంటకు కనీస మద్దతు ధర అడగడం నేరమా? ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేసి తమపై అదనపు భారం మోపుతున్నారని రైతులు నిలదీయడం తప్పా? వారు తమ డిమాండ్లకు సంబంధించిన పత్రాలు కలెక్టర్లకు అందజేయకూడాదా? తీవ్రంగా నష్టపోతున్నా రైతులు ఇలా చేయకూడదని అడ్డుపడడం చంద్రబాబు రాక్షస మనస్తత్వానికి నిదర్శనం. మరోవైపు, నీటి సంఘాల ఎన్నికలను అప్రజాస్వామికంగా నిర్వహిస్తున్నారు. ఎంపీ అవినాశ్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేశారు? నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం ఎందుకు? మీకు నచ్చినవాళ్లను నామినేట్ చేసుకుంటే సరిపోతుంది కదా! నీటి సంఘాల ఎన్నికలను అప్రజాస్వామికంగా జరుపుతుండడాన్ని ఖండిస్తున్నాం. ఈ ఎన్నికలను వైసీపీ బహిష్కరిస్తోంది. రైతుల తరఫున వైసీపీ పోరాటం కొనసాగిస్తుంది" అని జగన్ స్పష్టం చేశారు.

**అల్లు అర్జున్ అరెస్ట్ పై జగన్ స్పందన**

అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడాన్ని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రంగా ఖండించారు. ఎక్స్ వేదికగా జగన్ స్పందిస్తూ... హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్ల ఆ కుటుంబానికి జరిగిన నష్టం ఎవ్వరూ తీర్చలేనిదని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో దీనిపై అల్లు అర్జున్ తన విచారాన్ని వ్యక్తం చేశారని... ఆ కుటుంబానికి అండగా ఉంటానంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని తన ట్వీట్ లో వివరించారు. అయితే ఈ ఘటనకు నేరుగా ఆయనను బాధ్యుడిని చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తొక్కిసలాట ఘటనలో తన ప్రమేయం లేకపోయినా అర్జున్‌పై క్రిమినల్ కేసులు బనాయించి, అరెస్టు చేయడం సమ్మతం కాదని అభిప్రాయపడ్డారు. అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. మరోవైపు, బన్నీ అరెస్ట్ ను అంబటి రాంబాబు సహా పలువురు వైసీపీ నేతలు కూడా ఖండించారు.


## అల్లు అర్జున్ అరెస్టుపై ఏపీ డిప్యూటీ స్పీకర్ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి :** సినీనటుడు అల్లు అర్జున్ అరెస్టు అన్యాయమని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. ఈమేరకు ట్విటర్‌లో పోస్టు చేశారు. ఆక్సిడెంట్‌కు ఒక వ్యక్తిని బాధ్యుడిని చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ తరహా కేసులలో ఇరికిస్తే మంచి మేసేజ్ పోదని తెలిపారు. నా స్నేహితుడు రేవంత్ రెడ్డికి తెలిసి జరిగిందో, తెలియకుండా జరిగిందో తెలియదు. అర్జున్‌ను విడుదల చేయాలని అప్పీల్ చేస్తున్నా. ఈ తరహా కేసులు కోర్టులలో నిలబడ్డా దాఖలాలు లేవని వెల్లడించారు . ఒకవేళ రిమాండ్ వేసినా ఈ రోజో, రేపో బెయిల్ వస్తుందని అన్నారు. శుక్రవారం అరెస్టు చేయడం అన్నది జగన్ మోహన్ రెడ్డి మోడస్ ఆపరెండి అని వ్యాఖ్యనించారు. గతంలో నన్ను కూడా అలానే అరెస్టు చేశారని గుర్తు చేశారు. ఒకవేళ ఘటనకు బాధ్యులను చేయాల్సి వస్తే బెనిఫిట్ షో కు అనుమతి ఇచ్చిన వారిని, టికెట్స్ పెంచుతూ అనుమతి ఇచ్చిన వారిని కూడా అరెస్టు చేయాల్సి ఉంటుందని అన్నారు.

## మళ్లీ జనసేన గూటికి అవంతి

**విశాఖపట్టణం :** వైసీపీ నేత, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీకి రాజీనామా చేశారు. అయితే ఆయన రాజీనామా చేయడానికి బలమైన కారణాలు ఉన్నాయంటున్నారు. అందుకే పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. అధికారం కోల్పోయిన తర్వాత అవంతి శ్రీనివాస్ ఆరు నెలల నుంచి కారణాల కోసం వెతుక్కుంటున్నారు. అయితే జగన్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా వైసీపీ అధినేత జగన్ ఆందోళనలకు పిలుపునివ్వడం తనకు నచ్చలేదని ఆయనచెప్పారు. అందులో నిజం లేదు. నిజానికి గతంలోనూ



చంద్రబాబు అప్పటి వైసీపీ ప్రభుత్వంపై నెల రోజులు గడవక ముందే జనంలోకి వచ్చిన విషయాన్ని అవంతిశ్రీనివాస్ మర్చిపోయినట్లుంది. చెప్పిన కారణం కూడా ఎవరూ నమ్మేట్లు లేదు.అయితే తాను ఐదేళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉంటానని అవంతి శ్రీనివాస్ చెప్పడం కూడా సత్యదూరమేనని అంటున్నారు. ఎందుకంటే ఆరు నెలల నుంచి ఆయన జనసేనలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు ప్రారంభించారంటున్నారు. 2014 ఎన్నికల్లో అవంతి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ నుంచి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. అంతకు ముందు ప్రజారాజ్యం పార్టీలోనూ ఆయన 2009 లో ఎమ్మెల్యేగా ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. ముత్తం శెట్టి శ్రీనివాస్ ఇప్పుడు వైసీపీకి రాజీనామా చేయడానికి గల ప్రధాన కారణం త్వరలోనే జనసేనలో చేరేందుకు ఆయన సిద్ధమయ్యారని, జనసేన నాయకత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. అవంతి శ్రీనివాస్ బలమైన రాజకీయనాయకుడు, ఆర్థికంగా, సామాజికపరంగా కూడా బలవంతుడు కావడంతో ఆయన చేరికకు ఎవరూ పెద్దగా అభ్యంతరం తెలిపే అవకాశం లేదు. టీడీపీలో చేరాలంటే అక్కడ గంటా బ్యాచ్ అడ్డంపడే అవకాశముంది. అదే జనసేనలో తనకు తిరుగుండదని అవంతి శ్రీనివాస్ లెక్కలు వేసుకున్నారు. తాను జనసేనలో చేరితే మరోసారి భీమిలి నియోజకవర్గం నుంచిగెలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావిస్తున్నారు. కూటమి పార్టీల అభ్యర్థిగా తాను భీమిలీ టిక్కెట్ ను తెచ్చుకోగలిగితే గ్యారంటీ గెలుపు అని నమ్మకంతో ఉన్నారు. అందుకే ఆయన జనసేన నేతలకు దగ్గరగయ్యారంటున్నారు. త్వరలోనే ఆయన పవన్ కల్యాణ్ ను కూడా కలిసే అవకాశముందని తెలిసింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి విడత మంత్రివర్గంలో అవంతి శ్రీనివాస్ చోటు దక్కింది. అప్పుడు పార్టీ, అధినేత ఇద్దరూ మంచిగానే కనిపించారు. కానీ విస్తరణలో ఆయన మంత్రి పదవిని కోల్పోయారు. ఆయనకు విశాఖ లోనే గుడివాడ అమరనాథ్ పోటీ ఉన్నారు. వైసీపీలోనే కొనసాగితే తనకు పదవులు భవిష్యత్ లో రావన్న నమ్మకం ఆయనలో ఎక్కువయిందంటున్నారు. అదే సమయంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను కాదని, శ్రీకాకుళం జిల్లా నుంచి బొత్స సత్యనారాయణను అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల కూడా అవంతి శ్రీనివాస్ అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. అప్పటి నుంచే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. వైసీపీలో తనకు భవిష్యత్ లేదని భావించిన అవంతిశ్రీనివాస్ తన దారి తాను చూసుకున్నాడు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.